
ఆంధ్రజ్యోతి
5
ANDHRAJYOTHY
ప్రకాశం
జిల్లా వార్తలు
ఆదివారం 17, ఆగస్టు 2025


ఒంగోలులోని గోపాల్‌నగర్ కృష్ణమందిరం వద్ద ఉట్టికొట్టు మహోత్సవం


తురిమెళ్లలో శ్రీకృష్ణుడి ఊరేగింపు

గోకుల కృష్ణ.. గోపాల కృష్ణ..

కృష్ణాష్టమిని జిల్లావ్యాప్తంగా ప్రజలు శనివారం వేడుకగా జరుపుకున్నారు. వేకువజాము నుంచే శ్రీకృష్ణుడి మందిరాల వద్ద బారులు తీరారు. ప్రత్యేక పూజలు చేశారు. పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. రాత్రికి ఎక్కడికక్కడ ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. - ఆంధ్రజ్యోతి, ఒంగోలు



సుబ్రహ్మణ్యం.. శరణం

ఆడి కృత్తిక పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ఒంగోలులో సుబ్రహ్మణ్యస్వామి వేల్ కావడి మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సుబ్రహ్మణ్య స్వామి దీక్షధారులు కావడి మోస్తూ కేశవస్వామిపేటలోని శివాలయానికి చేరుకొని పూజలు చేశారు. కొందరు స్వామి వేలాయుధాన్ని శరీరానికి గుచ్చుకొని మేళతాళాల మధ్య నృత్యాలు చేస్తూ భక్తిని చాటుకున్నారు.

7

ప్రభుత్వానికి థ్యాంక్స్



మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ పథకం మన రాష్ట్రంలో అమలు చేయడం చాలా సంతోషంగా ఉంది. ఇది అంత సామాన్యమైన విషయం కాదు. ఆర్థిక ఇబ్బందులు ఉంటాయని తెలిసి కూడా ప్రభుత్వం ఎన్ని కల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం, మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పించడం చాలా గొప్ప నిర్ణయం. ప్రభుత్వానికి థ్యాంక్స్.

- కీర్తి, గృహిణి, అద్దంకి

ఆనందంగా ఉంది



నా కుమార్తె తూర్పుగంగవరంలో ఉంటోంది. గతంలో మూడు నెలలకు, ఆరు నెలలకు ఒకసారి మాత్రమే చూసొచ్చేద్దాన్ని. రానూ.. పోను సుమారు రూ.150 దాకా ఖర్చయ్యేది. కానీ చంద్రబాబు పుణ్యమా అని ఉచిత బస్సుల్లో ఎప్పుడు గుర్తొస్తే అప్పుడు వెళ్లొస్తాను. ఈ రోజు కూడా ఉదయాన్నే గంగవరం బయల్దేరాను. ఇలాంటి పథకం అమలు ఆనందంగా ఉంది.

- సుందరమ్మ, నూజిళ్లపల్లి

చంద్రబాబుకు కృతజ్ఞతలు



నిజం చెప్పాలంటే కూటమి ప్రభుత్వం చాలా గ్రేట్. ఎన్నికలప్పుడు సూపర్ సిక్స్ హామీలను ప్రకటించింది. వాటిని అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే నెరవేర్చింది. గతంలో ఏదైనా పని ఉంటేనే ఒంగోలు వచ్చేవాళ్లం. ఇప్పుడు ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చింది. ఎలాంటి ఆలోచన లేకుండా బస్సు ఎక్కాను. ఇక నుంచి మంచివైద్యం కోసం ఒంగోలు వచ్చిపోవచ్చు.

- జి.శ్రీలక్ష్మి, కొండమంజులూరు

పేదలకు వరం



ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించడం పేదలకు వరం. ఆరోగ్య సమస్యలతో చుట్టుపక్కల గ్రామాల వారు ఎర్రగొండపాలెం ఆసుపత్రికి వచ్చి వెళ్తుంటారు. అలాంటి వారికి ఉచిత బస్సు ప్రయాణం లాభదాయకం. ఇతర ఊళ్లకు పనులకు వెళ్లేవారికి కూడా ప్రయోజనమే.

- ఇరిగినబోయిన కోటేశ్వరమ్మ, మర్రివేముల

చంద్రబాబుకు రుణపడి ఉంటాం



మహిళా సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి స్త్రీ శక్తి పథకం ఉదాహరణ. నేను ఒక్క రూపాయి ఖర్చు లేకుండా తర్లుపాడులో శుభకార్యానికి వెళ్తున్నా. గతంలో అయితే కురిచేడు నుంచి తర్లుపాడుకు రానూపోను సుమారు రూ.600 వరకు ఖర్చయ్యేది. మాలాంటి పేద వర్గాల వారికి ఈ ఖర్చు లేకపోవడం ఉపశమనమే. మహిళాలోకం చంద్రబాబుకు ఎప్పటికీ రుణపడి ఉంటుంది.

- దేవరపల్లి లక్ష్మమ్మ, కురిచేడు



కిటకిటలాడుతున్న ఒంగోలులోని ఆర్టీసీ బస్టాండ్

మహిళా లోకం.. మహదానందం..!

స్త్రీశక్తితో ఉచిత ప్రయాణంపై సర్వత్రా హర్షం

- జిల్లాలో తొలిసారిగా 90శాతం మహిళల ప్రయాణం
- ఆర్టీసీ బస్సులు, బస్టాండ్‌లన్నీ కిటకిట
- పురుషులకు సీట్లు దొరకని పరిస్థితి
- ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు

ప్రతి ఆడపడుచుకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించడం ఆనందంగా ఉందని మహిళలు వెల్లడిస్తున్నారు. స్త్రీశక్తి పథకం సూపర్ సక్సెస్ అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం జిల్లాలో ఆర్టీసీ బస్సులన్నీ కిటకిటలాడాయి. సాధారణ రోజుల్లో 40శాతం మాత్రమే మహిళలు ప్రయాణిస్తుండగా, ఉచిత ప్రయాణం పుణ్యమా అని శనివారం ఒక్కరోజే 90శాతం మహిళలు ప్రయాణించారు. అందుకు పెళ్లిళ్ల సీజన్ కావడం ఒక కారణం. దీంతో పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో పురుషులకు సీటు దొరకని పరిస్థితి కనిపించింది. ఆర్టీసీ ఆర్ఎం సత్యనారాయణ, సూపరింటెండెంట్ ఫణికుమార్‌లు ఒంగోలు నుంచి మార్కాపురం వరకు బస్సుల్లో ప్రయాణించి పథకం అమలు తీరును పర్యవేక్షించారు.


ప్రయాణికులతో ఫుల్ అయిన బస్సు

ఒంగోలు కార్పొరేషన్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : ప్రజా ప్రభుత్వ సూపర్ సిక్స్ హామీలలో మరో మైలురాయి పడింది. మహిళలకు ఉచిత ప్రయాణ పథకం శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చింది. దీంతో ప్రతి మహిళ మోములో చిరునవ్వు వెల్లివిరుస్తోంది. వృద్ధులు, విద్యార్థులు, చిరువ్యాపారాలు చేసుకునే మహిళలతోపాటు గృహిణులు మరింత హర్షం వ్యక్తం చేస్తున్నారు. 'చంద్రబాబునాయుడు చల్లంగుండాలి' అని దీవిస్తున్నారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారి ఈ పథకం అమలు కావడం పట్ల ప్రతి మహిళా సంతోషం వెలిబుచ్చుతోంది. జిల్లాలోని అన్ని బస్టాండ్‌లు శనివారం కిటకిటలాడాయి. పథకం ప్రారంభమైన కొద్ది గంటల నుంచే ఈ పరిస్థితి కనిపించింది. మరోవైపు పెళ్లిళ్ల సీజన్ కావడంతో బస్సులో కాలు పెట్టే పరిస్థితి లేదు. ముఖ్యంగా స్త్రీశక్తి కోసం కేటాయించిన పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్

మిగతా 6వ పేజీలో

త్వరలో విద్యార్థులకు ముఖ హాజరు

- పాఠశాలల్లో అక్రమాలకు చెక్
- ఉపాధ్యాయులపై పెరుగుతున్న భారం



ఒంగోలు విద్య, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ రంగ పాఠశాలల్లో విద్యార్థులకు కూడా ముఖ హాజరు అమలులోకి రానుంది. ఈమేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ యాప్‌లో విద్యార్థుల ముఖహాజరు ఎలా వేయాలో తెలియజేస్తూ ఒక నోట్ రావడంతో ఇది ఖాయమన్న నిర్ధారణకు ఉపాధ్యాయులు వస్తున్నారు. ఇప్పటికే ఉపాధ్యాయుల ముఖహాజరు అమలులో ఉంది. సరైన

మిగతా 6వ పేజీలో



పుస్తక ప్రియులకు పండుగ

- ఆకర్షిస్తున్న బుక్‌ఫెస్టివల్
- అందుబాటులో వేలాది ప్రచురణలు
- పిల్లల నుంచి పెద్దల వరకు విజ్ఞాన ప్రపంచం
- 24 వరకు ఒంగోలులో నిర్వహణ

7

టీచర్ల బకాయిలకు మోక్షం

- రూ.91.79 లక్షలకు బిల్లుల సమర్పణ



ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఒంగోలు విద్య, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనం నిర్వహణకు సంబంధించి బిల్లుల చెల్లింపులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. 'బకాయిలకు మోక్షమెప్పుడో' శీర్షికతో ఈనెల 8న ఆంధ్రజ్యోతిలో

మిగతా 6వ పేజీలో


కొండపి ఏఎంసీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం సందర్భంగా సింగరాయకొండలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న మంత్రులు జనార్దన్, స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ సత్య, ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు

సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాం

- మంత్రి జనార్దన్‌రెడ్డి
- ఇచ్చిన ప్రతి హామీని నేరవేరుస్తాం : మంత్రి స్వామి
- అట్టహాసంగా కొండపి ఏఎంసీ పాలకవర్గ ప్రమాణస్వీకారం

6

సూపర్ సిక్స్ సూపర్ హిట్

- టీడీపీ దర్శి ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి
- 'అన్నదాత'లతో భారీ ట్రాక్టర్ ర్యాలీ

దర్శి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను పూర్తిగా అమలుచేసి కూటమి ప్రభుత్వం సూపర్ హిట్ అయిందని టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అమలుచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం దర్శిలో భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్దఎత్తున రైతులు ట్రాక్టర్‌లతో తరలివచ్చి పాల్గొన్నారు. అనంతరం స్థానిక మార్కెట్ యార్డులో జరిగిన రైతు పండుగ సభలో లక్ష్మి మాట్లాడారు. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందన్నారు. సీఎం చంద్రబాబు రైతుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. గత

మిగతా 6వ పేజీలో


దర్శి-అద్దంకి రోడ్డులో భారీ ట్రాక్టర్ల ర్యాలీ (ఇన్‌సెట్‌లో) ట్రాక్టర్‌పై డాక్టర్ లక్ష్మి, లలిత్‌సాగర్



నిండుకుండలా రామతీర్థం

7

లారీ వదిలి.. చీపురు పట్టి !

సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాం

సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నాం
రోడ్డు, భవనాలశాఖ మంత్రి జనార్దన్‌రెడ్డి
ఇచ్చిన ప్రతి హామీని నేరవేరుస్తాం : మంత్రి స్వామి
అట్టహాసంగా కొండపి ఏఎంసీ చైర్మన్ ప్రమాణస్వీకారం
పాల్గొన్న ఆరుగురు ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు

సింగరాయకొండ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధికి సమపాళ్లలో ప్రాధాన్యతను ఇస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో సీఎం చంద్రబాబునాయుడు పరుగులు పెట్టిస్తున్నారని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కొండపి ఏఎంసీ ప్రమాణ స్వీకారోత్సవంలో కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ప్రజల్లో సూపర్ సక్సెస్ అయ్యాయని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం గ్రామీణ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పల్లెసీమలు అభివృద్ధితో కళకళలాడుతున్నాయని తెలిపారు. అయితే వైసీపీ నేతలు తమ రాజకీయ ఉనికిని కాపాడకొనేందుకు నిత్యం అనేక ఆరోపణలు చేస్తున్నారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు పరదాలచాటును ఉన్న జగన్‌రెడ్డి అధికారంపోయిన తరువాత పాదయాత్ర చేస్తానని ప్రగల్భాలు పలకడం విడ్డూరంగా ఉందన్నారు.

ఇచ్చిన మాటలను నిలుపుకుంటున్నాం : మంత్రి స్వామి

ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నేరవేస్తున్నదని మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. తొలుత ఆయన ఏఎంసీ చైర్మన్ కర్నా తిరుపతమ్మ, బోర్డు సభ్యులు చేత ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు రూ.4000కు పెంచి మాట నిలుపుకున్న ప్రభుత్వం తమదన్నారు. సూపర్ సిక్స్ హామీలను నేరవేర్చామన్నారు. త్వరలోనే నిరుద్యోగ యువతకు భృతి ఇవ్వడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నదని తెలిపారు, డీఎస్సీ ద్వారా 16వేలు ఉద్యోగాలు భర్తీ చేస్తున్నట్లు వివరించారు. ఐదేళ్లలో నియోజకవర్గంలో తాగు, సాగు నీరు, రోడ్ల సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని నాయకులకు పిలుపునిచ్చారు. నియోజవర్గంలో తాగుసాగు నీటి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పాకలను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతామని అందులో భాగగా అక్టోంబర్‌లో బీచ్ ఫెస్టివెల్ ఏర్పాటుచేయబోతున్నట్లు వెల్లడించారు.

33 మంది రెడ్లను గెలిపించిన చరిత్ర టీడీపీది

వైసీపీ ప్రభుత్వం గ్రామాల్లో కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తుందని మర్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో టీడీపీ తరుపున 33 మంది రెడ్లను ఎమ్మెల్యేలుగా గెలిపించిన చరిత్ర చంద్రబాబుదన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు అభివృద్ధిలో దూసుకెళ్తున్నాయన్నారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పారిశ్రామిక ప్రగతిలో రాష్ట్రం దూసుకుపోతున్నదని చెప్పారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేసిందన్నారు. స్త్రీశక్తి హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించమన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీలో కష్టానికి గుర్తింపు ఉంటుందన్నారు. దానికి నిదర్శనమే కర్నా తిరుపతమ్మకు ఏఎంసీ చైర్మన్ దక్కటమన్నారు. చీరాల ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు చేపడుతున్నదన్నారు. కార్యక్రమంలో 20 సూత్రాల చైర్మన్ లంకా దినకర్‌బాబు, మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, టీడీపీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు, కొండపి నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు, టీడీపీ ఆరు మండలాల అధ్యక్షులు, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.


ఏఎంసీ చైర్మన్‌గా కర్నా తిరుపతమ్మతో ప్రమాణ స్వీకారం చేస్తున్న మంత్రి స్వామి

రహదారి నిర్మాణ పనుల ప్రారంభం

- ఎక్స్‌కవేటర్‌తో పాత రహదారి తవ్వకం
- రూ.1.70 కోట్లు నిధుల మంజూరు


రోడ్డు పనులు చేస్తున్న ఎక్స్‌కవేటర్

బల్లికురవ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని బల్లికురవ-కొణిదెన మార్టూరు అర్‌అండ్‌బీ రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. కొణిదెన నుంచి మార్టూరు వరకు పూర్తిస్థాయిలో రోడ్డు దెబ్బతినడంతో గోతులతో ప్రజలు తీవ్ర అవస్థ పడుతున్నారు. దీంతో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నాబార్డు ద్వారా రూ.1.70 కోట్ల నిధులను మంజురు చేయించారు. పనులను దక్కించుకొన్న కాంట్రాక్టర్ రోడ్డు దెబ్బతిన్న చోట పూర్తిగా పాత రోడ్డును తవ్వి మరలా రోడ్డు వేసేందుకు పనులు ప్రారంభించారు. ఈ రోడ్డుకు ఇరువైపులా మార్జిన్ లేకపోవటంతో ఎదురుగా వాహనాలు వస్తే తప్పించుకొనే వీలు లేకుండా పోయింది. తారు రోడ్డు వేసిన అనంతరం అంచులను కూడా అభివృద్ధి పరిచేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ రోడ్డు పూర్తిగా అభివృద్ధి పరిస్తే పలు గ్రామాల ప్రజలకు జాతీయ రహదారిపైకి వెళ్లే సౌకర్యం కలుగుతుందని ప్రజలు పేర్కొంటున్నారు. 10 కిలోమీటర్ల రోడ్డు ఉండగా అందులో కొంతభాగం ఇప్పుడు అభివృద్ధి చేస్తున్నారని చిన్న చిన్న గోతులు ఉన్న రోడ్డుపై కూడా ఒక లేయర్ తారు వేస్తే పూర్తిగా రోడ్డుపై గోతులు ఉండవని ప్రజలు పేర్కొంటున్నారు. రోడ్డుకు నిధులు మంజురు చేయించిన మంత్రికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

గౌతు లచ్చన్న జయంతి వేడుకలు

- నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, ప్రముఖులు


లచ్చన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : ప్రజాసేవలోనే జీవితం గడిపి దేశ వ్యాప్తంగా సర్దార్ బిరుదాంకితులుగా నిలిచిన గౌతు లచ్చన్న చిరస్మరణీయు లని ఎమ్మెల్యే కొండయ్య పేర్కొన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సర్దార్ జయంతి వేడుకలకు మున్సిపల్ చైర్మన్ సాంబ శివరావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత సాన్నిహిత్యంతో మెలిగి బలహీన వర్గాలలో ఉండి కూడా బలమైన నాయకులుగా గుర్తింపు సాధించారని చెప్పారు. బడుగు, బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా ఉండి పోరాటాలు సాగించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సూరగాని లక్ష్మీ, టీడీపీ నాయకులు నరసింహారావు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్టూరులో..

మార్టూరు : సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతిని శనివారం మండలంలోని కోలలపూడి గ్రామంలో గౌడ కమ్యూనిటీ హాల్‌లో గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.సతీష్ కుమార్, సూరగాని గంగారావు, తాతా హనుమంతరావు, కృష్ణయ్య, యడవల్లి వీరనారాయణ, సాంబయ్య, కోటయ్య పాల్గొన్నారు.

సేవలతోనే సంపూర్ణ ఆనందం

దేశాయిపేట(చీరాల), ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : మానవతా దృక్పధం తో నిర్వహించే సేవలతోనే సంపూర్ణ ఆనందమని ఎమ్మెల్యే కొండయ్య చెప్పారు. శనివారం వేటపాలెం మండల పరిధిలోని దేశాయిపేట పంచా యతీ నీలకంఠాపురంలో అనాథాశ్రమం 30వ వార్షికోత్సవం, ఆదరింపు సత్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సత్రం వ్యవస్థాప కులు మల్లేశ్వరరావు, గుత్తి విశ్వేశ్వరరావులను అభినందించారు. గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. పారిశుధ్య నిర్వాహకులకు నిత్యావసరాలు అందజేశారు.

మెరిట్‌తోనే ప్రైవేటు సంస్థలకు మనుగడ

ప్రైయివేట్ విద్యా సంస్థలకు మెరిట్‌తోనే మనుగడ అని ఎమ్మెల్యే కొండయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక పద్మశాలీయ కళ్యాణ మండపం లో అపుస్మ52వ వార్షికోత్సవం వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చిన్నారుల భవితవ్యమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రయివేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు కూడా తల్లికివందనం అందించి ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రతినిధులు థాంక్యూ సిఎం ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు, ఏఎంసీ చైర్మన్ జనార్ధనరావు, హ్యాండ్‌లూమ్ చైర్మన్ హేమలత, నాసిక వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా షటిల్ టోర్నమెంట్ ప్రారంభం

- ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయిలో పోటీలు
- హోరాహోరీగా తలపడుతున్న క్రీడాకారులు


తలపడుతున్న క్రీడాకారులు

పర్చూరు, అగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : పర్చూరులోని ఎన్టీఆర్ క్రీడాస్టేడియంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసిన మెన్స్ డబుల్ షటిల్ టోర్నమెంట్ పోటీలు శనివారం అట్టహాసం ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ బ్యాట్మింటన్ అసోషియేషన్ ఎగ్జిక్యూటీవ్ సభ్యుడు, జిల్లా కార్యదర్శి పావులూరి విజయ కృష్ణ హాజరయ్యారు. వివిధ గ్రామాల నుండి 43 జట్ల క్రీడాకారులు పోటీలో తలపడ్డారు. పోటీలు ప్రారంభించిన అనంతరం విజయ కృష్ణ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు కోట్లు వెచ్చించి ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను నిర్మించడం హర్షణీయ మన్నారు. మానసిన ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదం పడతాయన్నారు. అనంతరం ఆయన్ను అదనపు ప్రభుత్వ న్యాయవాది కొల్లా నరేంద్ర కుమార్, పోటీల నిర్వ హకులు తంగెళ్ల మల్లికార్జునరావులు ఘనంగా సత్కరించారు. కార్యక్ర మంలో విజమూరి రాంబాబు, చెరుకూరి చింపయ్య, రామోజీ వెంకట రవికుమార్, పఠాన్ బాజీ తదితరులు పాల్గొన్నారు. పోటీలను తిలకించేందుకు పెద్దఎత్తున క్రీడాకారులు, క్రీడాభిమానులు తరలి రావడంతో ప్రాంగణం కిక్కిరిసింది. నిర్వాహకులు తగు ఏర్పాట్లు చేశారు.

ఊరచెరువులో ఆక్రమణలు తొలగించండి

- ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు

అద్దంకి,ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): అద్దంకి పట్టణంలో అంతర్భాగంగా ఉన్న ఊరచెరువులో ఆక్రమణలు తొలగించాలని హైకోర్టు తీర్పు ఇచ్చినట్లు దామావారిపాలెం రైతులు తెలిపారు. ఉత్తర అద్దంకి రెవెన్యూ పరిధిలోని సర్వేనంబరు 95లో 121.50 ఎకరాల ఊరచెరువు ఉంది. అయితే చెరువులో కొంత భాగం ఆక్రమించి ఇళ్ల భవనాల నిర్మాణం చేపట్టారు. దీంతో చెరువులో ప్రస్తుతం సగం భాగం మాత్రమే మిగిలింది. ఆయా ప్రాంతాల నుంచి వెలువడే మురుగు నీరు మొత్తం చెరువు లో కలుస్తోంది. దీంతో చెరువునీరు కలుషితం అవుతుంది. చెరువుకు వచ్చే వాగులు కూడా ఆక్రమణకు గురికావడంతో వర్షాలు పడ్డ సమయంలో కూడా చెరువుకు నీరు చేరడం లేదు. ఈ క్రమంలో దామావారి పాలేనికి చెందిన పలువురు రైతులు కోర్టును ఆ శ్ర యించారు. దీంతో ఆక్రమణలు తొలగించమని 2024లో హైకోర్టు లో ఉత్తర్వులు వచ్చాయి. అయితే ఆ క్రమణల తొలగింపుపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవటంతో రైతులు హైకోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు చేశారు. దీంతో ఈ కేసును విచారించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధిరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి రవి చీమలపాటి లు ఈ నెల 6న ఊరచెరవులో తీర్పు వెల్లడించారు. ఆ క్రమణలు తొలగింపు చేయాలని తీర్పు నిచ్చినట్లు రైతులు తెలిపారు. అధికారులు వెంటనే ఆక్రమణలు తొలగింపునకు చర్యలు చేపట్టాలని రైతులు కోరతున్నారు. ఈ విషయమై తహసీల్దార్ శ్రీచరణ్‌ను వివరణ కోరగా హైకోర్టు తీర్పు వచ్చినట్లు సమాచారం అందిందని, అయితే ఇంకా ఉత్తర్వులు అందలేదని, ఉత్తర్వులు అందిన వెంటనే ఆక్రమణల తొలగింపునకు ఆక్రమణ దారులకు నోటీసులు ఇస్తామన్నారు.

దేవదాయశాఖ భూమిగా నమోదుతో కాకానిపాలెం వాసుల ఇక్కట్లు

- నిలిచిన రిజిస్ట్రేషన్లు
- మంత్రి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లిన ప్రజలు

అద్దంకి, ఆగస్టు16 (ఆంధ్రజ్యోతి): పూర్వ కాలం నుంచి అన్నిరకాల అమ్మకాలు, కొనుగోలు జరుగుతున్న స్థలాల రిజిస్ట్రేషన్లు గత నాలుగైదు నెలలుగా నిలిచిపోవడంతో అద్దంకి పట్టణంలోని కాకానిపాలెం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఉత్తర అద్దంకి రెవెన్యూ పరిధిలోని 1038 సర్వే నంబరులో మొత్తం 73.24 సెంట్లు భూమి ఉంది. అందులో 4-49 ఎకరాల భూమి దేవాదాయ శాఖ కు చెందినది కాగా, మిగిలిన 68-75 ఎకరాల భూమిలో నివాసగృహాలు, ఖాళీ స్థలాలు ఉన్నాయి. గ్రామ కంఠంగా ఉండడంతో తరతరాలుగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. అయితే గత మూడు, నాలుగు నెలల నుంచి రిజిస్ట్రేషన్లు నిలిపివేశారు. అధికారులను సంప్రదించగా 1038 సర్వేనంబరులో దేవాదాయశాఖ భూమి ఉండడంతో ఆ సర్వేనంబరులో మొత్తం రిజిస్ట్రేషన్లు పూర్తిగా నిలిపివేసినట్లు చెప్పడంతో ఆ పరిధిలోని కాకానిపాలెం, భవానిసెంటర్, దూదేకులపాలెం తదితర ప్రాంత ప్రజలు ఒక్కసారిగా అవాక్కయ్యారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ ద్వారా కూడా తెలియజేసినట్లు తెలిపారు. శుక్రవారం రాత్రి అద్దంకి వచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టిసి స్థానికులు ఈ విషయాన్ని తీసుకు పోయారు. దీంతో వెంటనే రెవెన్యూ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. కొనుగోలు, అమ్మకాలు నిలిచిపోవడంతో నగదు అత్యవసరమైన కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారు.


తోటవారి సత్రం గదుల మార్కింగ్ కార్యక్రమంలో పాల్గొన టీడీపీ నేతలు

తోట వారి సత్రం పునర్‌నిర్మాణానికి నిధుల మంజూరు

చినగంజాం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి) :చినగంజాంలోని తోట వారి సత్రం పునర్‌నిర్మాణానికి దేవదాయ శాఖ ఐదు లక్షల రూపాయిలను మంజూరు చేసినట్లు దేవధాయ శాఖ ఈ.వో మీనిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. తోటవారిసత్రం స్థలంలో నూతనంగా రెండు రూములు నిర్మించేందుకు శనివారం మార్కింగ్ కార్యక్రమం జరిగింది. గ్రామంలో 1953వ సంవత్సరంలో తోట వారి సత్రాన్ని నిర్మించారని, ఇటీవల కాలంలో సత్రం శిథిలావస్థకు చేరడంతో తొలిగించినట్లు ఈ.వో తెలిపారు. గ్రామంలోని అన్ని వర్గాల వారు ఉపమోగించుకునేందుకు గాను ఓపెన్ కల్యాణ మండపం చేయనున్నట్లు తెలిపారు. రెండు గదులు నిర్మించేందుకు గుంటూరు ఎండోమెంట్ విభాగం డీ.ఈ, ఏ.ఈలు మార్కింగ్ ఇచ్చినట్లు తెలిపారు. దేవదాయ శాఖలో ఉన్న తోటవారి సత్రం నిధులు ఐదు లక్షల రూపాయిలు పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు సహకారంతో మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు టీ.జయరావు, సందు శ్రీనివాసరావు, మోటుమర్రి రామసుబ్బారావు, నరహరి శ్రీనివాసరావు, పల్లపోలు లక్ష్మీనారాయణ, వలివేటి వెంకటరామానుజం, గంటా వెంకటనారాయణ , షేక్ ఖాదర్‌బాష, షేక్ నబీషా, షేక్ అన్వర్‌భాష, బెల్లంకొండ రమేష్‌బాబు, కోట శివరామకృష్ణ, గంటా నరసింహారావు, షేక్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా వీరభద్రుని ప్రతిష్ఠా మహోత్సవాలు

పంగులూరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): పంగులూరులో శనివారం చిలుకూరి వారి వంశదేవర భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలు, హోమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ వేముల శ్రీహరి రుత్వికుల బృందం ఆధ్వర్యంలో శని వారం ఉదయం అనుస్టానములు, నిత్యార్చన లు, ఆవాహన, దేవతాహోమములు నిర్వహిం చారు. సాయంత్రం గ్రామంలో మేళతాళాలతో ఖడ్గవీరంగ ప్రదర్శనలతో దేవతా మూర్తుల ఊరేగింపు, ధాన్యాధివాసము చేశారు. ఈ పూజా కార్యక్రమాలలో చిలుకూరి వంశస్తులు సతీసమేతంగా పాల్గొన్నారు.

నేడు యంత్ర విగ్రహ ప్రతిష్ఠలు

పంగులూరులో నూతనంగా నిర్మించిన ఆలయంలో చిలుకూరివారి వంశదేవర భద్రకాళీసమేత వీరభద్ర స్వామి విగ్రహప్రతిష్ఠా మహోత్సవం ఆదివారం ఉదయం 10:20 గంటలకు నిర్వహించనున్నారు. అనంతరం శాంతిహోమం, పూర్ణాహుతి, శాంతికళ్యాణం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసింది.


విశేష పూజలు చేస్తున్న భక్తులు, రుత్వికుల బృందం

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

అంగరంగ వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు


శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే కొండయ్య, మహేంద్రనాథ్

చీరాల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : చీరాల నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తులు నిర్వహించారు. పలు చోట్ల యువకులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహ పరిచారు. నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి మహేంద్రనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే కొండయ్య పాల్గొని ఉట్టికొట్టి ఉత్సాహ పరిచారు. పూర్వీకులు ఆనవాయితీగా ఆచరించే పండుగలతోనే ఆత్మీయత, ఆనందమని చెప్పారు. యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో ఉట్టికొట్టడం, కోలాటం, మ్యూజికల్ నైట్‌లో పాల్గొన్నారు. అనంతరం అన్న సంతర్పణ నిర్వహించారు. స్థానిక గొల్లపాలెంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే కొండయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

వేటపాలెంలో..

వేటపాలెం మండల పరిధిలోని దత్తక్షేత్రంలో రాధాకృష్ణ మందిరం ప్రారంభించారు. ఈక్రమంలో భక్తులు విశేషంగా హాజరయి కృష్ణాష్టకం, హరేరామ సంకీర్తనాలతో స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమాన్ని ఎన్‌ఆర్‌ఐ కిరణ్ కోడూరి నిర్వహించగా, క్షేత్రం కన్వీనర్ ప్రమీలదేవీ, ప్రధాన దాత రాధా మాధవి, మురళీ కృష్ణ, రాంబాబు, సత్యన్నారాయణ, వెంకటరావు, రాజేశ్వరి, భక్తులు పాల్గొన్నారు. హిందూ చైతన్య వేదిక, చీరాల గో పరిరక్షణ సమితి, శ్రీ వాసవీ మిత్ర మండలి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో దేవరాజ్, డా.శబరీ, గుప్త, వెంకటరావు, సూర్యకుమారి, వరప్రసాద్, బాలాజీ, శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

చీరాల రామాలయం వీధిలో శ్రీకష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని నాదస్వర విద్వాన్ నటరాజుకు మహాలక్ష్మమ్మ అమ్మవారి కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. కారయక్రమంలో అరుణ్‌కుమార్, దాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహదానందం

(5వ పేజీ తరువాయి)

బస్సుల్లో అత్యధిక శాతం మహిళలు ప్రయాణిస్తున్నారు. దీంతో పురుషులకు సీట్లు లభించని పరిస్థితి నెలకొంది. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ, సూపరింటెండెంట్ బాలిశెట్టి ఫణికుమార్ శనివారం ఒంగోలు, సంతనూతలపాడు, చీమకుర్తి, పొదిలి, మార్కాపురం వరకు బస్సులో ప్రయాణించారు. బస్సు కండిషన్, మహిళా ప్రయాణికులకు లభిస్తున్న సౌకర్యాలు, ఎదురవుతున్న ఇబ్బందులను పరిశీలించారు. ఆయా డిపోలలో మహిళల అభిప్రాయాలను తెలుసుకోవడంతోపాటు, సూచనలు అడిగారు. ముఖ్యంగా డిపోలలో మంచి నీరు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల సౌకర్యాలను పరిశీలించారు. ఆయా డిపోల మేనేజర్లతో సమావేశమై పథకం విజయవంతమయ్యే విధంగా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని ఆదేశించారు.

సూపర్ సిక్స్.. సూపర్ హిట్

(5వ పేజీ తరువాయి)

వైసీపీ ప్రభుత్వంలో రైతులతోపాటు అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. నన్ను నాన్‌లోకల్ అని విమర్శించిన కొంతమంది వైసీపీ నాయకులు ఎంతమేరకు అందుబాటులో ఉంటున్నారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తాను దర్శి నియోజకవర్గంలో నిరంతరం ప్రజలతో మమేకమై పని చేస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నానని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు అన్నదాత సుఖీభవ పథకాన్ని దర్శి మండలం, తూర్పువీరాయపాలెంలో ప్రారంభించిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే అసంబద్ధమైన వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టసభలకు వెళ్లేందుకు భయపడుతున్న వ్యక్తులు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్‌చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, టీడీపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి, కురిచేడు, దొనకొండ, తాళ్ళూరు ముండ్లమూరు మండలాల టీడీపీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, పిడతల నెమలయ్య, మోడి అంజనేయులు, మేడగం వెంకటేశ్వరరెడ్డి, కూరపాటి శ్రీనివాసరావు, తెలుగుమహిళ నాయకురాలు శోభారాణి, దర్శి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కె.వెలుగొండారెడ్డి, దర్శి పట్టణ అధ్యక్షుడు పుల్లలచెరువు చిన్నా తదితరులు పాల్గొన్నారు.

టీచర్ల బకాయిలకు మోక్షం

(5వ పేజీ తరువాయి)

ప్రచురితమైన పథకానికి స్పందించిన విద్యాశాఖాధి కారులు బిల్లులను బ్యాంకులకు, ఖజానా కార్యాలయాలకు సమర్పించారు. సోమవారం ఉదయం నుంచి ఉపాధ్యాయుల ఖాతాలకు డబ్బులు జమకానున్నాయి. రూ.18.76 లక్షలు స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా, రూ.73.03 లక్షల బిల్లులు జిల్లా ఖజానా కార్యాల యానికి సమర్పించారు. మార్చిలో జరిగిన పబ్లిక్ పరీక్షల రెమ్యూనరేషన్ రూ.8.57లక్షలు, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల రెమ్యూనరేషన్ రూ.3.45 లక్షలు, కన్వీనియన్స్ అలవెన్స్(సీఏ) రూ.88వేలు, టీఏ, డీఏలు రూ.3.55 లక్షలు, కంటింజెన్సీ రూ.2.81 లక్షలు మొత్తం రూ.18.76 లక్షలు బ్యాంకులకు పంపారు. ఈ మొత్తం బ్యాంకులో సిద్ధంగా ఉండటంతో బకాయిలు వెంటనే టీచర్ల ఖాతాలకు జమ కానున్నాయి. ఖజానా కార్యాలయానికి పంపిన ఫుల్లీ ఓచర్డ్ (ఎఫ్‌వీ) రూ.73.03 లక్షల్లో రెమ్యూనరేషన్, టీఏ, డీఏ, సీఏ, కంటిజెన్సీ బిల్లులను ఖజానా శాఖ అధికారులు మంజూరు చేస్తారు. ఈ మొత్తాలు సీఎంఎఫ్ఎస్ ద్వారా టీచర్ల ఖాతాలకు జమకానున్నాయి.

త్వరలో విద్యార్థులకు ముఖ హాజరు

(5వ పేజీ తరువాయి)

సమయంలో హాజరు నమోదు కాక టీచర్లు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులందరికీ ముఖహాజరు నమోదు చేయాలంటే ఎంత సమయం పడుతుందోనని టీచర్లు ఆందోళన చెందుతున్నారు. పనిభారం కూడా పెరుగుతుందని వాపోతున్నారు.

విద్యార్థుల ముఖహాజరు నమోదు ఇలా

పాఠశాలల్లో లీప్ యాప్‌లో విద్యార్థుల ముఖహాజరు ఎలా నమోదు చేయాలో సోదాహరణంగా వివరించారు. యాప్‌లో ముందుగా స్టూడెంట్ ఆప్షన్‌లో యాక్షన్‌లోకి వచ్చిన తర్వాత సింక్రనైజ్ బటన్ మీద ఒకసారి క్లిక్ చేయాలి. అప్పుడు వ్యక్తిగత లాగిన్/ స్కూలు లాగిన్/హెచ్‌ఎం లాగిన్‌తో సహా అన్ని లాగిన్లలో విద్యార్థి డేటా కనిపిస్తుంది. యాక్షన్‌లోకి వెళ్లి దాని మీద క్లిక్ చేస్తే అందరికీ ఈ ఆప్షన్ చూపిస్తుంది. ముందుగా టీచర్ ఆప్షన్‌లో టీచర్ సర్వీసెస్‌లోకి వచ్చిన తర్వాత సింక్రనైజ్డ్ బటన్‌పై ఒకసారి క్లిక్ చేస్తే విద్యార్థి ఫేషియల్ డేటా ప్రత్యక్షమవుతుంది. దాని ప్రకారం విద్యార్థుల ముఖహాజరు నమోదు చేయాల్సి ఉంటుంది.

అక్రమాలకు చెక్ పెట్టేందుకే..

పాఠశాలల్లో ప్రభుత్వ పథకాల అమలులో జరుగుతున్న అక్రమాలను అరికట్టేందుకు విద్యార్థుల ముఖహాజరును ప్రవేశపెట్టారు. విద్యార్థులకు అందజేస్తున్న విద్యార్థి మిత్ర కిట్, తాజాగా అందజేసిన అసెస్‌మెంట్ బుక్‌లెట్లు, మధ్యాహ్న భోజనం దుర్వినియోగం కాకుండా ముఖహాజరు విధానం దోహదం పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అసెస్‌మెంట్ బుక్‌లెట్ల ద్వారా విద్యార్థుల బోగస్ హాజరును గుర్తించేందుకు విద్యాశాఖ అధికారులు సోమవారం నుంచి పాఠశాలలు తనిఖీలకు శ్రీకారం చుట్టనున్నారు.



ఒంగోలులోని పీవీఆర్ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన

పుస్తక ప్రియులకు పండుగ

- ఒంగోలులో ఆకర్షిస్తున్న పుస్తక మహోత్సవం
- అందుబాటులో ప్రముఖులు రచించిన వేలాది పుస్తకాలు
- పిల్లల నుంచి పెద్దల వరకు విజ్ఞాన ప్రపంచం
- ఈనెల 24వ తేదీ వరకు నిర్వహణ

ఒంగోలు కార్పొరేషన్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : చిరిగిన చొక్కా అయినా వేసుకో.. ఓ మంచి పుస్తకం కొనుక్కో అని ప్రముఖుల మాటలు పెద్దల నోట వింటూనే ఉంటాము. అయితే అందుకోసం అవసరమైన పుస్తకాలు కొనుక్కోవాలంటే పెద్ద పెద్ద నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి. అలాంటి పుస్తకప్రియుల కోసం పండుగొచ్చింది. విజయవాడకు చెందిన ప్రముఖ పుస్తక ప్రదర్శన కేంద్రం ఒంగోలులో మూడో సారి ఏర్పాటు చేశారు. విజయవాడ బుక్ ఫెస్టివల్.. ఆంధ్రప్రదేశ్ కల్చరల్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ సంయుక్త ఏర్పాటుతో స్థానిక పీవీఆర్ బాలుర పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిను పుస్తక మహోత్సవం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటోంది. ఈనెల 15న లాంఛనంగా ప్రారంభం అయిన ఈ పుస్తక ప్రపంచంలో విజ్ఞానం అందించే విలువైన పుస్తకాలు అందుబాటులో ఉంచారు. ఈ ప్రదర్శనలో చిన్నారుల నుంచి పెద్దల వరకు, కళాకారుల నుంచి సాహితీ వేత్తల వరకు, రాజ్యాంగ పుస్తకాల నుంచి ఆధ్యాత్మిక పుస్తకాలు ఇలా ఒకటేమిటి సుమారు 50వేలకు పైగా ప్రదర్శనలో ఉంచారు. ప్రత్యేకించి ప్రముఖంగా పేరుగాంచిన 350 మంది పబ్లిషర్స్, ఎడిటర్స్ రచించి, రూపొందించిన పుస్తకాలు. అలాగే ఢిల్లీ, చెన్నై, బెంగళూరు, హైదరాబాదు, ఛత్తీస్‌ఘర్ ప్రాంతాలకు చెందిన ప్రముఖ రచయితలు రాసిన పుస్తకాలు ప్రతి ఒక్కరినీ ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా చిన్న పిల్లలకు నీతి కథలు, విద్యార్థులకు పాఠ్యాంశ పుస్తకాలు, పోటీ పరీక్షలకు అవసరమైన ఇంజనీరింగ్, మెడికల్, ఇతరత్రా పుస్తకాలతోపాటు కవులు.. కళాకారులకు., సాహితీ వేత్తలకు ఉపయోగపడే పుస్తకాలు మరింత అందుబాటులోకి వచ్చాయి. మరోవైపు పెద్దల కోసం విజ్ఞానంతోపాటు ఆధ్యాత్మిక పుస్తకాలు.. కెరీర్ గైడెన్స్ ఇలా ఎన్నెన్నో రకాల పుస్తకాలు నగర ప్రజలను ఆకర్షిస్తున్నాయి. కాగా, జిల్లా ప్రజల కోసం నిర్వాహకులు 10 శాతం డిస్కౌంట్ అందిస్తుండగా, ప్రతి రోజు మధ్యాహ్నం 1గంట నుంచి రాత్రి 9గంటల వరకు ప్రదర్శన ఏర్పాటు చేశారు. జిల్లా ప్రజలకు అందుబాటులోకి వచ్చిన విలువైన విజ్ఞాన ప్రపంచ పుస్తక కేంద్రాన్ని ఒకసారి చుట్టేసి.. కొనేద్దాం.. రండి..!


ప్రదర్శనలో ఉంచిన పుస్తకాలు


ప్రదర్శనలో ఉంచిన పుస్తకాలను పరిశీలిస్తున్న పుస్తక ప్రియులు



వివిధ ప్రచురణ సంస్థలు ఉంచిన పుస్తకాలు


సుబ్రహ్మణ్యస్వామి వేల్ కావడి మహోత్సవాన్ని మేళతాళాలతో నృత్యాలు చేస్తూ నిర్వహిస్తున్న దీక్షాధారులు

భక్తి శ్రద్ధలతో వేల్‌కావడి మహోత్సవం

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : ఆడి కృతిక పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ఒంగోలు నగరంలో సుబ్రహ్మణ్యస్వామి వేల్ కావడి మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సుబ్రహ్మణ్య స్వామి దీక్షధారణ చేసిన భక్తులు కావడి ధరించి కేశవస్వామిపేటలోని శివాలయానికి వచ్చి పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆయుధమైన వేలాయుధాన్ని శరీరానికి గుచ్చుకొని మేళతాళాలతో నృత్యాలు చేస్తూ గాంధీరోడ్డు, కోర్టు సెంటర్‌మీదుగా శ్రీగిరిపై ఉన్న స్కంధగిరి సుబ్రహ్మణ్య స్వామి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వేల్ కావడి ఉత్సవ కమిటీ ప్రధానకార్యదర్శి తిరున్వేలి కన్నయ్యచారి మాట్లాడుతూ గత 60 ఏళ్లుగా ఒంగోలు నగరంలో ఆడి కృతిక సందర్భంగా వేల్ కావడి మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరోత్సవంలో కావడి ధరించి వేలాయుధాన్ని శరీరానికి గుచ్చుకొని భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. వేల్ కావడి మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


వేలాయుధాన్ని నోటికి గుచ్చుకొని నగరంలో ప్రదర్శన చేస్తున్న సుబ్రహ్మణ్యస్వామి భక్తులు

రంగనాయకస్వామి ఆలయం కిటకిట

ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల తాకిడి

రాచర్ల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : రాచర్ల మండలంలోని నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయం శనివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తూ శనివారం కొద్దిగా వరుణుడు శాంతించడంతో వాతావరణం అనుకూలించింది. దీనికి తోడు వరుసగా సెలవులు రావడంతోపాటు ముఖ్యంగా ప్రభుత్వం మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంతో భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఉదయం 8 గంటల నుంచి భక్తుల తాకిడి అధికం కావడంతో ఆలయ ఈవో మల్లవరపు నాగయ్య ముందు జాగ్రత్తగా తమ సిబ్బందిని అప్రమత్తం చేసి తగు జాగ్రత్తలు తీసుకున్నారు. స్వామివారి దర్శనానికి భక్తులకు ప్రత్యేక వసతులు కల్పించారు. ఆలయ పూజారులు అన్నవరం వెంకట రంగాచార్యులు, అన్నవరం మోహనాచార్యులు, అన్నవరం లక్ష్మీ మాధవలు పూజలు చేయించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. నీటి గుండానికి వరదనీరు భారీగా చేరుతుండడంతో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలకు సిబ్బంది శ్రీకారం చుట్టారు. భక్తులు ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో ఆలయ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ వేణుగోపాలరావు, సిబ్బంది రాజేశ్వరరావు, రాంబాబు, లక్ష్మయ్య పాల్గొన్నారు.


స్వామివారి దర్శనానికి క్యూలో నిలుచున్న భక్తులు


నెమలిగుండంలోకి ఉధృతంగా చేరుతున్న వరదనీరు

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు

ఒంగోలు రీజినల్ మేనేజర్ సత్యనారాయణ

మార్కాపురం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యమని ఆర్టీసీ ఆర్ఎం జి.సత్యనారాయణ అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌ను ఆయన శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు కల్పించిన ఉచిత ప్రయాణాన్ని పరిశీలించారు. పలు బస్సుల్లో ఎక్కి మహిళలతో మాట్లాడారు. వారికి ఎలాంటి సౌకర్యాలు అందుతున్నాయి. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా మహిళలు 90 శాతం మంది ఏదో ఒక గుర్తింపు కార్డు తెచ్చుకుంటున్నారని గమనించారు. ఇంకా 10 శాతం మంది గుర్తింపు కార్డులు తెచ్చుకోలేక ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించారు. ఈ విషయంలో మహిళలకు ఆర్టీసీ సిబ్బంది కూడా సహకరించాలని సూచించారు.


ఉచిత ప్రయాణానికి సంబంధించి మహిళలకు టిక్కెట్లు అందిస్తున్న ఆర్ఎం సత్యనారాయణ

ఘాట్‌రోడ్లలోనూ ప్రయాణం చేయవచ్చు

పొదిలి : ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకంలో ఘాట్ రోడ్లలో కూడా ప్రయాణం చేయవచ్చని ఒంగోలు ఆర్ఎం సత్యనారాయణ అన్నారు. శ్రీశైలం, నంద్యాల ఘాట్‌రోడ్లలో ప్రయాణం చేసేటప్పుడు సీట్లు ఉన్నంత వరకు మాత్రమే ప్రయాణికులను ఎక్కించుకోవాలని సిబ్బందికి సూచించారు. శనివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళల ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆయన పరిశీలించి మహిళలతో మాట్లాడారు. ప్రభుత్వం కల్పించిన సదావకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డ్రైవర్, కండక్టర్‌తో మాట్లాడుతూ ప్రయాణంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో డీఎం శంకరావు, ఆర్టీసీ సీఐ ధనలక్ష్మి సిబ్బంది ఉన్నారు.

రేపు ఐటీఐ విద్యార్థులకు జాబ్‌మేళా

ఒంగోలు విద్య, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): త్రోవగుంటలోని ఐఎల్‌టీడీ కంపెనీ వద్ద ఉన్న శ్రీశివ సాయి ఐటీఐలో సోమవారం ఐటీఐ పూర్తిచేసిన విద్యార్థులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ కారుమూడి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలోతెలిపారు. ఈ జాబ్ మేళాలో పలు కంపెనీలు పాల్గొంటాయన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి రూ.15వేల నుంచి రూ.22వేల వరకు నెల వారీవేతనం ఉంటుందని పేర్కొన్నారు. ఐటీఐ, బీఫార్మసీ, బీటెక్, బీఎస్సీ విద్యార్హత ఉన్నవారు హాజరుకావాలని ఆయన కోరారు.

లాఠీ వదిలి..చీపురు పట్టి !

స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పోలీసులు

ఒంగోలు క్రైం,ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో పోలీసులు భాగస్వాములయ్యారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎస్పీ ఏఆర్.దామోదర్ ఆదేశాల మేరకు ప్రతినెలా మూడో శనివారం జరిగే కార్యక్రమంలో పోలీసులు చీపురు పట్టి వీధులను శుభ్రం చేశారు. జిల్లాలోని అన్నీ పోలీసు స్టేషన్‌లలో ఉన్న సిబ్బంది ఆయా ప్రాంతాలను శుభ్రంచేసి బ్లీచింగ్ చల్లడంతోపాటుగా వర్షాలకు నిలిచిన నీరును డ్రైనేజ్ కాలువలకు తరలించే విధంగా చర్యలు చేపట్టారు. శనివారం ఒంగోలులో తాలుకా ఇన్‌స్పెక్టర్ టి.విజయకృష్ణ నేతృత్వంలో స్థానిక 33 డివిజన్‌లో గల మిలటరీ కాలనీ, యానాది కాలనీలలో పరిసరాలు శుభ్రం చేశారు. అంటువ్యాధులు ప్రబలకుండా మురుగు నీటిని తొలగించి బ్లీచింగ్ చల్లారు. ఒంగోలు టూటౌన్ పోలీసు స్టేషన్‌లో సీఐ మేడా శ్రీనివాసరావు ఆధ్వరంలో పరిసరాలు శుభ్రం చేశారు. ఒంగోలు శ్రీనగర్ కాలనీలో రూరల్ సీఐ,సిబ్బంది పరిసరాలు శుభ్రం చేశారు. కాలువలలో మురుగును తొలిగించి శానిటేషన్ చేయించారు. ఇంకా జిల్లాలోని అనేక ప్రాంతాలలో పోలీసులు పరిసరాల శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు.


కాలువల్లో పేరుకుపోయిన మురుగును తొలగిస్తున్న పోలీసులు


33వ డివిజన్‌లో పరిసరాలు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లుతున్న సీఐ శ్రీనివాసరావు

నిండుకుండలా రామతీర్థం

- దిగువకు జలాలు విడుదల

చీమకుర్తి,ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): జిల్లా వరప్రదాయిని రామతీర్థం జలాశయం నిండుకుండను తలపించేలా జలకళను సంతరించుకుంది. జలాశయ పూర్తిస్థాయి నీటిమట్టం 85.34 మీటర్లు కాగా ప్రస్తుతం 85.25మీటర్ల మేర జలాలున్నాయి. నాగార్జునసాగర్ నుంచి జలాశయంలోకి ఇన్‌ఫ్లోగా 432 క్యూసెక్కుల మేర జలాలు చేరుతున్నాయి. దీంతో జలాశయం దిగువకు తప్పనిసరి పరిస్థితుల్లో జలాలను శనివారం విడుదల చేశారు. 365 క్యూసెక్కుల జలాలు ఓబీసీ ద్వారా త్రోవగుంట తదితర మేజర్లకు సరఫరా అవుతున్నాయి. తాగు,సాగు నీటి అవసరాలకు ఆయా ఆయకట్టు ప్రజలు వినియోగించుకోవచ్చని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. కాగా మేజర్ల ఆధునికీకరణ పనులకు నీటి విడుదల కొంతమేర ఆటంకం కల్గించే అవకాశం ఉంది.కానీ జలాశయంలో పూర్తిస్థాయికి జలాలు చేరుకోవటం,ఇన్‌ఫ్లోగా జలాలు వస్తుండటంతో నీటిని దిగువకు విడుదల చేయకుండా ఉండలేని పరిస్థితి అధికారులకు ఏర్పడింది.


జలాశయంలో పూర్తిస్థాయిలో ఉన్న నీటిమట్టం

పెద్దచెరువులో చేపలు పరులపరం

- యథేచ్ఛగా పట్టుకుని తరలిస్తున్న బయటి వ్యక్తులు
- పట్టించుకోని అధికారులు



పట్టుకున్నచేపలను వాహనంలోకి లోడింగ్ చేస్తున్న కూలీలు

సంతనూతలపాడు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడు పెద్ద చెరువులో అరకొరగా ఉన్న నీటిలో గత మూడు రోజులుగా బయటి వ్యక్తులు యథేచ్ఛగా చేపలు పట్టుకుంటున్నారు. వాటిని తమ వాహనంలో తరలిస్తున్నారు. మరో పక్క అక్కడే విక్రయించుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. దీనిపై గ్రామ సచివాలయం-1లో పనిచేస్తున్న మత్యశాఖ సిబ్బందిని ఆంధ్రజ్యోతి వివరణ కోరగా తమ శాఖ పరిధిలోని పని కాదని, వారెవరో తమకు తెలియదని బదులిచ్చారు. ఇదేవిషయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శిని సమాచారం కోసం సంప్రదించగా అందుబాటులోకి రాలేదు. స్థానిక పెద్దచెరువులో రెండు వారాల క్రితం కూడా బయటి వ్యక్తులు చేపలు పట్టుకుంటుంటే సంబంధిత అధికారులు, పాలకులు తమకు సంబంధం లేదనే సమాధానాలు ఇచ్చారు. దీంతో పెద్ద చెరువులో నీటిని 90 శాతం పైగా బయటకు వదిలేసి చేపలు పట్టుకుని వారు సొమ్ము చేసుకున్నారు. అయితే బయటవ్యక్తులు వచ్చి గ్రామంలో చెరువులో చేపలు పట్టుకుని సొమ్ము చేసుకుంటుంటే సంబంధిత అధికారులు, పాలకులు పట్టించుకోకుండా మౌనంగా ఉండటంపై ప్రజలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించండి

- ఎమ్మెల్యే విజయ్‌కుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

సంతనూతలపాడు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఉపాధిహామీ పథకం కింద 2014-2019 సమయంలో పనులు జరిగి బిల్లులు మంజూరు కానీ వాటిని పరిశీలించి వెంటనే చెల్లించాలని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ సూచించారు. శనివారం సాయంత్రం ఒంగోలులో ఎమ్మెల్యే బీఎన్ కార్యాలయంలో నాలుగు మండలాల ఉపాధి హామీ, పంచాయతీరాజ్, హౌసింగ్, వెలుగు అధికారులు, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు చెల్లింపులకు నిధులు మంజూరు చేసిందని, వెంటనే పెండింగ్‌ల్లో ఉన్న బిల్లులు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ జోసెఫ్, ఏపీవోలు, ఏపీఎంలు పాల్గొన్నారు.

ఏఎంసీ వైస్‌చైర్మన్‌కు సన్మానం



వైస్‌చైర్మన్‌ను సన్మానిస్తున్న రామయ్యచౌదరి, నాయకులు

కొండపి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : సింగరాయకొండలో శనివారం జరిగిన కొండపి ఏఎంసీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల నుంచి తెలుగు తమ్ముళ్లు భారీగా తరలివెళ్లారు. అక్కడ ఏఎంసీ వైస్‌చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన మార్టూరి వెంకటేశ్వరరావును, సభ్యుడైన తాటాకులపాలెం గ్రామానికి చెందిన చాగంరెడ్డి వెంకటేశ్వర్లును కలిసి అభినందించారు. వారిని ఏఎంసీ మాజీ చైర్మన్ గొర్రెపాటి రామయ్యచౌదరి, పొన్నలూరు మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర నాయకుడు బత్తుల నారాయణస్వామి, దామా మురళి, చింతల వెంకటరావు తదితరులు ఘనంగా సన్మానించారు.

ఐద్వా మహాసభలపై ఇంటింటి ప్రచారం

కొండపి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఐద్వా జిల్లా మహాసభలు ఈనెల 19, 20 తేదీల్లో కొండపిలో నిర్వహిస్తున్న నేపథ్యంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల రమాదేవి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభల్లో చర్చిస్తామన్నారు. మహిళా సమానత్వం కోరుకునే ప్రజాతంత్రవాదులంతా సభల్లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి విశ్రాంత, ఎ.ఆదాం, మల్లెల నిర్మల, సుకన్య, సుభాషిణి, అంజమ్మ పాల్గొన్నారు.

25న విజయవాడలో మహాధర్నా



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం తొలగించి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేదీన విజయవాడలో డీఎస్సీ-2003 టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో మహాధర్నా జరుగుతుందని ఏపీఎన్‌జీవో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కూచిపూడి శరత్‌బాబు, ఆర్‌సీహెచ్.కృష్ణారెడ్డి తెలిపారు. ఒంగోలులోని ఎన్‌జీవో భవన్‌లో శనివారం మహాధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. 2004 సెప్టెంబరు 1వతేదీ కంటే ముందు నోటిఫికేషన్లు వచ్చిన తర్వాత ఉద్యోగాల్లో చేరిన వారికి కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంలో ఉండటం బాధాకరమన్నారు. ఈ స్కీం వచ్చే నాటికి నోటిఫికేషన్‌లో ఉద్యోగాలు పొందిన వారికి పాత పెన్షన్ విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేసిన పరిపాలనా తప్పిదం వల్ల 11వేల మంది తమ పెన్షన్ హక్కులను కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీచేసిన 57 జీవో ద్వారా ఈ వర్గాలకు పాతపెన్షన్ ఇవ్వడం తప్పనిసరని చెప్పారు. మహాధర్నాలో ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాగా ఈ మహాధర్నాకు ఎన్‌జీవోతో పాటు యూటీఎఫ్, ఏపీటీఎఫ్ సంఘాలు కూడా మద్దతు ప్రకటించాయి. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ఎస్‌కే.అబ్దుల్‌హై, డి.శ్రీనివాసరావు, టి.ఐజక్, జి.అనురాధ, మన్నం రాము, ఎం.తిరుపాలురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరును 'ప్రకాశం'లోనే కొనసాగించాలి

తాళ్లూరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): తాళ్లూరు మండలాన్ని ప్రకాశం జిల్లాలోనే కొనసాగించాలని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వరరెడ్డి, మానం రమేష్‌బాబు కోరారు. ఈమేరకు పలుగ్రామాల టీడీపీ నేతలతో కలిసి శనివారం దర్శిలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి వివరాలు సేకరిస్తుందన్నారు. దర్శి నియోజకవర్గంలో ఉన్న తాళ్లూరు మండల ప్రజల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకుని ప్రకాశం జిల్లాలోనే ఉండేలా ప్రయత్నించాలని కోరారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

ఆడపడుచుల్లో ఆనందం!

- ఉచిత బస్సు ప్రయాణంతో జోష్
- తెలియక డబ్బులు ఇవ్వబోయిన మహిళ
- విషయం చెప్పి జీరో టికెట్ ఇచ్చిన కండక్టర్



కొండపి నుంచి పెరిదేపికి ఉచిత టిక్కెట్లు కొట్టిస్తున్న కండక్టర్ కోటేశ్వరరావు



టికెట్ కోసం పర్సులో నుంచి డబ్బులు తీస్తున్న పెట్లూరుకు చెందిన రమణమ్మ

కొండపి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం మహిళల్లో ఆనందాన్ని నింపింది. శుక్రవారం నుంచి ఈ పథకాన్ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. శనివారం కొందరు మహిళా ప్రయాణికులను ఆంధ్రజ్యోతి పలుకరించగా వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కొండపి నుంచి టంగుటూరు మీదుగా ఒంగోలుకు వెళ్లే బస్సులో ఆరుగురు మహిళలు ఎక్కారు. ఇందులో పథకం ప్రారంభమైన విషయం తెలిసిన ఇరువురు మహిళలు ఆధార్ కార్డు చూపించి పెరిదేపికి ఉచిత (జీరో) టికెట్‌ను తీసుకున్నారు. వారి ముందు సీటులో కూర్చున్న పెట్లూరు గ్రామానికి చెందిన సమ్మిరెడ్డి రమణమ్మ తన పర్సులో నుంచి డబ్బులు తీసి కె.ఉప్పలపాడుకు ఓ టికెట్ ఇవ్వాలని కండక్టర్‌ను కోరింది. డబ్బులు అవసరం లేదని, ఉచిత టికెట్ ఇస్తామని ఆయన తెలిపారు. దీంతో ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఆధార్ కార్డు అడగ్గా తేలేదని చెప్పింది. ఇక నుంచి ఆధార్ కార్డు తెచ్చుకోమని చెప్పి ఆమెకు ఉచిత టికెట్ ఇచ్చారు. ఆంధ్రజ్యోతి రమణమ్మను ఉచిత ప్రయాణ విషయం నీకు తెలియదా? అని అడగ్గా నాకు తెలియదయ్యా! అని వివరించింది. ఇకపై చార్జీ డబ్బులు పనిలేదన్న మాట అంటూ ఆనందం వ్యక్తం చేసింది. కండక్టర్ కోటేశ్వరరావు ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ ప్రస్తుతం ఆధార్‌కార్డు లేకపోయినా మహిళలకు జీరో టికెట్ ఇస్తున్నామని, ప్రభుత్వం ఆ విధంగా ఆదేశించిందన్నారు.

సీఎం, డిప్యూటీ సీఎంల చిత్రపటాలకు పాలాభిషేకం

చీమకుర్తి, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్‌సిక్స్ అమలులో భాగంగా స్త్రీశక్తి పథకాన్ని అమలులోకి తీసుకురావటం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. ముఖ్యంగా మహిళలు సంబరాలు చేసుకుంటున్నారు. చీమకుర్తి బస్టాండ్ సెంటర్‌లో శనివారం సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు మహిళలు, టీడీపీ నాయకులు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్‌పర్సన్ మన్నం రాజేశ్వరి, ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు ముప్పూరి చలమయ్య, కౌన్సిలర్లు గొల్లపూడి రమాదేవి, గోరంట్ల అంజలి, ఏఎంసీ డైరెక్టర్ భువనగిరి వెంకాయమ్మ, అవనిగడ్డ శేషారావు, ఉన్నం సుబ్బారావు, రావిపాటి రాంబాబు, కందిమళ్ల గంగాధరరావు, గొల్లపూడి సుబ్బారావు, గొల్లపూడి కోటేశ్వరరావు, జానీసాహెబ్, పాపిరెడ్డి, కర్ణా ప్రసాద్, భిక్షాలు పాల్గొన్నారు.



చీమకుర్తిలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న మహిళలు, టీడీపీ నాయకులు

రామాయపాలేనికి ముసి నీరు అందిస్తాం

- మంత్రి శ్రీబాలవీరాంజనేయ స్వామి



గ్రామస్థులతో మాట్లాడుతున్న మంత్రి స్వామి

మర్రిపూడి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామాయపాలెం గ్రామానికి ముసి నది జలాలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి చెప్పారు. శనివారం చిమట సొసైటీ అధ్యక్షుడు మలసాని కోటేశ్వరరావు గృహంలో జరిగిన శుభకార్యానికి ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా సర్పంచ్ మలసాని నాగేశ్వరరావు, కోటేశ్వరరావు గ్రామానికి సంబంధించిన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ సమీపం నుంచి వెళ్తున్న ముసి నుంచి నీరు పెద్దఎత్తున సముద్రం పాలౌతున్నదన్నారు. ఆ నది ఆధారంగా ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి గ్రామంలోని చెరువుకు నీరు అందించాలని కోరారు. అలా చేయడం ద్వారా 300 ఎకరాలకు పైగా సాగునీరు అందుతుందన్నారు. భూగర్భ జలాలు పెరిగి పరోక్షంగా మరో వెయ్యి ఎకరాల్లో సాగు విస్తీర్ణం పెరుగుతుందన్నారు. తాగునీటి సమస్య కూడా తీరుతుందన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రి స్వామి.. ఇరిగేషన్ శాఖ ద్వారా ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయించి గ్రామస్థుల ఆకాంక్షను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.

గౌతు లచ్చన్న సేవలు అనిర్వచనీయం

- నివాళులర్పించిన అధికారులు, బీసీ సంఘాల నాయకులు



మాట్లాడుతున్న ఈడీ వెంకటేశ్వరరావు

ఒంగోలు నగరం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఒంగోలులోని ప్రగతి భవన్‌లోని బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో గౌతు లచ్చన్న జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి అధికారులు, వివిధ సంఘాల నాయకులు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ జంపాని రామచంద్రగౌడ్ అధ్యక్షత వహించారు. బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతికి లచ్చన్న చేసిన కృషి అనిర్వచనీయమన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన పోరాడారన్నారు. ఆయన కార్యదక్షత, ఉక్కు సంకల్పం కారణంగానే సర్దార్ అనే పేరు దక్కిందన్నారు. రామచంద్రగౌడ్ మాట్లాడుతూ గౌతు లచ్చన ఉత్తరాంధ్ర నుంచి ఎగసిపడిన రాజకీయ కెరటమన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం పదవులను సైతం త్యాగం చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు అంజయ్య, రాఘవులు, చింతయ్య పాల్గొన్నారు.

ఎన్‌జీరంగాభవన్‌లో..

ఒంగోలు(రూరల్): స్థానిక ఎన్‌జీరంగాభవన్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి గౌతులచ్చన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి చుంచు శేషయ్య ఆధ్వర్యంలో గౌతు లచ్చన్న చిత్రపటానికి నివాళులర్పించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఆయన ఎమ్మెల్యేగా పని చేశారని, జమిందారీవ్యవస్థకు వ్యతిరేకంగా ఆచార్యరంగాతో కలిసి పోరాటం చేశారని తెలిపారు. కార్యక్రమంలో రంగాభవన్ అధ్యక్షుడు ఆళ్ల వెంకటేశ్వరరావు, సభ్యులు నాగినేని మోహనరావు, డాక్టర్ ఎన్.చంద్రశేకరరావు, నాగినేని అవనీంద్రప్రసాద్, గుండవరపు కోటేశ్వరరావు, మండవ శ్రీనివాసరావు, మండవ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

- ఉత్సాహంగా ఉట్టి కొట్టిన యువకులు



బృందావనగార్డెన్స్‌లో ఉట్టి కొడుతున్న చిన్నారి



ఉప్పుగుండూరు లైబ్రరీ సెంటర్‌లో..

ఒంగోలు(రూరల్): ఒంగోలు నగరం కొప్పోలు, బృందావన గార్డెన్స్‌లో శనివారం సాయంత్రం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉట్టి కొట్టే వేడుకలను ఉత్సాహంగా జరిగింది. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ పాల్గొన్నారు. అలాగే బృందావన గార్డెన్స్‌లో మహిళలు కోలాట ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రజలకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

నాగులుప్పలపాడు మండలంలో..

నాగులుప్పలపాడు: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం అత్యంత కోలాహలంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే భక్తులు కృష్ణుని దేవాలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉప్పుగుండూరులో శ్రీకృష్ణ యాదవ యూత్ ఆధ్వర్యంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో యువతి, యువకులు, చిన్నారులు స్వామివారి విగ్రహానికి అభిషేకాలు చేశారు. అన్నప్రసాద వితరణ జరిగింది. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమం కోలాహలంగా నిర్వహించారు. వేణుగోపాలస్వామి దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యుత్‌కాంతులతో స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించారు. లైబ్రరీ సెంటర్‌లో జరిగిన ఉట్టికొట్టే ఉత్సవంలో యువకులు, చిన్నారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : లక్ష్మి

- దర్శిలో రైతు రథం విజయోత్సవ ర్యాలీ



అభివాదం చేస్తున్న లక్ష్మి

ముండ్లమూరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. శనివారం రైతు రథం విజయోత్సవ ర్యాలీని మండలంలోని పులిపాడు శివాలయం వద్ద ప్రారంభించారు. స్వయంగా లక్ష్మి ట్రాక్టర్ నడుపుకుంటూ ర్యాలీని ముందుకు సాగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హామీలు నిలబెట్టుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకే దక్కిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ లలిత్‌సాగర్, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, నారపుశెట్టి పాపారావు, దారం నాగవేణి సుబ్బారావు, నారపుశెట్టి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ సూపర్ సక్సెస్

దర్శి: అన్నదాత సుఖీభవ పథకం రైతులకు అందించిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా నిర్వహించిన రైతుల ట్రాక్టర్ల ర్యాలీ సూపర్ సక్సెస్ అయింది. నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ర్యాలీ, రైతు పండుగ సదస్సు శనివారం నిర్వహించారు. ముండ్లమూరు మండలం పులిపాడు నుంచి ట్రాక్టర్లతో ర్యాలీ ప్రారంభించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి సుమారు 300 ట్రాక్టర్లతో రైతులు ర్యాలీలో పాల్గొన్నారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులు స్వయంగా ట్రాక్టర్ నడిపారు. పులిపాడు నుంచి దర్శి బస్టాండ్‌కు ర్యాలీ చేరుకొన్న అనంతరం గడియారస్తంభం సెంటర్‌లో ఎన్టీఆర్, దివంగత మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఎడ్లబండిని లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులు తోలారు. స్థానిక మార్కెట్ యార్డులో రైతు పండుగ సభ నిర్వహించారు. సభ సూపర్ సక్సెస్ కావటంతో సంతోషం వ్యక్తం చేశారు.

భక్తిశ్రద్ధలతో శ్రీగిరిలో గోపూజ

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక శ్రీగిరి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణుని విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించడంతో పాటు ఆలయ సన్నిధిలో యాదవ రాజులతో పాటు సన్నిధిగొల్లలను నూతన వస్త్రాలతో సత్కరించారు. అర్చకులు, వేదపండితులు వేద ఆశీర్వచనం అందించారు. శ్రీవారికి 21 రకాల ప్రసాదాలను, పండ్లను నివేదించారు. ధర్మకర్తల మండలి ఛైర్‌పర్సన్ ఆలూరు సుశీలాదేవి, కార్యనిర్వాహక ధర్మకర్త సీవీ.రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, లక్ష్మీకుమారి, కుమారఆత్రేయ, ఫణికుమార్, డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్‌రాజీవ్, జైశంకర్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. భక్తులు అధికంగా హాజరుకాగా శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆదివారం ఉదయం 9.30నుంచి11 గంటల వరకు చిన్మయ మిషన్‌కు చెందిన బ్రహ్మచారి హరీష్ చైతన్య ద్వారా ఆధ్యాత్మిక శిక్షణ తరగతులు జరుగుతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

శ్రీచక్ర మోటార్స్‌లో చోరీ

ఒంగోలు క్రైం,ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): త్రోవగుంట సమీపంలో గల శ్రీచక్ర మోటార్స్ (హోండాయ్) షోరూంలో చోరీ జరిగింది. శనివారం తెల్లవారుజామున షోరూం షట్టర్ పగులగొట్టి లోపలకు చొరబడిన దుండగులు లాకర్‌ను పెకలించి రూ.1.62 లక్షలు అపహరించారు. అయితే సీసీపుటేజీ ఆధారంగా దొంగను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. ఈమేరకు తాలుకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్, బైక్ ఢీకొని ఒకరికి గాయాలు



గాయపడిన మార్తబాబు

నాగులుప్పలపాడు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ముందు వెళుతున్న ట్రాక్టర్‌ను బైక్ ఢీకొనడంతో ఒకరు గాయపడిన సంఘటన చదలవాడ వద్ద గల జాతీయ రహదారిపై శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. ఒంగోలుకు చెందిన పాతూరి మార్తబాబు చీరాల వైపు వెళుతున్న క్రమంలో ముందు వెళుతున్న ఇసుక ట్రాక్టర్ ఒక్కసారిగా ఎడమ వైపుకు తిరగడంతో బైకు అదుపు తప్పి ఢీకొంది. దాంతో మార్తాబాబు గాయడంతో చికిత్స నిమిత్తం 108వాహనంలో ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు.

జీజీహెచ్‌లో తొలిసారిగా హిస్టీరోస్కోపీ పరీక్షలు

ఒంగోలు కార్పొరేషన్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో మొదటిసారిగా హిస్టీరోస్కోపీ పరీక్షలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు శనివారం తెలిపారు. ఇప్పటి వరకు పెద్దపెద్ద నగరాలలో మాత్రమే ఈ విధానం అందుబాటులో ఉండగా, తొలిసారిగా జీజీహెచ్‌లో గైనిక్ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ సంధ్యారాణి నేతృత్వంలో నిర్వహించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ పరీక్షలు ద్వారా మహిళలకు వరం లాంటిదన్నారు. గర్భాశయంలో ఉండే అవరోధాలు గుర్తించడం జరుగుతుందని, జిల్లాలోని మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రేపటి నుంచి పొగాకు బ్యారన్‌ల రిజిస్ట్రేషన్లు

ఒంగోలు(రూరల్), ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): ఒంగోలు పొగాకు వేలంకేంద్రం-2లో ఈనెల 18వ తేదీ నుంచి పొగాకు బ్యారన్‌లకు రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు వేలం నిర్వహణాధికారి జె.తులసి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యారన్‌ల రిజిస్ట్రేషన్లు మూడు సంవత్సరాలకు ఒకసారి చేస్తారన్నారు. కౌలురైతులు బ్యారన్లు లీజుకు పొందాలంటే యజమాని నుంచి బ్యాంక్‌లో ఎలాంటి బాకీ లేనట్లుగా నో డ్యూస్ సర్టిఫికెట్ తీసుకు రావాలన్నారు. పొగాకు పంట ఉత్పత్తి అనేది బోర్డు నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. నారుమళ్లు కూడా బోర్డు అనుమతితో మాత్రమే సాగు చేయాలన్నారు. అనుమతులు లేకుండా అదనపు పొగాకు సాగు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సింగరాయకొండకు తరలిన తెలుగు తమ్ముళ్లు



ప్రమాణ స్వీకారోత్సవానికి ర్యాలీగా బయల్దేరిన చైర్మన్ తిరుపతమ్మ

పొన్నలూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : కొండపి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన కర్ణ తిరుపతమ్మ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనేందుకు మండలంలోని టీడీపీ కార్యకర్తలు, నాయకులు శనివారం భారీ సంఖ్యలో సింగరాయకొండకు తరలివెళ్లారు. తిరుపతమ్మ, కోటిరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో వందకుపైగా వాహనాల్లో ర్యాలీగా బయల్దేరారు. టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు మండవ ప్రసాద్, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, నాయకులు గుమ్మళ్ల వెంకట్రావు, మండవ మురళీమోహన్, ఉన్నం శ్రీనివాసరావు, పల్లపోతు రమేష్‌బాబు, అనుమోలు రాజారమేష్, నన్నమూరి నరసింహ, కాటూరి మాధవరావు, వెలగపూడి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకట్రావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మయ్య, దాసరి కొండలరావు, సురేంద్ర, కంటు గోపి, పాతూరి కోటయ్య మండలంలో అన్ని గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

వచ్చే నెలలో జేవీవీ రాష్ట్ర మహాసభలు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): విజయనగరంలో వచ్చే నెల 13,14వ తేదీల్లో జరగనున్న జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జేవీవీ నాయకుడు ఏవీ.పుల్లారావు కోరారు. ఒంగోలులోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఈ మహాసభల పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు యు.వెంకట్రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పుల్లారావు మాట్లాడుతూ 38 ఏళ్ల క్రితం ఏర్పడిన జేవీవీ రెండు తెలుగు రాష్ట్రాల్లో శాస్త్రీయ సమాజం ఏర్పాటు లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఉపాధ్యాయులు, విద్యావంతులు, యువకులు సభ్యులుగా చేరాలని కోరారు. రాష్ట్ర కమిటీ సభ్యులు సీహెచ్.జయప్రకాష్, యు.భాస్కర్ మాట్లాడుతూ మూఢనమ్మకాల నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, అందరికి మెరుగైన విద్య, నాణ్యమైన వైద్యం వంటి కీలకమైన అంశాల సాధన కోసం జేవీవీ కృషి చేస్తుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని, సైన్స్‌పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు, సృజనాత్మకతను వెలికితీసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు నల్లూరి వెంకటేశ్వరరావు, బి.దేవప్రసాద్, ఎ.విశ్వరూపం, ఎస్‌వీ.రంగారెడ్డి, వెంకటేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో తప్పిపోయిన బాలుడు

- గంట వ్యవధిలోనే గుర్తింపు
- తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు

ఒంగోలు క్రైం, ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): తప్పిపోయిన ఐదేళ్ళ బాలుడిని గంటలోపే తల్లిదండ్రుల చెంతకు చేర్చారు పోలీసులు. ఈ సంఘటన శనివారం ఒంగోలులోని ఆర్టీసీ బస్టాండ్‌లో జరిగింది. వివరాల్లోకి వెళితే.. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్దకు స్థానిక విజయనగర్‌కాలనీకి చెందిన కుటుంబసభ్యులు వచ్చారు. అదే సమయంలో అన్నంపల్లి గురవయ్య తన ఐదేళ్ళ కుమారుడు తేజేష్‌ను పట్టుకుని ఉన్నారు. అయితే బాలుడు తండ్రి చేయి వదలి ఎటో వెళ్లిపోయాడు. దీంతో ఆందోళనకు గురైన గురవయ్య వెంటనే 112 నంబరుకు ఫోన్ చేశారు. వెంటనే స్పందించిన తాలుకా సీఐ విజయకృష్ణ, ట్రాఫిక్ ఎస్‌ఐ మాల్యాద్రి రంగంలోకి దిగారు. ఆర్టీసి డిపోలోని సీసీపుటేజీని పరిశీలించారు. దీంతో పోలీసులు బాలుడి కోసం వెతుకుతూ లక్కీమాల్ వద్ద ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అతడిని తీసుకుని తల్లిదండ్రులకు అప్పగించారు. గంట వ్యవధిలోనే బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులను ఎస్పీ ఏఆర్.దామోదర్ అభినందించారు.

ఉచిత ప్రయాణంతో ఊరూరా సందడి

- సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్న మహిళలు
- 58 బస్సుల్లో ఉచిత ప్రయాణం

గిద్దలూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ప్రజాప్రభుత్వం సూపర్‌సిక్స్ పథకాలలో భాగంగా అమలు చేసిన స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం అద్భుతంగా ఉందని మహిళలు ఊరూరా సందడి చేస్తున్నారు. ఆగస్టు 15వ తేదీ సాయంత్రం నుంచి ఈ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేశారు. రెండో రోజు శనివారం మహిళలు ఆర్టీసీ బస్సుల్లో దర్జాగా కూర్చుని ఉచితంగా ప్రయాణం చేస్తూ కనిపించారు. గిద్దలూరు ఆర్టీసీ డిపో పరిధిలో గిద్దలూరు, రాచర్ల, కొమరోలు, బేస్తవారపేట, కంభం, అర్ధవీడు మండలాల్లోని దాదాపు అన్ని గ్రామాలకు బస్సు సర్వీసులను నడుపుతున్నారు. వాటితోపాటు నంద్యాల, మైదుకూరు, ఒంగోలు, మార్కాపురం తదితర పట్టణాలకు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులను నడుపుతున్నారు. డిపో పరిధిలో మొత్తం 69 బస్సులు ఉండగా ఇందులో 43 పల్లెవెలుగు, 15 ఎక్స్‌ప్రెస్‌లు కలిపి మొత్తం 58 సర్వీసులలో మహిళలను ఉచిత ప్రయాణానికి అనుమతించారు. కేవలం సెమిలగ్జరీ, అల్ట్రాడీలక్స్, హైటెక్ బస్సు సర్వీసులు విజయవాడ, చెన్నై, హైదరాబాద్‌కు నడుపుతుండగా ఈ 11 సర్వీసులు మినహా మిగతా 58 బస్సు సర్వీసులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తూ సంతోషంగా కనిపించారు. ఒంగోలు, తిరుపతి లాంటి ప్రధాన రూట్లలో కూడా ఉచిత బస్సు సర్వీసు మహిళలకు నేరుగా వెళ్లే వెసలుబాటు కలిగింది. శనివారం తిరుపతికి, నెమలిగుండ్ల రంగనాయకస్వామికి భక్తులు పెద్ద ఎత్తున వెళతారు. మహిళ భక్తులు ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఉచితంగా ఎలాంటి చార్జీలు లేకుండా ఆయా దేవస్థానాలకు వెళ్లి దర్శించుకుని తిరిగి రావడం కనిపించింది.

గుర్తింపు కార్డు చూపించాలి



ప్రభుత్వం మంజూరు చేసిన ఆధార్, పాన్, రేషన్‌కార్డు, ఓటరుకార్డు తదితర ఏదైనా ఒక గుర్తింపు కార్డును కండక్టర్‌కు చూపించి ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ సర్వీసులలో బాలికలు, మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. తొలి 3 రోజులు ఐడీలున్నా లేకపోయినా ఉచిత ప్రయాణానికి అనుమతి ఇస్తున్నాం. గిద్దలూరు డిపో పరిధిలో విజయవాడ, హైదరాబాద్, చెన్నై సర్వీసులు మినహా మిగతా 58 సర్వీసులలో ఉచిత ప్రయాణం చేయవచ్చు.

- షేక్ మౌనిక, ఇన్‌చార్జి డిపో మేనేజర్



ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళలు

మహిళల్లో ఆనందోత్సాహం



గురిజేపల్లికి చెందిన వసంతలక్ష్మి

త్రిపురాంతకం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : మహిళల్లో ఆనందోత్సాహాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగా అమల్లోకి తెచ్చిన ఉచిత బస్సు ప్రయాణ పథకంతో (స్త్రీ శక్తి) ఎంతో ఉపయోగకరంగా ఉందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎర్రగొండపాలెం బస్టాండ్‌లో పలువురు ప్రయాణికులు ఈ సందర్భంగా వారి ఆనందాన్ని అనుభూతిని చెప్పుకున్నారు. గురిజేపల్లికి చెందిన యువతి వసంతలక్ష్మి తొలిసారి తాను రూపాయి కూడా చెల్లించకుండా బస్సులో ప్రయాణించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని చెప్పారు. ప్రభుత్వం కల్పించిన ఈ సౌకర్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు మార్కాపురం నుంచి మాచర్ల వెళుతున్న చంద్రకళ కూడా ఉచిత ప్రయాణం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తనచేతిలోని టికెట్‌ను చూపించారు. ఇలా మహిళలంతా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మహిళలకు ఆర్థిక చేయూత నిస్తున్నాయని, ముఖ్యమంత్రికి మా కృతజ్ఞతలని తెలిపారు. మొత్తానికి మొదటిరోజు బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగిందని ఆర్టీసీ సిబ్బంది తెలిపారు.



మార్కాపురం నుంచి మాచర్ల వెళుతున్న చంద్రకళ

సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు



వ్యక్తిగత పనిపై కొమరోలు నుంచి గిద్దలూరుకు వెళ్లేందుకు బస్సు ఎక్కాను. రూ.30 చార్జీకి బదులు ఉచిత టికెట్ కండక్టర్ ఇచ్చారు. చాలా ఆనందంగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు.

- జ్యోతి, కొమరోలు

సంతోషంగా ఉంది



ఆర్టీసీ బస్సులలో చార్జీ లేకుండా ఉచితంగా ప్రయాణించడం చాలా సంతోషంగా ఉంది. నమ్మలేకుండా ఉన్నాను. ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు

- పార్వతి, గిద్దలూరు

డబ్బు ఆదా



ఉచిత బస్సు ప్రయాణం వలన డబ్బులు ఆదా అవుతాయి. ఈ డబ్బును దాచుకుని తమ కుటుంబ అవసరాల కోసం వాడుకుంటే బాగుంటుంది. ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, ఇప్పుడు ఉచిత ప్రయాణం లాంటి పథకాలు మహిళలకు ఎంతో ప్రయోజనంగా ఉన్నాయి. సీఎం సార్‌కు కృతజ్ఞతలు.

- మెర్సీ, రాచర్ల ఫారం

సంతోషాన్నిచ్చింది



పేద మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంతో ఆర్థిక కష్టాలు తీరినట్టే. అవకాశం కల్పించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు.

- ఒంటేరు సీతమ్మ, మర్రివేముల

స్త్రీ శక్తితో చేయూత



ఉచిత బస్సుప్రయాణం పేద మహిళలకు ఆర్థిక చేయూత. మా గ్రామం నుంచి వైపాలెంకు రాను పోను టికెట్ రూ.100 ఖర్చవుతుంది. ఉచిత బస్సు ప్రయాణంతో డబ్బులు ఆదా అవుతాయి. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు.

- అన్నంగి నాగేంద్రమ్మ, మర్రివేముల



పొదిలి వెళ్లేందుకు బస్సు ఎక్కుతున్న మహిళలు

ఉచిత ప్రయాణంలో మహిళా చైతన్యం

- 70 శాతంపైగానే మహిళా ప్రయాణికులు
- మార్కాపురంలో బస్సుల్లో 13 వేల మంది ప్రయాణం

మార్కాపురం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించారు. స్త్రీ శక్తి పథకం పేరున ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని మహిళలు పెద్దఎత్తున ఉపయోగించుకుంటున్నారు. ఆర్టీసీ ఆక్యుపెన్సీలో 70 శాతానికి పైగానే మహిళా ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును కీర్తిస్తున్నారు. ఒక్క మార్కాపురం డిపో నుంచే శనివారం 13 వేల మంది పైచిలుకు మహిళలు బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారు. శుక్రవారం 485 మంది ప్రయాణం సాగించారు. మార్కాపురం డిపో ఉన్న 106 బస్సుల్లో రోజుకు 25 వేల మంది ప్రయాణికులు పలు రూట్లలో గమ్యస్థానాలకు రాకపోకలు సాగిస్తుంటారు. మహిళలకు కేవలం పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనే ప్రయాణానికి ప్రభుత్వం అనుమతించింది. అయినా ఉన్న కొద్దిపాటి బస్సుల్లో కూడా మహిళా ప్రయాణికులే సుమారు 70 శాతం పైగా ప్రయాణించారు. ముఖ్యంగా శుభకార్యాలు ఎక్కువగా ఉండడంతో మహిళలు ఎక్కువ సంఖ్యలో ప్రయాణిస్తున్నారు.

జడ్పీ విద్యార్థినికి ద్వితీయ బహుమతి



మార్కాపురం వన్‌టౌన్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : మార్కాపురంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న షేక్ ఫర్హాన జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి పొందింది. ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం కనీసం అవగాహన అనే అంశంపై ఒంగోలులో నిర్వహించిన జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలలో ఫర్హాన ద్వితీయ స్థానం పొంది రూ.5వేల నగదు బహుమతి అందుకుంది. ఒంగోలులో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో ఫర్హానాను ప్రశంసా పత్రం, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

నేడు కరెంట్ సరఫరా నిలిపివేత

కొమరోలు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : కొమరోలులోని 3311కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఫీడర్ స్విచ్ మరమ్మతుల కారణంగా ఆదివారం కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాసరావు తతెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదని తెలిపారు.

కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

గిద్దలూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : కనీస వేతన చట్టాన్ని ప్రభుత్వం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జీవీ కొండారెడ్డి కోరారు. యూటీఎఫ్ కార్యాలయంలో సీఐటీయూ 8వ మండల స్థాయి మహాసభ జరిగింది. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఉద్యోగులకు, కార్మికులు, స్కీం వర్కర్లకు ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘ జిల్లా కార్యదర్శి టి.ఆవులయ్య, నాయకులు నరసింహులు, సాయిలక్ష్మి, నూర్జహాన్, వివిధ సంఘాల ప్రతినిధులు చంటయ్య, పార్వతి, శ్రీను, పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ యువజన విభాగంలో గాయం



తర్లుపాడు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ యువజన విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పోతలపాడు గ్రామానికి చెందిన గాయం శ్రీనివాసులరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చాయని శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గాయం శ్రీనివాసులరెడ్డికి పలువురు నాయకులు అభినందనలు తెలిపారు.

అనారోగ్యంతో విద్యార్థిని మృతి



కరుణ

రాచర్ల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : రాచర్ల గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కొరారి కరుణ అనే విద్యార్థిని అనారోగ్యానికి గురై శనివారం మధ్యాహ్నం కంభం ప్రభుత్వ వైద్యశాలలో మృతి చెందింది. బాలిక జ్వరంతో అనారోగ్యానికి గురికావడంతో పాఠశాల సిబ్బంది వైద్య సేవలు అందిస్తున్నారు. బాలిక అనారోగ్యానికి గురైందని 13వ తేదీన పాఠశాల సిబ్బంది తల్లి మనోరమకి సమాచారం అందించడంతో ఆమె, పాప అమ్మమ్మ జానకమ్మ వచ్చి 14వ తేదీ బాలికను తమతో తీసుకెళ్లారు. ఇంటికి వెళ్లిన అనంతరం కుటుంబ సభ్యులు పాపను కంభం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్లి పరీక్షలు చేయించగా పాపకు యూరిన్ బ్లడ్ ఇన్ఫెక్షన్ అని వైద్యులు చెప్పి చికిత్సను అందిస్తుండగానే పాప మృతి చెందినట్లు సమాచారం.

పశువులకు బీమా.. పాడి రైతుకు ధీమా

కంభం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పంటలు పండించే రైతులను విపత్కర పరిస్థితులలో ఎలా ఆదుకుంటుందో అలాగే పశు సంవర్ధక శాఖ ద్వారా అమలు చేస్తున్న పశువుల బీమా పథకం పాడి రైతులను అవసరమైన సమయంలో ఆదుకుంటుంది. ఇటీవల జిల్లాలోని వివిధ ప్రాంతాలలో అంతుపట్టని వ్యాధులు, విద్యుదాఘాతాలు, చెరువులు, కొండలు, క్రూరజంతువుల భారినపడి మరణిస్తున్న సంఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. తమకు ఆసరాగా ఉంటున్న పాడిపశువుల మృతితో పోషకులు జీవనోపాధి కోల్పోతున్నారు. మరో పాడి గేదె కొనుగోలుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఆయా సమస్యలకు బీమా పథకంతో చేరడం ఒక్కటే పరిష్కార మార్గమని అర్ధవీడు పశువైద్యాధికారి శివారెడ్డి సూచించారు. 80 శాతం రాయితీపై గేదెలు, ఆవులకు పథకం అమలు చేస్తారు. ఎస్సీ, ఎస్టీ, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఇది వర్తిస్తుంది. ఒక కుటుంబానికి గరిష్ఠంగా 10 పశువుల వరకు పశు బీమా వర్తిస్తుంది. ఒక్కసారి బీమా చెల్లిస్తే మూడేళ్ల పాటు అమలులో ఉంటుంది. పశువులకు చెవిపోగు వేయించి బీమా నమోదు చేసుకోవాలి. వివరాలకు రైతు సేవా కేంద్రం లేదా పశువైద్యశాలలో సంప్రదించాలని తెలిపారు.

పశువుల	ప్రీమియం	ప్రభుత్వ రాయితీ	రైతు వాటా
15,000	960	816	149
30,000	1,920	1,632	298
35,000	2,240	1,632	630
40,000	2,560	1,632	961



పాడిగేదెలు



కల్యాణ అలంకరణలో స్వామి అమ్మవార్లు

వైభవంగా చెన్నుని శాంతి కల్యాణం

మార్కాపురం వన్‌టౌన్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : మార్కాపురంలో వెలసియున్న శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో స్వామికి శాంతి కల్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు చెన్నకేశవస్వామి మూల విరాట్‌కు సుప్రభాత సేవ, అభిషేకాలు, అలంకరణ, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ మధ్యరంగ మండపంలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి కల్యాణ ఘట్టాలు నిర్వహించారు. రాయలసీమ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామికి మొక్కులు తీర్చుకున్నారు. ఈవో గోలమారి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు పర్యవేక్షించారు.

19న ఉచిత మెడికల్ క్యాంప్

ఎర్రగొండపాలెం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలో విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులకు ఈనెల 19వ తేదీన ఎర్రగొండపాలెంలో ఉచిత మెడికల్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు ఎంఈవో పీ ఆంజనేయులు తెలిపారు. 6 నుంచి 17 సంవత్సరాలలోపు వయస్సు విద్యార్థులు అర్హులన్నారు. ఎర్రగొండపాలెం పాఠశాలలో జరిగే ఉచిత శిబిరంలో వైద్యులు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, వైకల్యాన్ని గుర్తిస్తారన్నారు. అలాంటి వారిని ఉపకరణాలకు ఎంపిక చేస్తారని తెలిపారు. వినికిడి యంత్రం, వీల్‌చైర్, సీపీచైర్, ఐడీ టీఎల్ఎం కిట్ పంపిణీ చేస్తారని తెలిపారు. విద్యార్థులు 3 పాస్‌పోర్టుసైజు ఫొటోలు, సదరమ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, యూడీ ఐడీ కార్డును వెంట తీసుకురావాలని సూచించారు. వివరాలకు 9573434486, 9573813407 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

వాజపేయికి నివాళి



వాజపేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

మార్కాపురం వన్‌టౌన్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : దేశ అభివృద్ధికి తోడ్పడిన దార్శనీకుడు అటల్ బీహారీ వాజపేయి అని బీజేపీ రాష్ట్ర నాయకులు శిరసనగండ్ల శ్రీనివాసులు అన్నారు. బీజేపీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని వాజపేయి వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పీవీ కృష్ణారావు, సుబ్బారావు, రామకృష్ణ, వెంకటేశ్వరరెడ్డి, రాజు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

గిద్దలూరు టౌన్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా వ్యాధులు ప్రబలకుండా ఉండే అవకాశం ఉంటుందని అర్బన్ సీఐ కె.సురేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని పోలీసుస్టేషన్, కూరగాయల మార్కెట్ ఆవరణలో పోలీసులు చీపుర్లు పట్టి రోడ్లను శుభ్రం చేశారు. అనంతరం బ్లీచింగ్ చల్లారు. సీఐ సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ రోడ్లపై వేయకుండా మున్సిపల్ సిబ్బంది ఏర్పాటు చేసిన చెత్తరిక్షాలలో వేయాలని అన్నారు.



పోలీసుస్టేషన్‌లో చెత్తను శుభ్రం చేస్తున్న సీఐ సురేష్

భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : కృష్ణాష్టమి వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. పట్టణంలోని వేణుగోపాలస్వామి దేవస్థానంలో తెల్లవారుజాము నుంచే స్వామి వారికి సుప్రభాత సేవ, అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని వేదపండితులు నిర్వహించగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. సాయంత్రం ఉట్టి మహోత్సవం, గ్రామోత్సవం వేడుకగా నిర్వహించగా కోలాట ప్రదర్శన ఆకర్షించాయి. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అలాగే నరవ గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాచర్ల : మండలంలోని గంగంపల్లి గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మహిళలు ప్రత్యేక పూజలు, అభిషేకాలతో భక్తిని చాటుకున్నారు. న్యాయం, నీతి, ధర్మ మార్గాల్లో ముందుకు సాగాలని సందేశం ఇచ్చారు.

కంభం : కంభం, అర్ధవీడు మండలాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పలు పాఠశాలల్లో చిన్నారులు గోపీకృష్ణుల వేషధారణలో అలరించారు. వాసవీ విద్యానికేతన్ పాఠశాలల్లో విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలో ఉట్టికొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల కోలాట నృత్యం ఆకర్షణగా నిలిచింది.

తురిమెళ్లలో త్రైతసిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో కృష్ణ భగవానుని ఉత్సవ విగ్రహ ఊరేగింపు కనుల పండువగా జరిగింది. భగవద్గీత శ్లోక ఉచ్ఛరణలతో భక్తులు పరవశించి ఊరేగింపులో పాల్గొన్నారు.

పొదిలి : పట్టణంలోని దర్శి రోడ్డులో గల గో సంరక్షణ గోశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మహిళలు గోవులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం డీఎస్పీ, సీఐ, ఎస్ఐలను కమిటీ సభ్యులు శాలువతో సత్కరించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

తర్లుపాడు : రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అమ్మవార్లకు ఆలయ ప్రధాన అర్చకులు కారంపూడి వెంకట రమణాచార్యుల ఆధ్వర్యంలో పంచామృతాభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అనువంశక ధర్మకర్త జవ్వాజి విజయ్‌భాస్కర్ రావు భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం : కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. సోమేపల్లి గ్రామంలోని రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రధానార్చకులు సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదాన్ని ఆలయ నిర్వాహకులు పంపిణీ చేశారు.

పెద్దదోర్నాల : లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో అమల నిమ్మైదాస్ ఆధ్వర్యంలో, సాయిబాబా మందిరంలో ఆలయ కమిటీ అధ్యక్షతన కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా చిన్నారులు పలువురు కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని వైభోపేతంగా నిర్వహించారు.ఈ వేడుకలకు భక్తులు ప్రధానంగా మహిళలు పెద్ద ఎత్తున హాజరై తిలకించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో శివ కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



వేణుగోపాలస్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

ప్రారంభించకుండానే షాదీఖానా శిథిలం

పెద్ద దోర్నాల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : ముస్లిం మైనార్టీ పేదల ప్రయోజనార్థం నిర్మించిన షాదీఖానా నిర్మాణం ప్రారంభించకుండానే శిథిలావస్థకు చేరుకుంది. దీంతో లక్షల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం అవడంతో పాటు ప్రభుత్వ లక్ష్యం నెరవేరలేదు. దోర్నాలలో ముస్లిం మైనార్టీల సంఖ్య రోజు రోజుకు పెరుగుతూనే ఉంది.పట్టణంలో ముస్లిం మైనర్టీలు సుమారు 1500 ఓటర్లు ఉన్నారు. 90శాతం మంది నిరుపేదలు. అధిక శాతం మంది తోపుడు బండ్లపై చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారికి వివాహ శుభ కార్యక్రమాల వంటి క్రతువుల కోసం అప్పటి టీడీపీ ప్రభుత్వం హయాంలో 1997లో సుమారు ఎకరం స్థలంలో లక్షల రూపాయలు వెచ్చించి షాదీఖానా నిర్మాణం చేసింది. బోరుబావి కూడా ఏర్పాటు జరిగింది. అయితే రాజకీయ కారణాల నేపథ్యంలో ఒక వర్గం విభేదించింది. దీంతో ప్రారంభానికి నోచుకోలేదు.అంతే ఇప్పటికీ పట్టించుకోక పోవడంతో షాదిఖానా పూర్తిగా మొండిగోడలతో దర్శనమిస్తోంది. విలువైన రేకులు, నేల పరిచిన రాతి బండలు, కిటికీలు, ఇనుప వస్తువులు మొత్తం దోపిడికి గురయ్యాయి. ఆ గోడల మధ్య అసాంఘిక చర్యలకు ఆవాసంగా మారింది. ప్రస్తుతం అక్కడ స్థలం సెంటు రూ.10లక్షలు పలుకుతోంది. ఇంత విలువైన స్థలంలో మొండి గోడలతో వెక్కిరిస్తోంది. టీడీపీలో ఇప్పుడు నాయకులకు కొదువ లేదు. కానీ పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం స్పందించి పునర్‌నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ముస్లింలు కోరుతున్నారు.



శిథిలావస్థకు చేరిన షాదీఖానా

పోస్టర్ ఆవిష్కరణ

గిద్దలూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీ 2003 ఉద్యోగులకు మెమో నెంబరు 57 అమలు చేయాలని కోరుతూ ఈనెల 25వ తేదీన విజయవాడలో నిర్వహించే మహా ధర్నా పోస్టర్‌ను టీచర్స్ ఫోరం సభ్యులు ఆవిష్కరించారు. మెమో నెంబరు 57ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో డీఎస్సీ 2003 టీచర్ ఫోరం జిల్లా కన్వీనర్ జక్కా సుధాకర్, స్థానిక ఫోరం సభ్యులు, ఏపీటీఎఫ్, యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సభ్యులు

హామీలు నెరవేర్చిన ఘనత చంద్రబాబుదే!

ముండ్లమూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): హామీలను అమలుచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు మట్టా సుబ్బారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మారెళ్ళలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి పాటుపడుతున్నది కూటమి ప్రభుత్వమేనని అన్నారు. కార్యక్రమంలో పూరిమెట్ల యల్లయ్య, గార్లపాటి కృష్ణ, బుర్రి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ వైస్‌చైర్మన్‌ను సన్మానించిన టీడీపీ నేతలు

పామూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కనిగిరి వ్యవసాయ మార్కెట్ వైస్‌చైర్మన్‌గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన పాలపర్తి వెంకటేశ్వర్లును టీడీపీ నాయకులు సన్మానించారు. శనివారం పామూరులోని టీడీపీ కార్యాలయంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, సయ్యద్ అమీర్‌బాబు, అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి, ఉప్పలపాటి హరిబాబు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో ఎస్.సాంబయ్య, వై.రహీముల్లా, తదితరులు ఉన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

పామూరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): కంది, మినుము, మిరప పంటలలో మేలేన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని ఏవో టి.అబ్రహాంలింకన్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని తూర్పుకట్టకిందపల్లిలో రైతులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో వీఏఏ ఆర్. యామిని, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మహాసభలను జయప్రదం చేయాలి

సీఎస్‌పురం(పామూరు), ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులో ఈనెల 20 నుంచి 25 వరకు జరగనున్న సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆపార్టీ మండల కార్యదర్శి పెద్దమస్తాన్ పిలుపునిచ్చారు. శనివారం సీఎస్‌పురం బస్టాండ్ సెంటర్‌లో మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జి.నరసింహులు, ఎస్‌కే మౌలాలి, బి.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్‌ఫ్రిజ్ బహూకరణ

సీఎస్‌పురం(పామూరు), ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): సీఎస్‌పురం మండలంలోని డీజీపేట పాఠశాల, గ్రామ సచివాలయానికి తులబందుల చిన్న గురవయ్య కుమారులు సురేంద్ర, రవీంద్రలు రూ.50 వేలు విలువ కలిగిన రెండు కూలింగ్ వాటర్ ఫ్రిజ్‌లను శనివారం అందజేశారు. కార్యక్రమంలో పావలి తిరుపతయ్య, గోదాసు జయరాములు తదితరులు పాల్గొన్నారు.

చెట్టును ఢీకొట్టిన లారీ

ముండ్లమూరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద ఉల్లగల్లు వద్ద అద్దంకి - దర్శి ప్రధాన రహదారిపై ఓలారీ చెట్టును ఢీకొట్టింది. ఈప్రమాదంలో డ్రైవర్ సురక్షితంగా భయటపడ్డారు. శనివారం సాయంత్రం ఓడ్రైవర్ మద్యం మత్తులో లారీని నడుపుకుంటూ పొలాల వైపు మళ్ళించటంతో రహదారి పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. అద్దంకి నుంచి దర్శి వైపు వెళ్తున్న లారీ పెద ఉల్లగల్లు దగ్గరకు వచ్చేసరికి ఒక్కసారిగా డ్రైవర్ రోడ్డు మార్జిన్ దిగి పొలాల వైపు వెళ్ళటంతో రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొంది. ఈప్రమాదంలో డ్రైవర్‌కు పెద్ద ప్రమాదం తప్పింది.

ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

సీఎస్‌పురం(పామూరు), ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కంభంపాడు శ్రీఅభయాంజనేయస్వామి దేవస్థానంలో శనివారం టీడీపీ నాయకుడు యారవ శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనిగిరి ఏఎంసీ చైర్‌పర్సన్‌గా తన సతీమణి రమాదేవి ఎమ్మెల్యే ఉగ్ర ఆశీస్సులతో శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా స్వామికి మొక్కులు చెల్లించినట్లు శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో అబ్బూరి శేషయ్య, జి.నారాయణ, బి.నారాయణ , రసూల్, వి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

25న మహాధర్నా

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం తొలగించి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న విజయవాడలో డీఎస్సీ-2003 టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో మహాధర్నా జరుగుతుందని ఏపీఎన్‌జీవో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కూచిపూడి శరత్‌బాబు, ఆర్‌సీహెచ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఒంగోలులోని ఎన్‌జీవో భవన్‌లో శనివారం మహాధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు.

2004 సెప్టెంబరు 1వతేదీ కంటే ముందు నోటిఫికేషన్లు వచ్చిన తర్వాత ఉద్యోగాల్లో చేరినవారు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంలో ఉండటం బాధాకర మన్నారు. ఈ స్కీం వచ్చే నాటికి నోటిఫికేషన్‌లో ఉద్యోగాలు పొందిన వారికి పాత పెన్షన్ విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి


పులిపాడులో రైతు రథం ర్యాలీని ట్రాక్టర్ నడిపి ప్రారంభిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

ముండ్లమూరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. శనివారం రైతు రథం విజయోత్సవ ర్యాలీని మండలంలోని పులిపాడు శివాలయం వద్ద ప్రారంభించారు. స్వయంగా డాక్టర్ లక్ష్మి ట్రాక్టర్ నడుపుకుంటూ ర్యాలీని ముందుకు సాగించారు. ఈర్యాలీ దర్శి వరకు సాగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ హామీలు నిలబెట్టుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్నారు. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్నారన్నారు. ఐదు మండలాల నుంచి వచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆమె వెంట భారీ ర్యాలీగా ముందుకు సాగారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, నారపుశెట్టి పాపారావు, దారం నాగవేణి సుబ్బారావు, నారపుశెట్టి పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ల ర్యాలీ సక్సెస్

దర్శి, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): అన్నదాత సుఖీభవ పథకం రైతులకు అందించిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా నిర్వహించిన రైతుల ట్రాక్టర్ల ర్యాలీ సూపర్ సక్సెస్ అయింది. దర్శి మండలం, తూర్పువీరాయపాలెం గ్రామంలో ఈనెల 2న సీఎం చంద్రబాబు అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించి రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేసిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ర్యాలీ, రైతు పండుగ సదస్సు శనివారం నిర్వహించారు. ముండ్లమూరు మండలం పులిపాడు నుంచి ట్రాక్టర్లతో ర్యాలీ ప్రారంభించారు. నియోజకవర్గం నలుమూలల నుండి సుమారు 300 ట్రాక్టర్లతో రైతులు ర్యాలీలో పాల్గొన్నారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులు స్వయంగా ట్రాక్టర్ నడిపారు. మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్‌చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పులిపాడు నుంచి దర్శి బస్టాండ్‌కు ర్యాలీ చేరుకొన్న అనంతరం గడియార స్తంభం సెంటర్‌లో ఎన్టీఆర్, దివంగత మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఎడ్లబండి ఎక్కి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులు తోలారు.

అనంతరం స్థానిక మార్కెట్ యార్డులో రైతుపండుగ సభ నిర్వహించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాల అమలు చేయటాన్ని వివరించారు. ట్రాక్టర్ల ర్యాలీ, రైతుపండుగ సభ సూపర్ సక్సెస్ కావటంతో నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.

సీఎం సహాయనిధితో పేదలకు భరోసా

- ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి


సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో భరోసాగా నిలుస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో శనివారం సీఎం సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. 46 మందికి రూ.67.65లక్షల చెక్కులను అందజేశారు.

అలాగే, అమరావతి గ్రౌండ్స్‌లో జనని చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి శనివారం మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో పెద్ద ఎత్తున వృద్ధులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వృద్ధులను ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర పరామర్శించి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. శంకర కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శ్రద్ధ, డాక్టర్ శివాని కంటి పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో 305 మంది పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 130 మందికి ఆపరేషన్‌లు అవసరమని నిర్ధారించారు. వీరిని ఈనెల 20న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఏర్పాటుచేసిన ప్రత్యేక వాహనాల్లో శంకర కంటి ఆసుపత్రి తరలించనున్నారు. కార్యక్రమంలో తెలుగు మహిళలు కరణం అరుణ, దొరసాని, మాజీ కౌన్సిలర్, ఏఎంసీ డైరెక్టర్ షేక్ వాజిదాబేగం, ధనలక్ష్మి, పార్వతమ్మ, నారాయణమ్మ, నాయకులు జంషీర్, నజిముద్దీన్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వేధిస్తున్న పశువైద్యుల కొరత

- ఇన్‌చార్జ్‌లతో నడుస్తున్న కేంద్రాలు
- ఇబ్బందులు పడుతున్న పశుపోషకులు


సిబ్బంది లేక మూతబడిన ఆర్‌సీపల్లి పశువైద్యశాల

పామూరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): పశువైద్య కేంద్రాలను డాక్టర్ కొరత వేధిస్తుంది. గ్రామాల్లో వ్యవసాయం తర్వాత పాడిపైనే ఆధారపడి జీవిస్తుంటారు. పశువులకు అనారోగ్యం ఏర్పడినప్పుడు చికిత్స కోసం పడరాని పాట్లు పడుతున్నారు. తీరా ఆస్పత్రికి వెళితే డాక్టర్లు లేకపోవడంతో విలువైన జీవాలను కోల్పోవలసి వస్తుందని పశుపోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కనిగిరి నియోజకవర్గంలో 12 పశువైద్యశాలలు ఉన్నాయి. వీటిల్లో కేవలం నలుగురు డాక్టర్లు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయా కేంద్రాల్లో డాక్టర్లతో పాటు సిబ్బంది పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వం గ్రామ సచివాలయాల వ్యవస్థను తీసుకొచ్చి ఏహెచ్ పోస్టులను మాత్రమే భర్తీ చేసింది. ప్రధానమైన డాక్టర్లు, వెటర్నరి అసిస్టెంట్, అటెండర్ పోస్టులను భర్తీ చేయలేదు. సీఎస్‌పురం, హెచ్‌ఎంపాడు, కనిగిరి మండల కేంద్రాల్లో పశువైద్యశాలలు ఉన్నాయి. సీఎస్‌పురంలో ఏడీ పోస్టుతో పాటు వెటర్నరీ అసిస్టెంట్, అటెండరు పోస్టులు ఉన్నాయి. దీనిపరిధిలోని పామూరు, రేగిచెట్లపల్లి, సీఎస్‌పురం మండలంలోని డీజీపేట, అంబవరం పశువైద్యశాలలు ఉన్నాయి. పామూరు పశువైద్యశాలలో డాక్టర్‌తో పాటు అటెండర్ ఉన్నారు. వెటర్నరీ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా ఉంది. రేగిచెట్లపల్లి కేంద్రంలో మూడు పోస్టులు ఖాళీగా ఉండటంతో మూతపడింది. సీఎస్‌పురం మండలం డీజీపేటలో డాక్టర్ పోస్టు మాత్రమే ఉండగా, వీఏ, అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంబవరం లో డాక్టర్ పోస్టుతో పాటు వీఏ పోస్టులు భర్తీ చేయలేదు అటెండర్ మాత్రమే ఉన్నాడు. వెలిగండ్లలో డాక్టర్ పోస్టుతో పాటు వీఏ పోస్టులు ఖాళీగా ఉండగా అటెండర్‌తోనే నడుస్తున్నది. మొగుళ్లూరులో డాక్టర్, అటెండర్ పోస్టులు ఖాళీగా ఉండగా, వీఏతో నడుస్తున్నది.

హనుమంతునిపాడు పరిధిలో సీతారామపురం, వేములపాడు గ్రామాల్లో పశువైద్యశాలలు ఉన్నాయి. ఒకచోట అటెండరు, మరోచోట వీఏ తోనే కేంద్రాలు నడుస్తున్నాయి. డాక్టరు పోస్టులు ఖాళీగా నే ఉన్నాయి. కనిగిరి పరిధిలోని కంచర్లవారిపల్లిలో వీహెచ్ పోస్టు ఖాళీగా ఉంది. గురువాజిపేట వైద్యశాలలో డాక్టర్ పోస్టు లేదు. వీసీపల్లిలో అటెండరు పోస్టు ఖాళీగా ఉంది. పెద అలవలపాడులో డాక్టర్‌తో పాటు అటెండర్ పోస్టు ఖాళీగా ఉంది.

ప్రతి మండలంలో లక్షకు పైగా ఆవు, గేదెలతో పాటు జీవాలు ఉన్నాయి. వీటిపై ఆధారపడి సుమారుగా 30కిపైగా పాల సేకరణ కేంద్రాలు నడుస్తున్నాయి. ఇంత పెద్దస్థాయిలో పశు సంపద ఉన్నా డాక్టర్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయకపోవడంపై పశుపోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ప్రజాప్రభుత్వం స్పందించి ఖాళీలను భర్తీచేసి పశు వైద్యం సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని పశుపోషకులు కోరుతున్నారు.

వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

కనిగిరి, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): కృష్ణాష్టమి వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. స్థానిక సాయిబాబా మందిరంలో కృష్ణభగవానుడు విగ్రహానికి మహిళలు పూజలు నిర్వహించారు. వేద పండితులు అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు. మహిళలు వివిధ రకాల నైవేద్యాలు సమర్పించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికలు అలంకారాలతో అలరించారు. మహిళలు భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. మహిళలు కృష్ణుడి గానామృతం చేశారు. వివిధరకాల వేషధారణలతో అలరించిన చిన్నారులకు దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కొప్పరపు సత్యాలు ఆర్థిక సహకారంతో బహుమతులు అందజేశారు. కోలాటం నిర్వహించిన మహిళలకు బహుమతులు అందచేశారు.

కార్యక్రమంలో దేవస్థానం గౌరవాధ్యక్షుడు కుందురు తిరుపతిరెడ్డి, అధ్యక్షుడు సత్యాలు, కార్యదర్శి బాలు ఓబులురెడ్డి, కోశాధికారి వాగిచర్ల వెంకటేశ్వర్లు, సద్గురు సాయిసేవా సమితి అధ్యక్షుడు దేవకి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.


తాళ్లూరులో గ్రామోత్సవంగా తరలి వెళుతున్న శ్రీకృష్ణస్వామి


దొనకొండలో పూజలందుకున్న శ్రీకృష్ణభగవానుడు

దొనకొండలో..

దొనకొండ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆనంద ఆశ్రమంలో బైరవానందస్వామి నేతృత్వంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీకృష్ణభగవానుడికి అభిషేకం, సహస్రనామార్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అలాగే, పెద్దన్నపాలెం గ్రామ చెరువుకట్టపై వెలసిన శ్రీకృష్ణభగవానుడి ఆలయంలో చెన్నుబోయిన సుబ్బారావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.


శ్రీకృష్ణుడి విగ్రహానికి పూజలు చేస్తున్న భక్తులు, వేషధారణలతో చిన్నారులు

తాళ్లూరులో..

తాళ్లూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శ్రీకృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. గుంటిగంగ వద్ద గల శ్రీకృష్ణ దేవాలయాన్ని సుందరంగా అలంకరించారు. శ్రీకృష్ణస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలుచేశారు. తాళ్లూరులో యాదవ్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. వెల్లంపల్లి బస్టాండ్ సెంటర్‌లో ఉట్టి ఏర్పాటు చేయగా యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

పామూరులో..

పామూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కృష్ణాష్టమి వేడుకలను శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక మదనవేణుగోపాలస్వామి దేవస్థానంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు చిన్నారులను కృష్ణుడి వేషధారణతో అలరించారు. యువకులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టిని కొట్టారు. కార్యక్రమంలో ఈవో నరసింహబాబు, అర్చకులు సత్యబాబు, బండ్ల నారాయణ, గుత్తి కొండలరావు, మితికెల నారాయనయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలి

తాళ్లూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): తాళ్లూరు ప్రాంతంలో రద్దుచేసిన బస్సులను ప్రయాణికుల సౌకర్యార్థం తిరిగి పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. అద్దంకి-బొద్దికూరపాడు వరకు తిరిగే ఆర్‌టీసీ బస్సును ఆదివారం కూడా నడపాలన్నారు. బొద్దికూరపాడు నుండి ఉదయం9 గంటలు దాటితే మండల కేంద్రమైన తాళ్లూరుకు చేరుకునేందుకు బస్సు వసతి లేదు. నియోజకవర్గ కేంద్రమైన దర్శికి వెళ్లేందుకు రాజంపల్లి, బొద్దికూరపాడు, తూర్పుగంగవరం మీదుగా తాళ్లూరుకు బస్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

కొంతకాలం క్రితం రద్దు చేసిన పొదిలి-విజయవాడ, అద్దంకి-శ్రీశైలం బస్సులను పునరుద్ధరించాలని కోరారు. ప్రభుత్వం స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్‌టీసీలో ఉచిత ప్రయాణ వసతి కల్పించిందన్నారు. బస్ సౌకర్యం లేకపోతే మహిళలకు ఆపథకాన్ని ఉపయోగించుకోలేరన్నారు. ప్రభుత్వం మహిళలకు స్త్రీశక్తి పథకం వినియోగించుకునే విధంగా ఈ ప్రాంతంలో రద్దు చేసిన బస్సులను పునరుద్ధరించాలని పలువురు కోరుతున్నారు.

బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు


తల్లిదండ్రులకు బాలుడిని అప్పగించిన ఎస్ఐ కృష్ణపావని

వెలిగండ్ల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): వెలిగండ్ల పోలీసులు డ్రోన్ ఉపయోగించి రెండు గంటల వ్యవధిలోనే మిస్సింగ్ కేసును ఛేదించారు. ఈఘటన మండలంలోని మరపగుంట్ల గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ కృష్ణపావని కథనం ప్రకారం.. మరపగుంట్ల గ్రామానికి చెందిన చంద్రపాటి ఇస్మాయిల్ తన 11సంవత్సరాల కుమారుడు రామ్‌కుమార్‌ను మందలించాడు. దీంతో భయపడి మధ్యాహ్నం ఇంటినుంచి వెళ్లిపోయాడు. తల్లిదండ్రులు ఎంత వెతికినా కనిపించక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు ఎస్ఐ కృష్ణపావని, సిబ్బంది మరపగుంట్ల గ్రామానికి చేరుకుని డ్రోన్ ఉపయోగించి చెట్లచాటున దాగి ఉన్న బాలుడిని గుర్తించి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. బాలుడి తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వాసుపత్రికి హెడ్ నర్స్ విరాళం

కనిగిరి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో అందుతున్న వైద్య సేవల పట్ల ఆకర్షితురాలైన ఒంగోలుకు చెందిన హెడ్ నర్స్ విరాళం అందజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డిని కలసి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆమె అభినందనలు తెలిపారు. శనివారం జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆసుపత్రికి రూ.10 వేల విరాళాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. కనిగిరి ప్రభుత్వాసుపత్రిలోని కంగారు మదర్‌కేర్ సెంటర్‌లో అందుతున్న నాణ్యమైన వైద్య సేవలు గుర్తించిన ఆమె తన కుమార్తెకు ప్రసవాన్ని కనిగిరి ప్రభుత్వాసుపత్రిలోనే జరిపించి ఆదర్శంగా నిలిచారు. ఒంగోలు రిమ్స్ వైద్యశాలలో హెడ్‌నర్స్‌గా పనిచేస్తున్న జి.ఎస్తేరు రాణి, తన కూతురు ప్రిన్సి ప్రసవం విజయవంతంగా జరగటంతో ఈ విరాళాన్ని అందజేశారు.

తాళ్లూరు మండలాన్ని ప్రకాశం జిల్లాలోనే కొనసాగించాలి

తాళ్లూరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): తాళ్లూరు మండలాన్ని ప్రస్తుతం ఉన్నట్లుగానే ప్రకాశం జిల్లాలోనే కొనసాగించాలని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వరరెడ్డి, మానం రమేష్‌బాబు పేర్కొన్నారు. ఈమేరకు పలుగ్రామాల టీడీపీ నేతలతో కలిసి శనివారం దర్శిలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ఏర్పాటుచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి వివరాలు సేకరిస్తుందన్నారు. .దర్శి నియోజకవర్గంలో ఉన్న తాళ్లూరు మండల ప్రజల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకుని ప్రకాశం జిల్లాలోనే ఉండేలా ప్రయత్నించాలని డాక్టర్ లక్ష్మిని కోరారు. కూటమిప్రభుత్వం మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

గతంలో రెవెన్యూ డివిజన్ కార్యాలయం పనుల నిమిత్తం కందుకూరుకు వ్యయప్రయాలకోర్చి వెళ్లాల్సి వచ్చేందన్నారు. తాళ్లూరు మండలాన్ని ఒంగోలు రెవెన్యూడివిజన్ కార్యాలయ పరిధిలోనికి చేర్చటం వల్ల ప్రజలకు ఇబ్బందులు తొలగాయన్నారు. దీంతో తాళ్లూరు ప్రాంత ప్రజలు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం 37 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒంగోలుకు వెళుతున్నారన్నారు. మరలా తాళ్లూరు మండలాన్ని దాదాపు వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న మార్కాపురం జిల్లాలోకి చేరిస్తే ప్రజలు కార్యాలయాలపనుల నిమిత్తం వ్యయప్రయాసాలకు గురవుతారన్నారు. ఒంగోలు రెవెన్యూ డివిజన్‌లో ఉన్న తాళ్లూరు మండలాన్ని ప్రకాశం జిల్లాలోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. డాక్టర్ లక్ష్మిని కలిసినవారిలో టీడీపీ మండల మాజీ అధ్యఓఉడు బి.ఓబుల్‌రెడ్డి, మన్నేపల్లి సొసైటీ అధ్యక్షుడు గొంది రమణారెడ్డి, నాగంబొట్లపాలెం సొసైటీ అధ్యక్షుడు వల్లభనేని సుబ్బయ్య, తదితరులు ఉన్నారు.

మహిళల అభ్యున్నతికి కృషి


దర్శిలో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ లక్ష్మి

దర్శి ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్టు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని శనివారం దర్శి పట్టణంలో ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీఎం చంద్రబాబు మహిళల అభ్యున్నతి కోసం ఎంతో చేస్తున్నారని చెప్పారు. స్త్రీశక్తి మరింత బలోపేతం అయ్యేందుకు తాజాగా ఉచిత బస్సు ప్రయాణ వసతిని కల్పించినట్టు చెప్పారు. ఈపథకం అమలువల్ల ఒక్కో మహిళకు నెలకు రూ.1500 నుంచి రూ. 2వేలు వరకు ఆదా కల్గుతుందన్నారు. ఈపథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వం నాసిరకం మద్యం విక్రయించి వేలాది మంది మహిళల తాళిబొట్లు తెంచిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం మహిళలను గౌరవించటంతో పాటు వారి అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.

కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, సీఐ వై.రామారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మహిళలతో దర్శిలో బస్సు ఎక్కి అద్దంకి వరకు వారితో కలిసి మాట్లాడుతూ వెళ్లారు. దీంతో మహిళలు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

దొనకొండ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని జాయ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ గుడిమెట్ల అబ్రహం పేర్కొన్నారు. శనివారం దొనకొండ రైల్వే స్టేషన్ పరిసరాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మేకల యోహాన్ తదితరులు పాల్గొన్నారు.





కర్లపాలెం హైవెండ్ హైస్కూల్‌లో ఉట్టికొట్టే వేడుకలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

- ఉచిత ప్రయాణంపై హర్షం
- ఉచితంతో మహిళలకు ఆర్థిక భరోసా
- జిల్లాలో రెండు రోజుల్లో 24,000 జీరో టిక్కెట్ల జారీ
- పథకం అమలుపై నారీమణులు నీరాజనాలు
- ఆర్టీసీ బస్టాండ్లు, బస్సుల్లో మహిళల కోలాహలం

రేపల్లె పరిధిలో మహిళల ఉచిత బస్సు ప్రయాణం





3 జిల్లాలు.. 882 బస్సులు

గుంటూరు జిల్లాలోని ఐదు డిపోల్లో మొత్తం 403 బస్సులు ఉండగా అందులో 302 మహిళలు ఉచితంగా ప్రయాణించే సర్వీసులు ఉన్నాయి. ఇందులో 241 పల్లెవెలుగు బస్సులుండగా, 53 ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఉన్నాయి. ఇక బాపట్ల జిల్లాలో 260 బస్సులకు 220 సర్వీసుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించినట్లు అధికారులు తెలిపారు. పల్నాడు జిల్లాలో 439 బస్సులు ఉండగా స్త్రీ శక్తికి అర్హత కలిగిన బస్సులు 360 అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు.

స్త్రీశక్తికి.. సలాం

ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్త్రీశక్తి పథకానికి మహిళల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల ప్రచారంలో కూటమి నేతలు హామీ ఇచ్చినట్లుగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కోసం మహిళలు ఎదురు చూస్తున్న క్రమంలో స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా శుక్రవారం నుంచి పథకం అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పనులకు వెళ్లే వారు.. గ్రామాల నుంచి పట్టణాలకు వెళ్లే చిరు వ్యాపారులు.. చిరు ఉద్యోగులు.. దుకాణాల్లో పనులకు వెళ్లే వారికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఆర్థికంగా అండగా మారుతోంది. ప్రభుత్వ పథకాలెన్నో మహిళల పేరుతోనే ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. మహిళల కోసంగా ప్రత్యేకంగా స్త్రీ శక్తికి శ్రీకారం చుట్టడంపై మహిళా లోకంతో పాటు వివిధ వర్గాలు నీరాజనాలు పలుకుతున్నాయి. శుక్రవారం సాయంత్రం ఉచిత ప్రయాణానికి ప్రభుత్వం రైట్ చెప్పడంతో ఆర్టీసీ బస్టాండ్లలో, బస్సుల్లో మహిళల సందడి నెలకొంది. ఆధార్ గుర్తింపు కార్డుతో మహిళలు బస్సులు ఎక్కుతుండగా వారికి ఆర్టీసీ కండక్టర్లు జీరో టిక్కెట్ జారీ చేస్తున్నారు. దీంతో జిల్లావ్యాప్తంగా ఆయా డిపోల నుంచి మహిళలు పెద్దసంఖ్యలో బస్సుల్లో గమ్య స్థానాలకు చేరుతున్నారు. స్త్రీ శక్తి పథకాన్ని మహిళలు తమకు ప్రభుత్వం ఇచ్చిన వరంలా భావిస్తున్నారు.

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

మహిళలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అందుబాటులోకి వచ్చింది. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రారంభంతో శుభకార్యాలకు, సొంతూళ్లకు వెళ్లే వారు ఆనందోత్సాహాలతో ప్రయాణం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీశక్తి పథకానికి నారీమణులు నీరాజనాలు పలుకుతున్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై మహిళలు సంబరాలు చేసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో మహిళలకు కీలకమైన ఉచిత ప్రయాణం అమలుతో వారు శభాష్ చంద్రన్న అంటూ పాలకులపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం పథకాన్ని ప్రారంభించగా శనివారం సెలవు రోజు కావడంతో ఆర్టీసీ బస్సులు మహిళలతో కిటకిటలాడాయి. ఈ పథకానికి మహిళల నుంచి ఊహించనంతగా స్పందన కనిపిస్తోంది. సాధారణంగా బస్సుల్లో ప్రయాణించే మహిళల సంఖ్య ఈ పథకంతో పెరుగుతుందని (మిగతా 6లో)

- గుంటూరు జిల్లాలో శుక్రవారం పథకాన్ని ప్రారం భించిన తొలి రోజు 4800 మంది మహిళలు ఉచిత ప్రయాణం ద్వారా వారి గమ్యస్థానాలకు చేరుకున్నా రని ఆర్టీసీ అధికారులు తెలిపారు.
- పల్నాడు జిల్లాలో శుక్రవారం పథకాన్ని ప్రారంభించిన తొలి మూడు గంటల్లోనే 5,293 మంది అతివలు ఉచిత ప్రయాణం ద్వారా వారి గమ్యస్థానాలకు చేరుకున్నారు. మహిళలు ప్రయాణించిన టిక్కెట్ల విలువ 2,00,900 అని ఆర్టీసీ జిల్లా రవాణా అధికారి అజితకుమారి తెలిపారు.
- బాపట్ల జిల్లాలో శుక్రవారం సాయంత్రం నుంచి స్త్రీశక్తి పథకం అందుబాటులోకి రాగా 4,200 మంది మహిళలు జీరో టిక్కెట్ ద్వారా ప్రయాణం చేసినట్లు ఆర్టీసీ అధికారులు చెప్పారు. శనివారంతో కలుపుకుంటే ఈ సంఖ్య 24,000 వరకు ఉండొచ్చనే అంచనా వేశారు.

ఎంతో ఉపయోగం



నేను ఓ ప్రైవేటు కంపెనీలో జాబ్ చేస్తున్నాను. రోజూ గుంటూరు వెళ్లి వ స్తుంటాను. వచ్చే జీతంలో దాదాపు రూ.5000 బస్సు చార్జీలకే ఖర్చయ్యేవి. ఇప్పుడు ఉచిత బస్సు ప్రయాణం అందించడం ద్వారా ఆ డబ్బులు మిగిలినట్లే. నాలాంటి ఎం తోమందికి స్త్రీ శక్తి పథకం ద్వారా మేలు జరుగుతోంది. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఆనందంగా ఉంది. చంద్రబాబు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించారు.

-ఎం.మాధురి, రేపల్లె

చార్జీల భారం తగ్గింది



నా కూతురు గుంటూరులో ఉంటే ఈ రోజు వెళ్లి వస్తున్నాను. మామూలుగా అయితే వంద రూపాయలు ఖర్చయ్యేవి. ఇప్పుడు ఆ భారం తగ్గింది. ఇంతకుముందు అయినవాళ్లని చూడాలనిపించినా చార్జీల వల్ల కొంచెం వెనకాడాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ బాధ లేదు. ఇంతటి గొప్ప పథకం అమలు చేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు. ఉచిత ప్రయాణ అవకాశం కల్పించినందుకు ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

-మహబూబి, పర్చూరు

హే కృష్ణా ముకుందా..

మురారి

జిల్లాలో అట్టహాసంగా కృష్ణాష్టమి వేడుకలు

హే కృష్ణా ముకుందా.. మురారి.. అంటూ జిల్లావ్యాప్తంగా శనివారం కృష్ణాష్టమి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. విష్ణాలయాలు, కృష్ణ మందిరాలతో పాటు ఇస్కాన్ ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు, పూజలు జరిగాయి. పెద్దసంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కృష్ణ నామంతో భక్తులు పులకరించారు. స్వామి వారి దర్శనాలకు భక్తులు పోటెత్తారు. పలు ప్రాంతాల్లో వివిధ సంస్థల ఆధ్వర్యంలో కృష్ణాష్టమి-బాల గోకులం కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహించారు. విద్యార్థుల కోలాట బృంద నృత్య పోటీలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు ప్రదర్శించిన రాధా, కృష్ణులు, గోపికల నృత్య రూపకం ఆబాల గోపాలాన్ని ఆకట్టుకుంది. వాడవాడల్లో యువకులు ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమాలు నిర్వహించగా విద్యార్థులు, యువకులు, మహిళలు పెద్దసంఖ్యలో పోటీల్లో పాల్గొన్నారు. విద్యా సంస్థల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాధా గోవిందుడు, గోపికల వేషధారణలతో చిన్నారులు అలరించారు.

-(కర్లపాలెం,కొల్లూరు - ఆంధ్రజ్యోతి)



కొల్లూరులో శ్రీకృష్ణుని అలంకారంలో వేణుగోపాలస్వామి

క్రమేపీ తగ్గుతోన్న వరద ఉధృతి

- ఊపిరి పీల్చుకుంటున్న తీర ప్రాంతవాసులు



పెనుమూడి వద్ద బయటపడిన మెట్లు

రేపల్లె, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కృష్ణానదికి వరద ఉధృతి క్రమేపీ తగ్గడంతో తీరప్రాంతంలోని కరకట్ట వెంబడి ఉన్న గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వరద ఉధృతి తగ్గడంతో శనివారం పెనుమూడి వద్ద మెట్లు తేలడంతో ప్రమాదం నుంచి బయటపడ్డామని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. ప్రతి ఏడాది కృష్ణానదికి వరద రావటం గృహాలన్నీ నీళ్లల్లో కొట్టుకుపోయి లక్షలాదిరూపాయలు నష్టపోయామని ఈసారి కూటమిప్రభుత్వం రావటంతో అంచలంచెలుగా ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువకు నీరు వదలటంతో పెద్ద ప్రమాదం తప్పిందని తీరప్రాంత వాసులు తెలుపుతున్నారు. కరకట్ట వెంబడి ఉన్న గ్రామాల ప్రజలు వరద ఉధృతి తగ్గటంతో ఊపిరిపీల్చుకున్నారు.

గౌతు లచ్చన్న సేవలు

చిరస్మరణీయం

- ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ జీ గంగాధర్‌గౌడ్

బాపట్ల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): సర్దార్ గౌతు లచ్చన్న సేవలు చిరస్మరణీయమని ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్‌గౌడ్ తెలిపారు. బాపట్ల చీలురోడ్డు సెంటర్‌లోని గౌతు లచ్చన్న విగ్రహం వద్ద శనివారం జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు, నాయకులతో కలిసి గౌతు లచ్చన్న విగ్రహానికి జేసీ పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రైతు, కూలీల హక్కుల కోసం నిరంతరం పోరాడిన లచ్చన్న సేవలు అపూర్వమన్నారు. స్వాతంత్ర్యం కోసం అనేక కష్టాలు పడి జైలు జీవితం గడిపిన ఆయన పోరాట పటిమ నేటితరానికి స్ఫూర్తిదాయకమన్నారు. బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతికి తన రాజకీయ జీవితాన్ని అంకితం చేసిన ప్రజానాయకుడని గుర్తుచేశారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చి ప్రజల కోసం అహర్నిశలు పోరాడిన లచ్చన్న నిజాయితీ, ధైర్యం, త్యాగం ప్రతియువకుడికి ఆదర్శనీయమన్నారు. ఆర్డీవో పి.గ్లోరియా మాట్లాడుతూ గౌతు లచ్చన్న స్ఫూర్తితో యువతరం సమాజ సేవలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారటీ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సలగల రాజశేఖర్ బాబు, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి తాతా జయప్రకాష్ నారాయణ, బీసీ సంక్షేమశాఖాదికారి శివలీల, డీపీవో ప్రభాకరరావు, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, సొసైటీ చైర్మన్ తాతా హరిశ్చంద్రప్రసాద్, టీడీపీ నాయకులు మందపాటి ఆంధ్రేయ, గొలపల శ్రీనివాసరావు, కర్పూరపు రామారావు, తాతా చినబాబు, జీవీఎల్ మోహన్‌గౌడ్, మరీదు వెంకటేశ్వరరావు, పరిశా రామకోటేశ్వరరావు, మునేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



గౌతు లచ్చన్న విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన ఇన్‌చార్జి జేసీ గంగాధర్‌గౌడ్

- వందల్లో ప్లాట్లు.. పదుల సంఖ్యలో గృహాలు
- అద్దంకి పరిధిలో అధ్వానంగా జగనన్న కాలనీలు



నిలిచిపోయిన ఇళ్లలో పెరిగిన చిల్లచెట్లు, తీగ మొక్కలు

జగనన్న చిట్టడవులు



అద్దంకి బొమ్మనంపాడు రోడ్డులో చిల్లచెట్ల మధ్య ఉన్న లేఅవుట్

అద్దంకి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కాలనీలు కాదు.. ఊర్లు నిర్మిస్తున్నామని వైసీపీ పాలకులు ప్రకటించి ఆర్భాటంగా ప్రారంభించిన జగనన్న కాలనీలు ప్రస్తుతం చిట్టడవులను తలపిస్తున్నాయి. కనీస సౌకర్యాలు లేక.. పట్టణానికి సుదూరంగా ఉన్న కాలనీల్లో నివాసాలకు లబ్ధిదారులు ముందుకు రావడంలేదు. దీంతో కాలనీల్లోని ఇళ్లు మొండిగోడలకి పరిమితం కాగా ఎక్కువ ప్లాట్లు చిల్లచెట్లతో నిండిపోయాయి. నాడు ఆర్భాటంగా ప్రారంభించిన జగనన్న కాలనీలు నేడు లబ్ధిదారుల పాలిట శాపంగా మారాయి. అద్దంకి పట్టణంలో సుమారు 2 వేల మంది లబ్ధిదారులకు మూడు ప్రాంతాల్లో జగనన్న లేఅవుట్లు ఏర్పాటు చేశారు. అందులో బొమ్మనంపాడు రోడ్డులోని లేఅవుట్ అప్పటి ప్రజాప్రతినిధులు, అధికారులకు కాసులు పంట కురిపించింది. పట్టణానికి సుమారు 4 కి.మీ దూరంలో ఎలాంటి రవాణా వసతి లేని రోడ్డులో లేఅవుట్ వేశారు. సుమారు వెయ్యి మంది లబ్ధిదారులకు ప్లాట్లు కేటాయించగా ప్రస్తుతం నివాసం ఉంటున్న గృహాలు పట్టుమని పదుల సంఖ్యలోనే ఉన్నాయి. అత్యధిక శాతం గృహాలు అసంపూర్తిగానే నిలిచిపోయాయి. కొన్ని ప్లాట్లలో పిల్లర్లకు తీగ మొక్కలు ఎగబాకి దర్శనమిస్తున్నాయి. విద్యుత్ సౌకర్యం మినహా ఎలాంటి వసతులు కల్పన జరగలేదు. బోర్లు వేసినా నీటి లభ్యత లేదు.

- దుకాణాల్లో నిండుకున్న నిల్వలు
- జీడీసీఎంఎస్, సొసైటీల్లో నామమాత్రం
- తేరుకుంటున్న పంటల రక్షణకు యూరియా అవసరం
- ఎకరాకు 20 కిలోలు చల్లాలంటున్న వ్యవసాయాధికారులు



రైతులకు..

యూరియా కష్టాలు

బాపట్ల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): వర్షాలు, కాల్వలకు సాగునీటి విడుదలతో ముమ్మరంగా ఖరీఫ్ సాగు పనులు జరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో లేదు. యూరియా కొరతతో ఇప్పుడే రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. యూరియా డీలర్లు నామమాత్రంగా విక్రయాలు జరుపుతున్నారు. దుకాణదారులు యూరియా విక్రయించడం లేదు. దుకాణదారులు స్టాక్ తీసుకురావడంలేదు. కేవలం జీడీసీఎంఎస్ పాయింట్లు, సొసైటీలలో మాత్రం రైతుకు కేవలం రెండు బస్తాల యూరియా మాత్రమే ఇస్తున్నారు. అక్కడ కూడా నిల్వలు అరకొరగా ఉండటంతో రైతులకు కోరినట్లుగా యూరియా ఇవ్వడంలేదు. అదీ సిఫార్సుల మేరకు విక్రయాలు జరుగుతున్నాయి. కొరతను అవకాశంగా చేసుకున్న కొంతమంది బ్లాక్ మార్కెట్‌లో యూరియాను విక్రయిస్తున్నట్లు సమాచారం. ఇటీవల కురిసిన భారీవర్షాలతో పొలాలన్నీ నీట మునిగాయి. జిల్లా వ్యాప్తంగా లక్ష హెక్టార్లలో పైర్లు ముంపునకు గురయ్యాయి. పొలాల్లో నీరు ఇప్పుడిప్పుడే బయటకెళ్లి పైరు బయటపడుతున్నది. ఈ సమయంలో పైరుకు ఎకరానికి 20 కిలోల యూరియా చల్లుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. ఆ విధంగా చేస్తేనే పైరు బాగుంటుంది. లేకుంటే దెబ్బ తినే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితుల్లో తగినంత యూరియా అందక, ఉన్నది సరిపెట్టుకోలేక రైతుల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. వేరుశనగ, కంది, మినుము పంటలకు కూడా యూరియా అవసరం ఉంది. యూరియా అవసరమైన సమయంలో స్టాక్ రాకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యవసాయాధికారులు స్పందించి తగినంత ఇండెంట్ తెప్పించి ఇబ్బంది లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. అప్పికట్ల సొసైటీకి 20, కంకటపాలెం సొసైటీకి 20, జమ్ములపాలెం సొసైటీకి 20మెట్రిక్‌టన్నులు, జీడీసీఎంఎస్ పాయింట్‌కు 20 మెట్రిక్‌టన్నులు చొప్పున ఇండెంట్ పెట్టినట్లు వ్యవసాయాధికారి కె.శారద తెలిపారు.



బాపట్ల జీడీసీ ఎంఎస్ పాయింట్ వద్ద యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులు

ఆత్మరక్షణ విద్యలతో ఏకాగ్రత

ఎమ్మెల్యే కొండయ్య, సినీ నటుడు సుమన్

చీరాల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఆత్మ రక్షణకు సంబంధించిన విద్యలతో లక్ష్యాలపై ఏకాగ్రత పెరుగుతుందని ఎమ్మెల్యే కొండయ్య, సినీ నటుడు సుమన్ తెలిపారు. స్థానిక కొత్తపేటలో సుమన్ షోటోఖాన్ కరాటే ఆధ్వర్యంలో జరుగుతున్న కరాటే శిక్షణకు సంబంధించి బెల్ట్ టెస్టులు శనివారం జరిగాయి. సుమారు 200 మంది శిక్షణకారులకు బెల్టుతో పాటు గ్రేడ్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా కొండ య్య, సుమన్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే అన్నిరంగాల్లో ప్రావీణ్యం సాధించడం వల్ల ఉన్నత శిఖరాలను అందుకుంటారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా బాక్సింగ్ సెక్రటరి కృష్ణంరాజు, హారిజోన్ పబ్లిక్ స్కూల్ సెక్రటరి డా.పొగడదండ రవికుమార్, డాక్టర్ అబ్రహం బ్లెస్సీ తదితరులు పాల్గొన్నారు.



కరాటే బెల్ట్ ప్రదానోత్సవంలో సినీనటుడు సుమన్‌తో ఎమ్మెల్యే కొండయ్య

అవీ..ఇవీ..

స్కూల్ విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ



సైకిళ్లను అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

ఇంకొల్లు, ఆగస్టు 16, (ఆంధ్రజ్యోతి) : గ్రామవికాస్ ట్రస్టు, ప్రకాశం గ్లోబల్ ఎన్‌ఆర్‌ఐ ఫోరం, ఎరమును వారి సంయుక్త ఆధ్వర్యంలో దుద్దుకూరు అచార్యరంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే 35 మంది విద్యార్థినులకు ట్రస్టు సభ్యులు డా.కొర్రపాటి సుధాకర్, సుబ్బరామయ్య గురువారం ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. జీవీ ట్రస్టుకు చెందిన నళిని పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌కు అవసరమైన 6 కంప్యూటర్లు, 4 ల్యాప్‌ల్యాప్‌లు సమకూర్చగా ఆ ల్యాబ్‌ను నళిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రవాసాంధ్రుడు సుబ్బరామయ్య మాట్లాడుతూ విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా దాతలను పాఠశాల సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మల్లెం శ్రీనివాస రావు, బాలయ్య, జరుగుల బాలకృష్ణ, మోహన్, ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు, చెంచయ్య, శ్రీనివాసచార్యులు, శంకరరావు, విజయకుమారి, బాలసుబ్రహ్మణ్యం, చిన్నబాబు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సహకారం అభినందనీయం

- గంగవరం ఉన్నతపాఠశాలలో సైన్సు ల్యాబ్ ఏర్పాటు



ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న వరప్రసాద్, అతిథులు

ఇంకొల్లు, ఆగస్టు 15,(ఆంధ్రజ్యోతి) : గంగవరంలోని వలేటి కృష్ణయ్య ఉన్నత పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు అందిస్తున్న సహాయ సహకారాలు అభినందనీయమని పాఠశాల చైర్మన్ వలేటి కృష్ణయ్య అన్నారు. తాటిపర్తివారి పాలెం ఎడ్యుకేటర్ గ్రూపు సభ్యుల ఆధ్వర్యంలో సుమారు రూ.1,75,000లతో పాఠశాలలో అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేసిన సైన్సు ల్యాబ్‌ను శుక్రవారం పూర్వవిద్యార్థి ఎన్‌ఆర్‌ఐ వైద్యశాల నెఫ్రాలజీ విభాగపు హెడ్ డాక్టరు కాకి వరప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చిన్ననాటి నుంచే సమాజసేవలలో భాగస్వాములు కావాలన్నారు. పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలన్నారు. 1995-96వ సంవత్సర పూర్వ విద్యార్థులు రూ.60,000లతో సైన్సుల్యాబ్‌కు అవసరమైన అధునాతన పరికరాలు సమకూర్చారు. పూర్వవిద్యార్థులు పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నార్నె సమత అన్నారు. 1990-91 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి రూ.లక్ష చెక్కును అందజేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో తాటిపర్తివారిపాలెం ఎడ్యుకేటర్స్ గ్రూపుసభ్యులు, పూర్వ విద్యార్థులు ఇంటూరి సుందరరావు, చక్కా సంతోష్‌కుమార్, సురేష్, బాబు, రాజా, పాఠశాల చైర్మన్ వలేటి కృష్ణయ్య, బోడెంపూడి సుబ్బారావు, అధ్యాపక బృందం, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో తప్పిపోయిన బాలుడు

- గంట వ్యవధిలోనే గుర్తింపు
- తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు

ఒంగోలు క్రైం, ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): తప్పిపోయిన ఐదేళ్ళ బాలుడిని గంటలోపే తల్లిదండ్రుల చెంతకు చేర్చారు పోలీసులు. ఈ సంఘటన శనివారం ఒంగోలులోని ఆర్టీసీ బస్టాండ్‌లో జరిగింది. వివరాల్లోకి వెళితే.. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్దకు స్థానిక విజయనగర్‌కాలనీకి చెందిన కుటుంబసభ్యులు వచ్చారు. అదే సమయంలో అన్నంపల్లి గురవయ్య తన ఐదేళ్ల కుమారుడు తే జేష్‌ను పట్టుకుని ఉన్నారు. అయితే బాలుడు తండ్రి చేయి వదలి ఎటో వెళ్లి పోయాడు. దీంతో ఆందోళనకు గురైన గురవయ్య వెంటనే 112 నంబరుకు ఫోన్ చేశారు. స్పందించిన తాలుకా సీఐ విజయ కృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ మాల్యాద్రి రగంలోకి దిగారు. డిపోలోని సీసీపుటేజీని పరిశీలించారు. దీంతో పోలీసులు బాలుడి కోసం వెతుకుతూ లక్కీమాల్ వద్ద ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అతడిని తీసుకుని తల్లిదండ్రులకు అప్పగించారు. గంట వ్యవధిలోనే బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులను ఎస్పీ ఏఆర్.దామోదర్ అ భినందించారు.

శ్రీచక్ర మోటార్స్‌లో చోరీ

ఒంగోలు క్రైం,ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): త్రోవగుంట సమీపంలో గల శ్రీచక్ర మోటార్స్ (హోండాయ్) షోరూంలో చోరీ జరిగింది. శనివారం తెల్లవారుజా మున షోరూం షట్టర్ పగులగొట్టి లోపలకు చొరబడిన దుండగులు లాకర్‌ను పెకలించి రూ.1.62 లక్షలు అపహరించారు. అయితే సీసీపుటేజీ ఆధారంగా దొంగను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. ఈమేర కు తాలుకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






బల్లికురవ మండలం కొణిదనలో ఉట్టికొడుతున్న యువకులు, పంగులూరు ఉట్టికొడుతున్న యువకులు, చీరాలలో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొండయ్య, కడవకుదురులో కృష్ణుని అలంకరణ

భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు

చీరాల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను చీరాల నియోజకవర్గంలో భక్తులు అంగరంగ వైభవంగా భక్తులు నిర్వహించారు. పలు చోట్ల యువకులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహ పరిచారు. నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి మహేంద్రనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే కొండయ్య పాల్గొని ఉట్టికొట్టి ఉత్సాహ పరిచారు. పూర్వికులు ఆనవాయితీగా ఆచరించే పండుగలతోనే ఆత్మీయత, ఆనందమని చెప్పారు. యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో ఉట్టికొట్టడం, కోలాటం, మ్యూజికల్ నైట్‌లో పాల్గొన్నారు. అనంతరం అన్న సంతర్పణ నిర్వహించారు. స్థానిక గొల్లపాలెంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే కొండయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

వేటపాలెం మండల పరిధిలోని దత్తక్షేత్రంలో రాధాకృష్ణ మందిరం ప్రారంభించారు. ఈక్రమంలో భక్తులు విశేషంగా హాజరయి కృష్ణాష్టకం, హరేరామ సంకీర్తనాలతో స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమాన్ని ఎన్‌ఆర్‌ఐ కిరణ్ కోడూరి నిర్వహించగా, క్షేత్రం కన్వీనర్ ప్రమీలదేవీ, ప్రధాన దాత రాధామాధవి, మురళీకృష్ణ, రాంబాబు, సత్యనారాయణ, వెంకట్రావు, రాజేశ్వరి, భక్తులు పాల్గొన్నారు. హిందూ చైతన్య వేదిక, చీరాల గో పరిరక్షణ సమితి, శ్రీ వాసవీ మిత్ర మండలి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో దేవరాజ్, డా.శబరీ, గుప్త, వెంకటరావు, సూర్యకుమారి, వరప్రసాద్, బాలాజీ, శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు. చీరాల రామాలయం వీధిలో శ్రీకష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని నాదస్వర విద్వాన్ నటరాజుకు మహాలక్ష్మమ్మ అమ్మవారి కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. కారయక్రమంలో అరుణ్‌కుమార్, దాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

- బల్లికురవ : మండలంలోని పలు గ్రామాలలో శనివారం కృష్ణాష్టమి పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మల్లాయపాలెం, ముక్తేశ్వరం, నక్కబొక్కలపాడు, వల్లాపల్లి, సోమవరప్పాడు, చెన్నుపల్లి, వైదన, కొప్పెరపాడు, కొణిదెన గ్రామాలలో పండగ వేడుకలను ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. కొణిదెనలో ఉన్న కొణిదెన యజ్ఞనారాయణ మెమోరియల్ గోశాల నందు సేంద్రియ వ్యవసాయ క్షేత్రం ఆవరణలో కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులు ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు.

పంగులూరు : పంగులూరు ఎస్‌ఆర్‌ఆర్. ఖోఖో అకాడమీలో కృష్ణాష్టమి వేడుక శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. అకాడమీలో యువతకు ఉట్టికొట్టే పోటీలు నిర్వహించారు. ఖోఖో అసోషియేషన్ రాష్ట్రకార్యదర్శి ఎం.సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉట్టికొట్టే పోటీలలో పలువురు ఖోఖో క్రీడాకారులు, వ్యాయామోపాధ్యాయులు పాల్గొని సందడిచేశారు. పోటీలో గెలుపొందిన యువతకు ప్రోత్సాహక బహుమతులందచేశారు. కార్యక్రమంలో పీడీ.షేక్ అహమ్మద్, సూరినాయుడు, నాగవెంకటశివ దాలినాయుడు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

మార్టూరు : శ్రీకృష్ణాక్షమి వేడుకలను శనివారం మార్టూరులో పడమర బజారున యాదవ్ యూత్ ఆధ్వర్యంలో యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేరింతలు కొడుతూ, యువకులు రంగులు చల్లుకుంటూ, సందడి చేశారు. ఈ సదర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

చినగంజాం : మండలంలోని కడవకుదురు గ్రామంలోని శ్రీకృష్ణ మందిరంలో కృష్ణాష్టమిని పురస్కరించుకుని ఆలయ పూజారి ఆధ్వర్యంలో స్వామి వారిని నూతన పట్టువస్త్రాలతో, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి, విశేష పూజలను నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో అన్నసంతర్పణ నిర్వహించారు. శనివారం రాత్రి నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువకులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. యాదవ పెద్దలు నక్కల పెదముత్తయ్య, కొండేపి వెంకటేశ్వర్లు నక్కల వెంకటనారాయణ, వడ్లమూడి వెంకటేశ్వర్లు, నక్కల శేషయ్య మందిర కమిటి సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. చినగంజాంలోని శ్రీహనుమసాయి కుటీరం, భూ సమేత భావనారాయణస్వామి దేవస్థానాల్లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. హనుమసాయి కుటీరంలోని సాయిబాబా మందిరంలో శ్రీకృష్ణ స్వామి వారికి విశేష పూజలు జరిపారు. పూజలు అనంతరం అంకిత సాయి భక్తులు భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

సంతమాగులూరు : మండలంలోని సంతమాగులూరు, పత్తేపురం, పుట్టావారిపాలెం, ఏల్చూరు, మక్కెనవారిపాలెం, అడపాలెం గ్రామాలలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీకృష్ణ దేవాలయాలలో భక్తులు ఉదయం నుండి సాయంత్రం వరకు విశేష పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఉట్టి కొట్టుట కార్యక్రమాలు నిర్వహించారు.

భక్తి శ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు

అద్దంకి : కృష్ణాష్టమిని భక్తులు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అద్దంకి పట్టణంలోని కాకానిపాలెంలో కృష్ణుని మందిరం లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శింగరకొండలోని శ్రీకృష్ణుని దేవాలయం, శింగరకొండపాలెంలోని శ్రీకృష్ణుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. హరిహర గోకులానికి రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ తరపున శ్రీకృష్ణాష్టమి సందర్భంగా గోవుల మేత కోసం రూ.9 వేల విలువైన దాణా అందజేశారు. కార్యక్రమంలో తమ్మన శ్రీనివాసరావు, చుండూరి మురళీసుధాకర్, గూడా లక్ష్మారెడ్డి, పూర్ణచంద్రరావు హరిప్రసాద్ పాల్గొన్నారు.




కాకానిపాలెం కృష్ణమందిరంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు, దాణా అందజేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

మృత్యువులోనూ వీడని స్నేహబంధం

- ఒకరు రోడ్డు ప్రమాదంలో.., మరొకరు గుండెపోటులో మృతి
- స్నేహితుని మృతదేహం వద్దే తనువుచాలించి
- వృత్తిరీత్యా ఇద్దరూ డ్రైవర్‌లే
- పర్చూరు అంబేద్కర్ కాలనీలో విషాదం

పర్చూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : ఆత్మీయ మిత్రులైన ఆ ఇద్దరూ మరణంలోనూ ఒకరి వెంట మరొకరు ప్రాణాలు విడిచారు. ఒకరు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మరొకరు అతని మృతదేహాన్ని చూసి తట్టుకోలేక కుప్పకూలి మరణించారు. ఈ విషాద సంఘటన బాపట్ల జిల్లా పర్చూరు ఇందిరా కాలనీలో శనివారం చోటుచేసుకుంది. వాడరేవు - పిడుగురాళ్ల హైవే రోడ్డులోని పర్చూరు మండలం తిమ్మరాజుపాలెం సమీపంలో శుక్రవారం ఆర్టీసీ బస్సును లారీ ఢీ కొన్న సంఘటనలో వాసిమల్ల సలోమన్ రాజు(43) మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. స్నేహితుని మృతదేహాన్ని చూసేందుకు వెళ్లిన పాండ్ర నరసయ్య(50) మిత్రుని మరణం జీర్ణించుకోలేక ఒక్కసారిగా కుప్పకూలి వైద్యశాలలోనే మరణించారు. స్నేహితుడు మరణించి 24 గంటలు గడవక ముందే తనువు చాలించారు. ఈ విషాద ఘటన చూపరులను కన్నీటి పర్యంతం చేసింది. ఇరువురు ఒకే కాలనీకి చెందిన వారు కావడం, అందులోనూ ఒకరి నివాసం పక్కన మరొకరి నివాసం కావడంతో ఇద్దరి మృతదేహాలతో ఇందిరా కాలనీలో విషాదం అలముకుంది. వృతి రీత్య ఇద్దరూ డ్రైవర్‌లుగా జీవనం సాగిస్తున్నారు. సలోమన్ రాజ్‌కు భార్య, కుమారుడు ఉండగా, నరసయ్యకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.




పి.సలోమన్ రాజ్(ఫైల్), పాండ్ర నరసయ్య(ఫైల్)

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



రేణంగివరం ప్రధానకూడలిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

పంగులూరు, ఆగస్టు16 (ఆంధ్రజ్యోతి) : మత్తు పదార్థాలకు ప్రజలు దూరంగా ఉండాలని ఎస్.ఐ. వినోద్‌బాబు సూచించారు. మండలంలోని రేణంగివరం ప్రధాన కూడలిలో శనివారం వాటి వినియోగం వల్ల వచ్చే అనర్థాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం రాష్ట్రంలో మత్తుపదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు ఈగల్‌టీంను ఏర్పాటుచేసి ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. గంజాయి, డ్రగ్స్ విక్రయాలు, వినియోగం గురించి ఏదైన సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు. వాటిని అరికట్టేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఐతో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అద్దంకి : యువత డ్రగ్స్ ను దరిదాపులలోకి రానివ్వవద్దని ఎస్సై నరశింహ అన్నారు. యాంటీడ్రగ్స్‌పై ప్రజలలో చైతన్యం కలిగించేందుకు పోలీస్ ల ఆధ్వర్యంలో శనివారం అద్దంకి పట్టణంలో 'డ్రగ్స్ వద్దు బ్రో' కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ లేని సమాజం నిర్మిద్దాం అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను ఎస్సై నరశింహ వివరించారు. యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా తల్లిదండ్రులు అ ప్రమత్తంగా ఉండాలన్నారు. ర్యాలీ లో ఆటో డ్రైవర్ లు, స్థానికులు పాల్గొన్నారు.

కొత్తపేట(చీరాల) : యువత భవిష్యత్తు నాశనం చేస్తున్న మత్తు పదార్థాలను చిత్తు చేయండని టూటౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం స్టేషన్ పరిధిలో మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత తో పాటు ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. మత్తు పదార్థాలతో కలిగే నష్టాలను వివరిస్తూ, ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : లక్ష్మి

- దర్శిలో రైతు రథం విజయోత్సవ ర్యాలీ

ముండ్లమూరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. శనివారం రైతు రథం విజయోత్సవ ర్యాలీని మండలంలోని పులిపాడు శివాలయం వద్ద ప్రారంభించారు. స్వయంగా లక్ష్మి ట్రాక్టర్ నడుపుకుంటూ ర్యాలీని ముందుకు సాగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హామీలు నిలబెట్టుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకే ద క్కిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ లలిత్‌సాగర్, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, నారపుశెట్టి పాపారావు, దారం నాగవేణి సుబ్బారావు, నారపశెట్టి పిచ్చయ్య, త దితరులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న లక్ష్మి

ర్యాలీ సూపర్ సక్సెస్

దర్శి: అన్నదాత సుఖీభవ పథకం రైతులకు అందించిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా నిర్వహించిన రైతుల ట్రాక్టర్ల ర్యాలీ సూపర్ సక్సెస్ అయింది. నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ర్యాలీ, రైతు పండుగ సదస్సు శనివారం నిర్వహించారు. ముండ్లమూరు మండలం పులిపాడు నుంచి ట్రాక్టర్లతో ర్యాలీ ప్రారంభించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి సుమారు 300 ట్రాక్టర్లతో రైతులు ర్యాలీలో పాల్గొన్నారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులు స్వయంగా ట్రాక్టర్ నడిపారు. పులిపాడు నుంచి దర్శి బస్టాండ్‌కు ర్యాలీ చేరుకొన్న అనంతరం గడియారస్తంభం సెంటర్‌లో ఎన్టీఆర్, దివంగత మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఎడ్లబండిని లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులు తోలారు. స్థానిక మార్కెట్ యార్డులో రైతు పండుగ సభ నిర్వహించారు. సభ సూపర్ సక్సెస్ కావటంతో సంతోషం వ్యక్తం చేశారు.

స్త్రీశక్తికి.. సలాం

(5వ పేజీ తరువాయి)

ఊహించిన ప్రభుత్వం అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేసింది. దీంతో జిల్లాలో ఎక్కడా ఎటువంటి అవాంతరాలు లేకుండా మహిళల ఉచిత ప్రయాణం సాఫీగా జరిగింది. పథకాన్ని ప్రారంభించిన రెండో రోజు శనివారం ఉదయం నుంచే బస్టాండ్లలో మహిళల సందడి కనిపించింది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో అత్యధికంగా మహిళా ప్రయాణికులు కనిపించారు. వివాహ శుభాకార్యాల కోసమని కొందరు, సెలవులతో పుట్టింటికి వెళుతున్నామని మరికొందరు, రోజువారీ పనులకు వెళ్తున్నామని ఇంకొందరు మహిళలు జీరో ఫేర్ టిక్కెట్ తీసుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. వరుసగా మూడు రోజులు సెలవులు రోజులు కావడంతో సోమవారం నుంచి బస్సుల్లో మహిళల రద్దీ పెరుగుతుందని ఆర్టీసీ అంచనా వేస్తోంది. ఇందుకు తగ్గట్టుగా ముందస్తు చర్యలు చేపట్టనుంది. ఈ పథకం అమలు చేయడం వల్ల నెలకు రూ.2,000 నుంచి 2,500 వరకు మిగిలినట్లేనని చిరు ఉద్యోగులు, వివిధ పనుల కోసం ప్రయాణాలు చేసే మహిళలు తెలిపారు. ఈ మిగుల మొత్తాలను తాము ఇతర కుటుంబ అవసరాలకు వినియోగించుకునే అవకాశం దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం వల్ల భద్రత కూడా ఎక్కువగా ఉంటుందని మహిళలు చెబుతున్నారు. స్త్రీశక్తితో ఆర్టీసీలో ప్రయాణించే మహిళల సంఖ్య 20 నుంచి 30 శాతం పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు ఉచిత ప్రయాణానికి ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది.

తాళ్లూరును 'ప్రకాశం'లోనే కొనసాగించాలి

తాళ్లూరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): దర్శి నియోజకవర్గం తాళ్లూరు మండలాన్ని ప్రకాశం జిల్లాలోనే కొనసాగించాలని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వరరెడ్డి, మానం రమేష్‌బాబు కోరారు. ఈమేరకు పలుగ్రామాల టీడీపీ నేతలతో కలిసి శనివారం దర్శిలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మినికి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి వివరాలు సేకరిస్తుందన్నారు. దర్శి నియోజకవర్గంలో ఉన్న తాళ్లూరు మండల ప్రజల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకుని ప్రకాశం జిల్లాలోనే ఉండేలా ప్రయత్నించాలని కోరారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాం

సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నాం

రోడ్లు, భవనాలశాఖ మంత్రి జనార్దన్‌రెడ్డి

ఇచ్చిన ప్రతి హామీని నేరవేరుస్తాం : మంత్రి స్వామి

సింగరాయకొండ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధికి సమపాళ్లలో ప్రాధాన్యతను ఇస్తూ రాష్టాన్ని అభివృద్ధిపథంలో సీఎం చంద్రబాబునాయుడు పరుగులు పెట్టిస్తున్నారని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కొండపి ఏఎంసీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ప్రజల్లో సూపర్ సక్సెస్ అయ్యాయని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం గ్రామీణ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పల్లెసీమలు అభివృద్ధితో కళకళలాడుతున్నాయని తెలిపారు. అయితే వైసీసీ నేతలు తమ రాజకీయ ఉనికిని కాపాడుకొనేందుకు నిత్యం అనేక ఆరోపణలు చేస్తున్నారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు పరదాలచాటును ఉన్న జగన్‌రెడ్డి అధికారంపోయిన తరువాత పాదయాత్ర చేస్తానని ప్రగల్భాలు పలకడం విడ్డూరంగా ఉందన్నారు.

ఇచ్చిన హామీలను నిలుపుకుంటున్నాం : మంత్రి స్వామి

ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నేరవేస్తున్నదని మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. తొలుత ఆయన ఏఎంసీ చైర్మన్ కర్ణా తిరుపతమ్మ, బోర్డు సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను రూ.4000కు పెంచి మాట నిలుపుకున్న ప్రభుత్వం తమదన్నారు. సూపర్ సిక్స్ హామీలను నేరవేర్చామన్నారు. త్వరలోనే నిరుద్యోగ యువతకు భృతి ఇవ్వడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నదని తెలిపారు, డీఎస్సీ ద్వారా 16వేల ఉద్యోగాలను భర్తీచేస్తున్నట్లు వివరించారు. ఐదేళ్లలో నియోజకవర్గంలో తాగు, సాగు నీరు, రోడ్ల సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని నాయకులకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో తాగు,సాగు నీటి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పాకలను టూరిజం హబ్‌గా తీర్చి దిద్దుతామని అందులో భాగంగా అక్టోబర్‌లో బీచ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు.

33 మంది రెడ్లను గెలిపించిన చరిత్ర టీడీపీది

వైసీపీ ప్రభుత్వం గ్రామాల్లో కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తోందని మర్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మిమర్శించారు. కూటమి ప్రభుత్వంలో టీడీపీ తరుపున 33 మంది రెడ్లను ఎమ్మెల్యేలుగా గెలిపించిన చరిత్ర చంద్రబాబుదన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు అభివృద్ధిలో దూసుకెళ్తున్నాయన్నారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పారిశ్రామిక ప్రగతిలో రాష్ట్రం దూసుకుపోతున్నదని చెప్పారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేసిందన్నారు. స్త్రీశక్తి హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించమన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీలో కష్టానికి గుర్తింపు ఉంటుందన్నారు. దానికి నిదర్శనమే కర్ణా తిరుపతమ్మకు ఏఎంసీ చైర్మన్ దక్కుటమన్నారు. చీరాల ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు చేపడుతున్నదన్నారు. కార్యక్రమంలో 20 సూత్రాల చైర్మన్ లంకా దినకర్‌బాబు, మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, టీడీపీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు, కొండపి నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు, టీడీపీ ఆరు మండలాల అధ్యక్షులు, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



ఏఎంసీ చైర్మన్‌గా కర్ణా తిరుపతమ్మతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి స్వామి

అవీ..ఇవీ..

రహదారి నిర్మాణ పనులు ప్రారంభం

● పాత రోడ్డును తవ్వుతున్న యంత్రాలు
● రూ.1.70 కోట్ల నిధులు మంజూరు



రోడ్డు పనులు చేస్తున్న ఎక్స్‌కవేటర్

బల్లికురవ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని బల్లికురవ-కొణిదెన మార్టూరు అర్‌అండ్‌బీ రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. కొణిదెన నుంచి మార్టూరు వరకు పూర్తిస్థాయిలో రోడ్డు దెబ్బతినడంతో గోతులతో ప్రజలు తీవ్ర అవస్థ పడుతున్నారు. దీంతో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నాబార్డు ద్వారా రూ.1.70 కోట్ల నిధులను మంజూరు చేయించారు. పనులను దక్కించుకొన్న కాంట్రాక్టర్ రోడ్డు దెబ్బతిన్న చోట పూర్తిగా పాత రోడ్డును తవ్వి మరలా రోడ్డు వేసేందుకు పనులు ప్రారంభించారు. ఈ రోడ్డుకు ఇరువైపులా మార్జిన్ లేకపోవటంతో ఎదురుగా వాహనాలు వస్తే తప్పించుకొనే వీలు లేకుండా పోయింది. తారు రోడ్డు వేసిన అనంతరం అంచులను కూడా అభివృద్ధి పరిచేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ రోడ్డు పూర్తిగా అభివృద్ధి పరిస్తే పలు గ్రామాల ప్రజలకు జాతీయ రహదారిపైకి వెళ్లే సౌకర్యం కలుగుతుందని ప్రజలు పేర్కొంటున్నారు. 10 కిలోమీటర్ల రోడ్డు ఉండగా అందులో కొంతభాగం ఇప్పుడు అభివృద్ధి చేస్తున్నారని చిన్న చిన్న గోతులు ఉన్న రోడ్డుపై కూడా ఒక లేయర్ తారు వేస్తే పూర్తిగా రోడ్డుపై గోతులు ఉండవని ప్రజలు పేర్కొంటున్నారు. రోడ్డుకు నిధులు మంజూరు చేయించిన మంత్రికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

గౌతు లచ్చన్న జయంతి వేడుకలు

● నివాళులర్పించిన ఎమ్మెల్యే, ప్రముఖులు



లచ్చన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : ప్రజాసేవలోనే జీవితం గడిపి దేశ వ్యాప్తంగా సర్దార్ బిరుదాంకితులుగా నిలిచిన గౌతు లచ్చన్న చిరస్మరణీయులని ఎమ్మెల్యే కొండయ్య పేర్కొన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సర్దార్ జయంతి వేడుకలకు మున్సిపల్ ఛైర్మన్ సాంబశివరావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత సాన్నిహిత్యంతో మెలిగి బలహీన వర్గాలలో ఉండి కూడా బలమైన నాయకులుగా గుర్తింపు సాధించారని చెప్పారు. బడుగు, బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా ఉండి పోరాటాలు సాగించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సూరగాని లక్ష్మీ, టీడీపీ నాయకులు నరసింహారావు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్టూరు : సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతిని శనివారం మండలంలోని కోలలపూడి గ్రామంలో గౌడ కమ్యూనిటీ హాల్‌లో గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.సతీష్ కుమార్, సూరగాని గంగారావు, తాతా హనుమంతరావు, కృష్ణయ్య, యడవల్లి వీరనారాయణ, సాంబయ్య, కోటయ్య పాల్గొన్నారు.

సేవలతోనే సంపూర్ణ ఆనందం

దేశాయిపేట(చీరాల), ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : మానవతా దృక్పథంతో నిర్వహించే సేవలతోనే సంపూర్ణ ఆనందమని ఎమ్మెల్యే కొండయ్య చెప్పారు. శనివారం వేటపాలెం మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ నీలకంఠాపురంలో అనాథాశ్రమం 30వ వార్షికోత్సవం, ఆదరింపు సత్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సత్రం వ్యవస్థాపకులు మల్లేశ్వరరావు, గుత్తి విశ్వేశ్వరరావులను అభినందించారు. గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. పారిశుధ్య నిర్వాహకులకు నిత్యావసరాలు అందజేశారు.

మెరిట్‌తోనే ప్రైవేటు సంస్థలకు మనుగడ

ప్రైయివేట్ విద్యా సంస్థలకు మెరిట్‌తోనే మనుగడ అని ఎమ్మెల్యే కొండయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక పద్మశాలీయ కళ్యాణ మండపంలో అపుస్మ52వ వార్షికోత్సవం వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చిన్నారుల భవితవ్యమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రయివేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు కూడా తల్లికివందనం అందించి ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రతినిధులు థాంక్యూ సిఎం ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సాంబశివరావు, ఏఎంసీ ఛైర్మన్ జనార్ధనరావు, హ్యాండ్‌లూమ్ ఛైర్మన్ హేమలత, నాసిక వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలు మెచ్చిన 'స్త్రీశక్తి' పథకం

● ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్న వనితలు ● ఆర్థికభారం తగ్గుతుందంటూ హర్షం

ఇంకొల్లు, ఆగస్టు 16,(ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఉచిత బస్సు ప్రయాణంతో అతివల మొముల్లో ఆనందం కనిపిస్తోంది. ఆగస్టు 15న సిఎం చంద్రబాబు నాయుడు స్త్రీశక్తి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించగా రెండవరోజు 16న ఉచితంగా బస్సులో ప్రయాణించిన మహిళలు సంతృప్తి వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబుతో పాటు కూటమి నేతలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. బస్సులో ప్రయాణం పూర్తిగా ఉచితం అని తెలుసుకున్న వృద్ధ మహిళలు అవాక్క య్యారు. ఈ పథకం మహిళలకు ఎంతో మేలు చేస్తోందని ఆనందం వ్యక్తపరుస్తున్నారు.

చిరువ్యాపారం చేసుకునే మహిళలు, విద్యార్థినులకు, వృద్ధులకు, వివిధ రంగాలలో ఉన్న మహిళకు ఈ స్త్రీశక్తి పథకం ఎంతో ఉపయోగకరంగా ఉండడంతో పాటు ఆర్థికంగా ఊతం ఇస్తుందని భావిస్తున్నారు. దీంతో ఎన్నడూ లేని విధంగా శనివారం ఇంకొల్లు బస్టాండు మహిళా ప్రయాణికులతో కళకళలాడుతూ కనిపించింది.



ఇంకొల్లులో స్త్రీశక్తి ఉచిత బస్సును ప్రారంభించిన నేతలు

మందుల ఖర్చులకు ఉపయోగపడ్డాయి



గుంటూరు హాస్పిటల్‌కు వెళ్లి చూపించుకునేందుకు ఉచిత బస్సు చాలా ఉపయోగంగా ఉంది. గతంలో రూ. 500 నుండి 600 ప్రయాణపు ఖర్చులు అయ్యేవి. ప్రస్తుతం ఈ పథకంతో ఆ డబ్బులు మిగిలాయి. వాటిని మందులకు వినియోగించుకొనే అవకాశం దక్కింది.

దార్ల మరియమ్మ, వృద్ధురాలు

పాపను చూసిరావడానికి ఉపయుక్తం



మా పాప దూరప్రాంతంలో చదువుకుంటోంది. గతంలో రెండు నెలలకు ఒకసారి పిల్లలను చూసేందుకు వెళ్లే వాళ్లం. స్త్రీశక్తి పథకంతో వీలున్నప్పుడు వెళ్లివచ్చే సౌకర్యం ఉంది. ఈ పథకం ఎంతో ఉపయోగంగా ఉంది.మిగిలిన ఈ డబ్బులు కుటుంబ అవసరాలకు వాడుకునే వెసులుబాటు వచ్చింది.

అనంతు గాయత్రి, గృహిణి

విద్యార్థులకు ఉపయోగకరం



నేను నూజివీడులో ట్రిపుల్‌ఐటీలో చదువుతున్నాను. గతంలో నూజివీడు వెళ్లి తిరిగి రావాలంటే రూ.700 వరకు బస్సు చార్జీలు ఖర్చు పెట్టాల్సి ఉండేది. ప్రస్తుతం ఈ పథకంతో దూరప్రాంతంలో చదువుకునే పేద విద్యార్థినులు మరింత ప్రయోజనం చేకూరుతోంది.

జె.లక్ష్మీహర్షిత ట్రిపుల్‌టీ విద్యార్థిని

ధైర్యంగా వ్యాపారం చేసుకుంటున్నా..



మాది చీరాల దగ్గరలో పాపాయపాలెం. నిత్యం చీరాలలో పండ్లు కొనుగోలు చేసుకొని ఇంకొల్లు చుట్టుపక్కల గ్రామాలలో అమ్ముకుంటూ జీవనం సాగిస్తుంటాను. రోజు ప్రయాణపు ఖర్చులు రూ.150 వరకు అవుతాయి. చంద్రబాబు ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణంతో నిత్యం రూ.150 అదనంగా మిగులుతాయి.

నక్కల వెంకటేశ్వరమ్మ, పండ్ల వ్యాపారి

వందమందికి పైగా ప్రయాణించారు



చీరాల డిపో బస్సు బాపట్ల నుండి అద్దంకి వరకు శనివారం ఒక్క ట్రిప్పు నడపగా సుమారు వంద మందికి పైగా మహిళలు ఉచితంగా స్త్రీశక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

బాబు, ఆర్టీసీ బస్సు కండక్టర్

అట్టహాసంగా షటిల్ టోర్నమెంట్ ప్రారంభం

● ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయిలో పోటీలు
● హోరాహోరీ తలపడుతున్న క్రీడాకారులు

పర్చూరు, అగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : పర్చూరులోని ఎన్టీఆర్ క్రీడాస్టేడియంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసిన మెన్స్ డబుల్ షటిల్ టోర్నమెంట్ పోటీలు శనివారం అట్టహాసం ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ బ్యాట్మింటన్ అసోషియేషన్ ఎగ్జిక్యూటీవ్ సభ్యుడు, జిల్లా కార్యదర్శి పావులూరి విజయ కృష్ణ హాజరయ్యారు. వివిధ గ్రామాల నుండి 43 జట్ల క్రీడాకారులు పోటీలో తలపడ్డారు. పోటీలు ప్రారంభించిన అనంతరం విజయకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు కోట్లు వెచ్చించి ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను నిర్మించడం హర్షణీయ మన్నారు. మానసిన ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదం పడతాయన్నారు. అనంతరం ఆయన్ను అదనపు ప్రభుత్వ న్యాయవాది కొల్లా నరేంద్ర కుమార్, పోటీల నిర్వహకులు తంగెళ్ల మల్లికార్జునరావులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విజమూరి రాంబాబు, చెరుకూరి చింపయ్య, రామోజీ వెంకట రవికుమార్, పఠాన్ బాజీ తదితరులు పాల్గొన్నారు.



తలపడుతున్న క్రీడాకారులు

పోటీలను తిలకించేందుకు పెద్దఎత్తున క్రీడాకారులు, క్రీడాభిమానులు తరలి రావడంతో ప్రాంగణం కిక్కిరిసింది. నిర్వాహకులు తగు ఏర్పాట్లు చేశారు.

శాస్త్రోక్తంగా వీరభద్రుని ప్రతిష్ఠా మహోత్సవాలు

పంగులూరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): పంగులూరులో శనివారం చిలుకూరి వారి వంశదేవర భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలు, హోమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ వేముల శ్రీహరి రుత్వికుల బృందం ఆధ్వర్యంలో శనివారం ఉదయం అనుస్టానములు, నిత్యార్చనలు, ఆవాహన, దేవతాహోమములు నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో మేళతాళాలతో ఖడ్గవీరంగ ప్రదర్శనలతో దేవతా మూర్తుల ఊరేగింపు, ధాన్యాదివాసము చేశారు. ఈ పూజా కార్యక్రమాలలో చిలుకూరి వంశస్తులు సతీసమేతంగా పాల్గొన్నారు.

నేడు యంత్ర, విగ్రహ ప్రతిష్ఠలు

పంగులూరులో నూతనంగా నిర్మించిన ఆలయంలో చిలుకూరివారి వంశదేవర భద్రకాళీసమేత వీరభద్ర స్వామి విగ్రహప్రతిష్ఠా మహోత్స వం ఆదివారం ఉదయం 10:20 గంటలకు నిర్వహించనున్నారు. అనంతరం శాంతిహోమం, పూర్ణా హుతి, శాంతికళ్యాణం నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసింది.



విశేష పూజలు చేస్తున్న భక్తులు, రుత్వికుల బృందం

ఏబీసీపై శ్లాబు దశలో వంతెన నిర్మాణం

నెలాఖరుకు నీటిని విడుదల చేసేలా ఏర్పాట్లు

బల్లికురవ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వల్లాపల్లి సమీపంలోని అద్దంకి బ్రాంచ్ కాలువపై నిర్మాణంలో ఉన్న వంతెన పనులు శ్లాబు దశకు చేరాయి. శిథిలావస్థకు చేరిన ఏబీసీ వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ.2 కోట్ల నిధులను మంజురు చేసింది. ఈ నిధులతో ఏబీసీ కాలువపై 20 రోజుల నుంచి పనులు కొనసాగుతున్నాయి. వంతెన పనుల జరుగుతున్న నేపథ్యంలో ఏబీసీ కాలువకు నీటి విడుదల కూడా నిలిపివేశారు. నాలుగు రోజుల నుంచి వంతెనపై శ్లాబు వేసేందుకు ఇనుము పరిచే పనులు శరవేగంగా చేపడుతున్నారు. మరో వారం రోజుల్లో వంతెన శ్లాబు పూర్తి చేసి ఈ మాసాంతానికి కాలువలకు నీటిని విడుదల చేసేలా అధికారులు పనులు చేయిస్తున్నారు. పనులు అయ్యాక డైవర్షన్‌ను తొలగించి నీటిని యధావిధిగా విడుదల చేసి రాకపోకలు మాత్రం కొమ్మినేనివారిపాలెం మీదుగా వెళ్లేలా చర్యలు చేపడుతున్నారు.



శ్లాబు దశలో ఉన్న వంతెన నిర్మాణ పనులు

పురాతన వ్యవసాయ పద్ధతులతో రైతులకు మేలు

పందిళ్లపల్లి(చీరాల), ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : పురాతన వ్యవసాయ పద్ధతులలో రైతులు పంట సాగు చేయడం భూమికి, రైతులకు శ్రేయస్కరమని ప్రిపేర్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అన్నారు. శనివారం వేటపాలెం మండలం పందిళ్లపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం, పురాతన పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈక్రమంలో చీరాల, వేటపాలెం, చినగంజాం మండలాలకు సంబంధించిన 35 మంది రైతులను వలంటీరులుగా నియమించి అవగాహనలు కల్పించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎస్‌వీ.రమణారెడ్డి, వెంకటేశ్వర్లు, రవిచంద్ర, ఆషా, హెబ్సిబా, మెర్సీ మంజుల, రాజకుమారి, స్వాతి, మయూరి, భవానీ, దేవమణి, రైతులు పాల్గొన్నారు.

దేవదాయశాఖ భూమిగా నమోదుతో ఇక్కట్లు

● నిలిచిన రిజిస్ట్రేషన్లు ● మంత్రి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లిన ప్రజలు

అద్దంకి, ఆగస్టు16 (ఆంధ్రజ్యోతి): పూర్వ కాలం నుంచి అన్నిరకాల అమ్మకాలు, కొనుగోలు జరుగుతున్న స్థలాల రిజిస్ట్రేషన్లు గత నాలుగైదు నెలలుగా నిలిచిపోవడంతో అద్దంకి పట్టణంలోని కాకానిపాలెం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఉత్తర అద్దంకి రెవెన్యూ పరిధిలోని 1038 సర్వే నంబరులో మొత్తం 73.24 సెంట్లు భూమి ఉంది. అందులో 4-49 ఎకరాల భూమి దేవాదాయ శాఖ కు చెందినది కాగా, మిగిలిన 68-75 ఎకరాల భూమిలో నివాసగృహాలు, ఖాళీ స్థలాలు ఉన్నాయి. గ్రామ కంఠంగా ఉండడంతో తరతరాలుగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. అయితే గత మూడు, నాలుగు నెలల నుంచి రిజిస్ట్రేషన్లు నిలిపివేశారు. అధికారులను సంప్రదించగా 1038 సర్వేనంబరులో దేవాదాయశాఖ భూమి ఉండడంతో ఆ సర్వేనంబరులో మొత్తం రిజిస్ట్రేషన్లు పూర్తిగా నిలిపివేసినట్లు చెప్పడంతో ఆ పరిధిలోని కాకానిపాలెం, భవానిసెంటర్, దూదేకులపాలెం తదితర ప్రాంత ప్రజలు ఒక్కసారిగా అవాక్కయ్యారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ ద్వారా కూడా తెలియజేసినట్లు తెలిపారు. శుక్రవారం రా త్రి అద్దంకి వచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టిసి స్థానికులు ఈ విషయాన్ని తీసుకు పోయారు. దీంతో వెంటనే రెవెన్యూ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. కొనుగోలు, అమ్మకాలు నిలిచిపోవడంతో నగదు అత్యవసరమైన కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారు.

ఊరచెరువులో ఆక్రమణలు తొలగించండి

● ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు

అద్దంకి,ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): అద్దంకి పట్టణంలో అంతర్భాగంగా ఉన్న ఊరచెరువులో ఆక్రమణలు తొలగించాలని హైకోర్టు తీర్పు ఇచ్చినట్లు దామావారిపాలెం రైతులు తెలిపారు. ఉత్తర అద్దంకి రెవెన్యూ పరిధిలోని సర్వేనంబరు 95లో 121.50 ఎకరాల ఊరచెరువు ఉంది. అయితే చెరువులో కొంత భాగం ఆక్రమించి ఇళ్ల భవనాల నిర్మాణం చేపట్టారు. దీంతో చెరువులో ప్రస్తుతం సగం భాగం మాత్రమే మిగిలింది. ఆయా ప్రాంతాల నుంచి వెలువడే మురుగు నీరు మొత్తం చెరువు లో కలుస్తోంది. దీంతో చెరువునీరు కలుషితం అవుతుంది. చెరువుకు వచ్చే వాగులు కూడా ఆక్రమణకు గురికావడంతో వర్షాలు పడ్డ సమయంలో కూడా చెరువుకు నీరు చేరడం లేదు. ఈ క్రమంలో దామావారిపాలేనికి చెందిన పలువురు రైతులు కోర్టును ఆ శ్రయించారు. దీంతో ఆక్రమణలు తొలగించమని 2024లో హైకోర్టు లో ఉత్తర్వులు వచ్చాయి. అయితే ఆ క్రమణల తొలగింపుపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవటంతో రైతులు హైకోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు చేశారు. దీంతో ఈ కేసును విచారించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధిరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి రవి చీమలపాటి లు ఈ నెల 6న ఊరచెరవులో తీర్పు వెల్లడించారు. ఆ క్రమణలు తొలగింపు చేయాలని తీర్పు నిచ్చినట్లు రైతులు తెలిపారు. అధికారులు వెంటనే ఆక్రమణలు తొలగింపునకు చర్యలు చేపట్టాలని రైతులు కోరతున్నారు. ఈ విషయమై తహసీల్దార్ శ్రీచరణ్‌ను వివరణ కోరగా హైకోర్టు తీర్పు వచ్చినట్లు సమాచారం అందిందని, అయితే ఇంకా ఉత్తర్వులు అందలేదని, ఉత్తర్వులు అందిన వెంటనే ఆక్రమణల తొలగింపునకు ఆక్రమణదారులకు నోటీసులు ఇస్తామన్నారు.

పాఠశాలకు పోడియం బల్ల బహూకరణ

బల్లికురవ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వల్లాపల్లి ఉన్నత పాఠశాలకు అదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి, ఉపాధ్యాయుడు చింతల సుబ్బారావు సమావేశాల నిర్వహణకు ఉపయోగించే పోడియం బల్లను శనివారం బహూకరించారు. రూ. 30 వేల విలువైన బల్లను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా పాఠశాలకు తాను చదివిన పాఠశాలకు ఇవ్వడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు సుబ్బారావు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు చింతల రామారావు, ప్రదానోపాధ్యాయులు ఉదయభాస్కర్ తదతరులు పాల్గొన్నారు.



పాఠశాలలో ఏర్పాటు చేసిన పోడియం



పాఠశాలకు బీరువాల అందజేత

వితరణ చాటిన పూర్వవిద్యార్థులు

పంగులూరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): తాము చదువుకున్న పాఠశాలకు రూ.2 లక్షల విలువైన పది బీరువాలను బహూకరించి, చందలూరు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు దాతృత్వం చాటారు. పాఠశాల పూర్వవిద్యార్థులు.1990-95 బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు జూన్‌మాసంలో పాఠశాలలో సమావేశమయ్యారు. చదువుకున్న పాఠశాలకు తమవంతు సహకారం అందిచాలని సంకల్పించారు. పాఠశాలకు ఏమి అవసరమో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అందరి భాగస్వామ్యంతో రెండులక్షల విలువైన ర్యాక్‌లతో కూడిన పది బీరువాలను పూర్వవిద్యార్థి చిలుకూరి లక్ష్మీకాంతయ్య తన సహమిత్రులతో కలసి వాటిని స్వాతంత్ర్య దినోత్సవ వేడుక సందర్భంగా ఉపాధ్యాయులకు అందజేశారు. పాఠశాలకు బీరువాలను సమకూర్చిన పూర్వవిద్యార్థులకు ఎస్ఎంసీ గొట్టిపాటి హరికృష్ణ, హెచ్.ఎం.గిరిజ, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.



పూర్వ విద్యార్థులు బహూకరించిన బీరువాలు

జెండా చెట్టు అరుగు అభివృద్ధి

బల్లికురవ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వైదన గ్రామంలో ప్రజలకు జెండా చెట్టు అరుగు ల్యాండ్ మార్కుగా ఉంది. రావిచెట్టు కింద ఉన్న ఈ అరగు అధ్వానంగా ఉండగా, గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కుమారుడు టీడీపీ యువనేత పోగుల కృష్ణ తన సొంత నిధులతో అభివృద్ధి పరిచాడు. గ్రానైట్ రాయితో అరుగును పునర్నిర్మించడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ చెట్టుకింద ప్రజలు కూర్చొని చర్చించుకుంటూ ఉంటారు.వేసవి కాలంలో అయితే జెండా చెట్టు కింద పదుల సంఖ్యలో ప్రజలు కుర్చొని వేసవి నుంచి సేదతీరుతుంటారు.



జెండాచెట్టు అరుగు

తోటవారి సత్రం పునర్నిర్మాణానికి నిధులు మంజూరు

చినగంజాం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : చినగంజాంలోని తోట వారి సత్రం పునర్నిర్మాణానికి దేవదాయశాఖ రూ.5 లక్షలను మంజూరు చేసినట్లు దేవదాయ శాఖ ఈవో మీనిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. తోటవారిసత్రం స్థలంలో నూతనంగా రెండు గదులను నిర్మించేందుకు శనివారం మార్కింగ్ ఇచ్చారు. గ్రామంలో 1953వ సంవత్సరం లో తోటవారిసత్రాన్ని నిర్మించారని, ఇటీవల కాలంలో సత్రం శిథిలావస్థకు చేరడంతో తొలిగించినట్లు ఈవో మీనిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. గ్రామంలోని అన్ని వర్గాల వారు ఉపమోగించుకునేందుకు వీలుగా ఓపెన్ కల్యాణ మండపం నిర్మించనున్నట్లు తెలిపారు. రెండు గదులు నిర్మించేందుకు గుంటూరు ఎండోమెంట్ విభాగం డీఈ, ఏఈలు మార్కింగ్ ఇచ్చినట్లు తెలిపారు. దేవదాయ శాఖలో ఉన్న తోటవారి సత్రం నిధులు రూ.5 లక్షలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సహకారంతో మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు టీ.జయరావు, సందు శ్రీనివాసరావు, మోటుమర్రి రామసుబ్బారావు, నరహరి శ్రీనివాసరావు, పల్లపోలు లక్ష్మీనారాయణ, వలివేటి వెంకటరామానుజం, గంటా వెంకటనారాయణ , షేక్ ఖాదర్‌బాష, షేక్ నబీషా, షేక్ అన్వర్‌భాష, బెల్లంకొండ రమేష్‌బాబు, కోట శివరామకృష్ణ, గంటా నరసింహారావు, షేక్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.




మార్కింగ్ కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న ఈవో, స్థానిక నేతలు

'ఉచిత బస్సు' హామీని నెరవేర్చిన ప్రభుత్వం

బల్లికురవ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం చేసే హామీని ఇచ్చి మాట నిలబెట్టుకోందని ప్రతిఒక్కరు ఈ అవకాశాన్ని సద్వియెగం చేసుకోవాలని టీడీపీ నేతలు కోరారు. శనివారం మండలంలోని కొమ్మినేనివారిపాలెం మీదుగా ప్రయాణం చేసే రెండు ఆర్టీసీ బస్సులకు టీడీపీ నేతలు ఆరటి తోరణాలను కట్టి బస్సులకు పూలు వేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన స్త్రీ శక్తి పథకాన్ని వారు ప్రారంభించారు. ఇప్పటికే పింఛన్ల పెంపు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలెండర్లు, అన్న క్యాంటీన్లు, అధ్వాన్న స్థితిలో ఉన్న రోడ్లకు మర్మత్తులు వంటి హామీలను అమలు చేసిందని ప్రజలు అందరు సంతోషంగా ఉన్నారని వైసీపీ పార్టీ చేస్తున్న విష ప్రచారాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ కొమ్మాలపాటి రామారావు, సభ్యులు దివ్వె రాధాకృష్ణ, నేతలు ఏల్చూరి శ్రీనివసారావు, కొమ్మినేని బాబురావు తదితరులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి



'సోమశిల'లో 46.670 టీఎంసీలు

అనంతసాగరం ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయానికి ఎగువ నుంచి శనివారం 24,021 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. దీంతో డ్యాంలో 46.670 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు అధికారులు తెలిపారు. దిగువ డెల్టాకు 1,850, వరద కాలువకు 8,100, ఉత్తర కాలువకు 340 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.



'కిల్కారి' సేవల్లో 9వ స్థానం

- మొబైల్ యాప్ వల్ల ఎన్నో ఉపయోగాలు
- ఆశాలతో గర్భిణుల సమాచారం నమోదు
- ఇతర వైద్య సేవలపై వాయిస్ మెసేజ్
- అమలుపై అధికారుల నిర్లక్ష్యం
- తాజాగా ప్రభుత్వం వివరాల వెల్లడి

8 లో..

చలో కరేడుకు అనుమతి లేదు

- 30 పోలీసు యాక్టు అమలులో ఉంది
- బయటి వ్యక్తులను గ్రామంలోకి రానివ్వం
- కందుకూరు డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం

- వివరాలు 8లో

గౌతు లచ్చన్న జీవితం నేటితరానికి ఆచరణీయం

- వివరాలు 8లో



స్త్రీశక్తి.. సంబరం

ఆర్టీసీలో ఉచిత ప్రయాణంపై అతివల ఆనందం

భలే ఉందయ్యా.. ఆర్టీసీ బస్సులో ఉచితంగా తిరుగుతామని కలలో కూడా అనుకోలేదు. ఊళ్లకు, గుళ్లకు చార్జీలు లేకుండా వెళ్లొస్తాం. మాలొంటోళ్లకే కాదు.. చదువుకునే అమ్మాయిలకు, చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకోనే వాళ్లకి, వ్యాపారులకు 'స్త్రీశక్తి' పథకం బాగా ఉపయోగపడుతుందయ్యా.' అంటూ నారీమణులు ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం ఈ పథకం ప్రారంభమైంది. శనివారం అత్యధిక శాతం మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఎవరినోట ఉన్నా ఉచిత ప్రయాణం గురించే చర్చ జరిగింది. మహిళలకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందంటూ ఆనందం వ్యక్తం చేశారు. అలాంటి వారిని ఆంధ్రజ్యోతి పలకరించింది.



• తొలిరోజు 3,555 మంది..

స్త్రీశక్తి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం సాయంత్రం 5 గంటల తర్వాత ప్రారంభించింది. అప్పటి నుంచే బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభమైంది. తొలిరోజు జిల్లాలోని ఏడు డిపోల పరిధిలో 3,555 మంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఆత్మకూరు డిపో పరిధిలో 603, కందుకూరులో 799, కావలిలో 609, నెల్లూరు-1లో 654, నెల్లూరు-2లో 584, రాపూరులో 142, ఉదయగిరి డిపో పరిధిలో 164 మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం రూ.1,34,787 లక్షల నగదు ఆర్టీసీ సంస్థకు చెల్లించాల్సి ఉంది. ఇక రెండవరోజు శనివారం సాధారణం కంటే 11 శాతం ఓఆర్ పెరిగింది.

- నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట, ఆంధ్రజ్యోతి)



శార్జీల బాదే లేదు.. శానా సంతోసం!

మాలాంటి పేదోల్లకు 'స్త్రీశక్తి' పథకం వల్ల శానా మేలు జరుగుతాంది. ఇంతకుముందు యాటికన్నా పయానం కావల్లంటే.. 'లెక్క లేదే.. ఎట్లబ్బా..' అని ముందూ ఎనక ఆలోసించేటోల్లం. ఇబ్బుడు ఆ బాదే లేదు. ఆర్టీసీ బస్సెక్కి యా ఊరికి గావల్లంటే ఆ ఊరికి ఎల్లిపావచ్చు. శానా సంతోసంగా ఉండాది. అన్ని రేట్లు శానా పెరిగిపొయిండాయి గదా.. శార్జీ ల్యాకపోతే.. సగం లెక్క మిగిలిపొయినట్లే. సెందరబాబు సారు సల్లంగుండల్ల. ఎవురు ఎట్ల పొయినా.. పెబుత్వానికి మాత్తరం ఆడోల్లందరం అండగా నిలబడతాం.

- ఎన్.సుశీలమ్మ, తిరుమలమ్మపాళెం, వెంకటాచలం మండలం



చదువు మరింత సజావుగా సాగుతుంది

నేను నెల్లూరులోని డీకేడబ్ల్యూ కళాశాలలో డిగ్రీ చదువుతున్నాను. ప్రతి సంవత్సరం బస్సు పాస్ కోసం చాలా ఖర్చయ్యేది. ప్రస్తుతం ఉచిత బస్సు వల్ల నాలాంటి ఎంతో మంది పేద విద్యార్థినులకు మేలు జరుగుతుంది. చదువు కూడా మరింత సజావుగా సాగుతుంది. ఆర్టీసీ బస్సులో ఇలా ఉచితంగా ప్రయాణం చేస్తానని నేనెప్పుడూ ఊహించలేదు. చాలా సంతోషంగా ఉంది.

- నెల్లిపూడి హర్షిత, డిగ్రీ విద్యార్థిని, వెంకటాచలం



రూ.500 మిగిలిందయ్యా

ఆర్టీసీ బస్సుల్లోని ప్రతి మహిళ ముఖంలో ఆనందమే. నేను బాకరావుపేట నుంచి నెల్లూరుకు వెళ్తున్నాను. ఒక్కసారి మా ఊరినుంచి నెల్లూరుకు రానుపోను రూ.500 చార్జీ ఖర్చు మిగులుతుంది. స్త్రీశక్తి పథకంతో ప్రతి కుటుంబానికి ఎంతో మేలు చేకూరుతుంది.

- కృష్ణవేణి, బాకరావుపేట



నెల్లూరు నగరంలోని ఇస్కాన్‌సిటీలో ప్రత్యేక అలంకరణలో మూలవిరాట్‌లు

గోకులకృష్ణా.. గోపాలకృష్ణా...!

• వేడుకగా కృష్ణాష్టమి

ముద్దులొలికే చిన్ని కృష్ణుడి జన్మాష్టమిని జిల్లావాసులు ఉత్సాహంగా జరుపుకున్నారు. శివ-కేశవ ఆలయాల్లో కృష్ణ భగవానుడికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిగాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇతర ప్రముఖుల్లో ఆలయాల్లో ఉత్సవర్లను దర్శించుకు న్నారు. సాయంత్రం ఉట్టి మహోత్సవం ఉత్సాహంగా జరిగింది. ఆయా కార్యక్ర మంలో చిన్నారులు కృష్ణుడు, బలరాముడు, సుభద్ర, గోపికల వేషధారణలతో ఆకట్టు కున్నారు. నెల్లూరులోని ఇస్కాన్ మందిరంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇస్కాన్ మందిరం అధ్యక్షుడు డాక్టర్ సుఖదేవ స్వామి ఆధ్వర్యంలో ఉదయం రాధాకృష్ణులకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరిగాయి. జగన్నాథ్, సుభద్ర, బలరాములకు ప్రత్యేక అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. కృష్ణాష్టమి వైభవంపై డాక్టర్ సుఖదేవస్వామి ప్రవచనం చేశారు. సాయంత్రం సావనీర్ ఆవిష్కరణ, శ్రీకృష్ణాష్టమి నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం, బాలకృష్ణుడికి ఊంజల్ సేవలు జరిగాయి. 108 వంటకాలతో స్వామివారికి నైవేద్య పూజలు జరిగాయి. రాపూరు మండలం పెంచలకోన క్షేత్రం లక్ష్మీనృసింహస్వామి శ్రీకృష్ణుడి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.

- నెల్లూరు, (సాంస్కృతికం)





ఇస్కాన్ మందిరంలో భక్తులు



నెల్లూరులో ఆకట్టుకున్న అలంకరణ

మరణంలోనూ వీడని స్నేహం

- రైలు డోరు నుంచి జారి పడి ఇద్దరు స్నేహితుల మృతి
- కన్నీరుమున్నీరుగా విలపించిన కుటుంబసభ్యులు
- ఆలస్యంగా వెలుగులోకి ఘటన

నెల్లూరు(క్రైం) ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మరణంలోనూ వారు స్నేహాన్ని వీడలేదు...స్నేహితుడి కుమార్తె ఫంక్షన్‌కు వెళుతూ ఇద్దరు మిత్రులు ప్రమాదవ శాత్తూ రైలు డోర్ నుంచి జారిపడి మృతి చెందారు.ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిం ది. రైల్వే పోలీసుల సమాచారం మేరకు, తిరుపతి జిల్లా గూడూ రు మండలం చెన్నూరుకు చెందిన పోలయ్య (24), అర్షద్ (19), వెంకటేష్ స్నేహితులు. పోల య్య ప్రైవేటు స్కూల్ వ్యాన్‌క్లీనర్‌గా, అర్షద్ మెకానిక్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. స్నేహితుడు తమ్ముడి కుమార్తె ఫంక్షన్ కోసం ఈ ముగ్గురూ ఈనెల 14న రైలులో విజయ వాడకు బయలుదేరారు. పోలయ్య, అర్షద్ బోగీ డోర్ వద్ద కూర్చుని మాట్లాడు కుంటున్నారు. నెల్లూరు కొండాయపాలెం గేటు సమీపంలో ప్రమాదవశాత్తూ వారిద్దరూ రైలులో నుంచి జారిపడ్డారు. కొద్ది సేపటి తర్వాత వెంకటేష్ వారి కోసం రైలులో చూడగా కన్పించలేదు. నెల్లూరు రైల్వేస్టేషన్‌లో రైలు దిగి వారి కోసం గాలించాడు. ఆచూకీ తెలియక పోవడంతో చెన్నూరుకు వెళ్లి జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు, స్నేహితులకు తెలియ చేశాడు. అందరూ కలిసి వారి కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో ఈనెల 15న నెల్లూరు కొండాయపాలెం గేటు సమీపంలో రైలు పట్టాలపై నుజ్జునుజ్జుగా మారిన మృతదేహాన్ని రైల్వే పోలీసులు గుర్తించారు. శనివారం సాయంత్రం కొండాయపాలెం గేటు సమీపంలో చెట్లలో దుర్గంధం వస్తుండటాన్ని రైల్వే సిబ్బంది గమనించారు. చెట్లలో పరిశీలించగా ఓ మృతదేహం కన్పించింది. విషయం తెలుసుకున్న బాధిత కుటుంబసభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతుడు అర్షద్‌గా గుర్తించారు. జీజీహెచ్ మార్చురీలో ఉంచిన మృతదేహాన్ని రైల్వే పోలీసులు చూపించగా పోలయ్యగా గుర్తించారు. మార్చురీ వద్ద మృతుల కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.



పోలయ్య (ఫైల్) | అర్షద్ (ఫైల్)


వర్క్‌ఫ్రం హోం...

మళ్లీ సర్వే

- గతంలో గుర్తించిన వారి విద్యార్హతల పరిశీలన
- సర్టిఫికెట్లన్నీ కౌశలం యాప్‌లో అప్‌లోడ్
- ఆ తర్వాత వివిధ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు

నెల్లూరు(హరనాథపురం), ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో వర్క్ ఫ్రం హోం సర్వేను కొత్తగా చేపడుతున్నారు. ఇంటి నుంచే పని విధానాన్ని ప్రోత్సహించి ఎక్కువ మందికి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చి ఏప్రిల్ నెలల్లో ఇంటింటి సర్వే చేయించింది. వివిధ విద్యార్హతలు కలిగిన 18 నుంచి 50 ఏళ్లలోపు వారి వివరాలు సేకరించారు. ఈ తొలివిడతలో సర్వేలో 7.48 లక్షల మంది ఏ పని లేనివారు ఉన్నారని గుర్తించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఇంటికి సచివాయ సిబ్బంది వెళ్లి వివరాలు సేకరించారు. అందులో ఉద్యోగం చేస్తున్నవారి కంటే ఖాళీగా ఉన్న వారి సంఖ్యే ఎక్కువగా ఉండటం ఆశ్చర్యం గొలిపింది. గతంలో చేసిన సర్వేలో వాస్తవాలు నిర్ధారించి ఇంటి నుంచే పనిచేసే (వర్క్ ఫ్రం హోం) అవకాశం కల్పించడానికి ప్రభుత్వ మళ్లీ కొత్తగా సర్వేను చేపట్టింది. గతంలో నిర్వహించిన సర్వేలో వర్క్ ఫ్రం హోంకు సుముఖత తెలిపిన వారిలో ఐటీఐ, డిప్లమో, డిగ్రీ ఆపై విద్యార్హతలున్న వారి పేర్లను ఆటోట్యాగ్ చేసి మండలాల వారీగా గ్రామ, వార్డు సచివాలయాలకు పంపుతారు. వీరి వివరాలను మళ్లీ కౌశలం మొబైల్ యాప్ ద్వారా సర్వే చేస్తారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది అర్హులైన వారి ధ్రువపత్రాలను పరిశీలించి, ఒరిజినల్ ధ్రువపత్రాలను యాప్‌లో నిక్షిప్తం చేస్తారు.

• జిల్లాలో ఇదీ పరిస్థితి



జిల్లాలో మొత్తం కుటుంబాలు 5,95,817 ఉండగా, జనాభా 25.67 లక్షలు ఉంది. 18-50 ఏళ్లలోపు వారు 12,92,756 మంది ఉన్నారు. గతంలో సర్వే పూర్తయిన వారు 12,92,007, వివిధ వృత్తుల్లో ఉన్నవారు 2,18,898 మంది ఉన్నారు. ఇంటి నుంచి పనిచేస్తున్న వారు 14,182 మంది ఉన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో 1,42,408 కుటుంబాలు ఉండగా, 18 నుంచి 50 సంవత్సరాలలోపు వారు 3,04,007 మంది ఉన్నట్లు గుర్తించారు. వీరిలో వివిధ రకాల పనులు చేస్తున్నవారు 60,548 మంది ఉండగా, వర్క్ ఫ్రం హోంలో 5,176 మంది ఉన్నారు. ఏ పని లేకుండా ఉన్నవారు కావలిలో 30,555 మది, బుచ్చిలో 24,178, పొదలకూరులో 24,178 మంది ఉన్నారు. అత్యల్పంగా సీతారాంపురంలో 6,602, వరికుంటపాడులో 8,422 మంది, దుత్తలూరులో 8,560 మంది ఉన్నట్లు గుర్తించారు.

• కొత్త సర్వే ఇలా...

జీఎస్‌డబ్ల్యుఎస్ ఎంప్లాయీస్ మొబైల్ అప్లికేషన్ ద్వారా వివరాలు సేకరిస్తున్నారు. గత సర్వేలో సేకరించిన జాబితాలో పేర్లు ఉన్న వారి ఆధార్, మొబైల్, ఈ మెయిల్ ఓటీపీ ద్వారా పకడ్బందీగా సర్వే చేపడుతున్నారు. విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లు, చదివిన సంవత్సరం, కోర్సు వివరాలు, వచ్చిన మార్కులు తదితరాలను పరిశీలిస్తారు. ఆ తర్వాత ధృవపత్రాలను కౌశలం యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. అర్హులందరికీ సాంకేతిక శిక్షణ అందించి పలు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది.



వెంగమాంబ పేరంటాలమ్మ ఆలయం

ప్లాస్టిక్ రహితంగా

ఆలయాలు

• అమలుకు పకడ్బందీ ప్రణాళికలు



ఉదయగిరి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఆలయ ప్రాంగణాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం విధించారు. ఈ నిబంధన పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర దేవదాయ శాఖ ఆదేశాలు జారీ చేయడంతో అమలుకు జిల్లా యంత్రాంగం ప్రణాళికలు రూపొందిస్తోంది. నర్రవాడలోని వెంగమాంబ పేరంటాలమ్మ ఆలయంతోపాటు జిల్లాలోని జొన్నవాడ, పెంచలకోన, బిట్రగుంట, గొలగమూడి, మాలకొండ నెల్లూరులోని రాజరాజేశ్వరిదేవి, రంగనాయకుల స్వామి తదితర ఆలయాలకు భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. అదేస్థాయిలో ప్లాస్టిక్ వినియోగం కూడా ఉంటోంది. ఆలయాలకు వచ్చే భక్తులు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించకుం డా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయనున్నారు. అన్న ప్రసాదానికి అరిటాకు, ప్లాస్టిక్ రహిత వాటిల్లో అందించేందుకు చర్యలు తీసుకొంటున్నారు. స్వామి వారి ప్రసాదం, ఇతరత్రా వాటిని భక్తులకు అందించేందుకు ఆకులతో తయారు చేసిన ప్లేట్లను ప్రవేశపెట్టనున్నారు. ముఖ్యంగా 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉండే ప్లాస్టిక్ సంచుల వినియోగం పూర్తిగా నిలిపివేసి వాటి స్థానంలో సులువుగా మట్టిలో కలసిపోయే నార, వస్త్రం, కాగితం సంచులను వినియోగంలోకి తేనున్నారు. అలాగే ఆలయ ప్రాంగణాల్లో ప్లాస్టిక్ నిషేధం అమలుపై బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించనున్నారు.

అమలుకు చర్యలు

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఒక్కసారి వాడి పడేసే ప్లాస్టిక్ నిషేధం అమలుకు చర్యలు తీసుకుంటాం. వాటర్ ప్యాకెట్లు, నీళ్ల సీసాల వినియోగం లేకుండా చూస్తాం. ప్లాస్టిక్ వినియోగంపై కలిగే అనర్థాలను భక్తులకు అవగాహన కల్పించడంతోపాటు ఆలయ పరిసర ప్రాంతాల్లో బోర్డులు ఏర్పాటు చేస్తాం.

- వెట్టిగుంట ఉషశ్రీ, ఈవో, నర్రవాడ

మాలకొండకు పోటెత్తిన భక్తులు

• ప్రత్యేక దర్శనానికి 3 గంటల సమయం

వలేటివారిపాలెం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : మాలకొండ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి శనివారం భక్తులు పోటెత్తారు. స్వామివారి ప్రత్యేక దర్శనానికి సుమారు 3 గంటలకుపైగానే సమయం పట్టింది. తెల్లవారుజాము నుంచే క్యూలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. శుక్ర, శని, ఆదివారాలు సెలవు రోజులు కావడం, శ్రావణమాసంలో 3వ శనివారం కావడంతో మాలకొండకు భక్తులు తరలివచ్చారు. భక్తులు ఇబ్బందులు పడకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కాగా, శనివారం భక్తుల నుంచి రూ.16,30,248 ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎస్.చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా అన్నదానం ద్వారా రూ. 6,26,957, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.5,52,900, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.2,80,960 ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు.

చికెన్ ధరలు
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	123
స్కిన్ చికెన్	224
స్కిన్‌లెస్	250

కోడిగుడ్ల ధర (100): 520

న్యూస్ బాక్స్

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

లింగసముద్రం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి) : లింగసముద్రం, మొగిలిచెర్ల, చినపవని గ్రామాలలోని విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు మండల విద్యుత్ ఏఈ షేక్ ఫిరోజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. లింగసముద్రం సబ్‌స్టేషన్ వద్ద రెండు చిన్న టవర్ల ఏర్పాటుతో పాటు 33 కేవీ విద్యుత్ లైన్ మెయింటెనెన్స్ పనుల కారణంగా ఈ విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్టు ఆయన తెలిపారు. ప్రజలు ఈ అంతరాయాన్ని గమనించి విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

బార్ లైసెన్సుల జారీకి రేపు నోటిఫికేషన్


మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు

కందుకూరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): కందుకూరు పట్టణంలో ఉన్న మూడు బార్లకు లైసెన్సుల జారీకి ఈనెల 18న నోటిఫికేషన్ విడుదలవుతుందని ఇంచార్జి ఎక్సైజ్ సీఐ ఎస్. శ్రీనివాసులు తెలిపారు. శనివారం సాయంత్రం బార్ అండ్ రెస్టారెంట్ల నిర్వాహకులతో ఆయన సమావేశమై లైసెన్సుల జారీ విధివిధానాలను వివరించారు. బార్‌లకు లైసెన్సు ఫీజు ఏడాదికి రూ.55 లక్షలుగా నిర్ణయించి ఆరువిడతల్లో చెల్లించే వెసలుబాటు కల్పించారని, బార్‌లు పనిచేసే వేళలను కూడా పెంచి ఉదయం పదిగంటల నుంచి అర్థరాత్రి 12 గంటల వరకు అనుమతి ఇచ్చారని వివరించారు. బార్ లైసెన్సు కోసం దరఖాస్తు చేయాలంటే రూ.5 లక్షలు డిపాజిట్ చెల్లించాలని, కనీసం నాలుగు దరఖాస్తులు వస్తేనే లాటరీ పద్ధతి అమలు చేయనున్నందున ఈ వెసలుబాటును ప్రస్తుత లైసెన్సీలు సద్వినియోగం చేసుకోవాలని సీఐ సూచించారు.

ఎస్ఎఫ్ఐ మాజీ మహిళా నేత మృతికి సంతాపం

కావలి, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): జవహర్ భారతి పూర్వ విద్యార్థిని, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకురాలు వేదవతి కావలి కోఆపరేటివ్ కాలనీలోని వారి నివాసంలో అనారోగ్యంతో మృతి చెందారు. సీపీఎం దాని అనుబంధ సంస్థల నాయకులు శనివారం ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వేదవతి జవహర్‌భారతికళాశాలలో చదువుకునే రోజులలో ఎస్ఎఫ్ఐలో చురుగ్గా పనిచేయటమే కాక విద్యార్థిసంఘాల ఎన్నికల్లో లేడీ రిప్రజెంటేటివ్‌గా పోటీ చేశారన్నారు. కాంట్రాక్ట్ అధ్యాపకులను పర్మినెంట్ చేయాలని వారి హక్కుల కోసం పోరాడార న్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మామిళ్లపల్లి మోహన్‌రావు, సీనియర్ నేత తాళ్లూరు మాల్యాద్రి, పట్టణ కార్యదర్శి పీ.పెంచలయ్య, కాంట్రాక్ట్ లెక్చరర్స్ యూనియన్ నాయకులు బీ.వెంకట్, కే.జాన్, యూటీఎఫ్ నాయకులు శ్రీదేవి, రమాదేవి, వెంకటరమణయ్య, డీవైఎఫ్ఐ నాయకుడు అడపాల సురేష్ సంతాపం తెలిపారు.


మండల పరిషత్ కార్యాలయం వద్ద ట్రంకురోడ్డులో ఆగిన వాహనాలు


శివాజీ సెంటర్‌లో ట్రంకు రోడ్డు వెంబడి పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాలు, కారు

కావలిలో ట్రాఫిక్ జఠిలం!

- అసలే ఇరుకు రోడ్లు.. ఆపై ఆక్రమణలు
- పార్కింగ్ స్థలాల కరువు
- అడ్డదిడ్డంగా వాహనాలు
- పట్టించుకోని పోలీసులు
- ప్రజలు, వాహనచోదకులకు ఇక్కట్లు

కావలి, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): కావలి పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు జఠిలమవుతోంది. అసలే ఇరుకు రోడ్లతో ఇబ్బందిపడుతుండగా ఆ రోడ్లు సైతం ఆక్రమణలకు గురవుతోన్నాయి. దీంతో దారులన్నీ కుదించుకుపోతున్నాయి. దీనితో పాటు పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో ఎక్కడపడితే అక్కడ అడ్డదిడ్డంగా వాహనాలు నిలుపుతుండడంతో నిత్యం ట్రాఫిక్ స్తంభిస్తోంది. అయినా మున్సిపల్ అధికారులు, పోలీసులు పట్టించుకోకపోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతోన్నారు. రోడ్ల ఆక్రమణలపై పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యమేమిటనేది ప్రజల్లో చర్చనియాంశం అయ్యింది.

● బ్రిడ్జి కూడలిలో ట్రాఫిక్ సమస్య

పట్టణ మధ్యలో ఉన్న రైల్వే ట్రాక్‌కు ఇరువైపులా ఉన్న ప్రజల రాకపోకలకు ఒకే ఒక


ఆర్వోబీ వంతెన నుంచి వచ్చే మార్గంలో అడ్డదిడ్డంగా నిలిపిన వాహనాలు

ఆర్వోబీ ఉంది. దీనికి తోడు కావలి-దుత్తలూరు జాతీయ రహదారి వైపునకు రాకపోకలు సాగించే వాహనాలు కూడా ఆ వంతెన మార్గం మీదుగానే వెళ్లాలి. దీంతో స్థానిక బ్రిడ్జి కూడలి నిత్యం రాకపోకలతో రద్దీగా ఉండటమే కాక తరచూ ట్రాఫిక్ స్తంభిస్తుంది. నిత్యం రద్దీగా ఉండే బ్రిడ్జి కూడలిలో వంతెనకు ఇరువైపులా ఉన్న అప్రోచ్ రోడ్లు పూర్తిగా ఆక్రమణలకు గురయ్యాయి. దీంతో వంతెన వైపు రాకపోకలు సాగించే వాహనాలు ప్రయాణికుల కోసం రోడ్డుపైనే ఆపుతున్నందున అక్కడ తరచూ ట్రాఫిక్ స్తంభిస్తోంది. అలాగే వంతెన మీదుగా వెళ్లే వాహనాలు టీటీడీ కల్యాణ మండపం వద్ద మలుపు తిరిగి రావాల్సి ఉండటం, ఆ మలుపు వద్ద కూడా ఆక్రమణలకు గురి కావడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అలాగే బ్రిడ్జి కూడలిలో రోడ్డుపై వాహనాలు నిలుపుతుండడంతో దాని ప్రభావం వలన మండల పరిషత్ కార్యాలయం వరకు వాహనాలు నిలిచిపోతున్నాయి.

● పార్కింగ్ స్థలాలు లేక..

పట్టణంలో ఎక్కడా పార్కింగ్ స్థలాలు లేకపోవటంతో వాహనాలు రోడ్ల వెంబడి పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ట్రంకు రోడ్డుపై ట్రాఫిక్ స్తంభిస్తోంది. దీనికి తోడు వ్యాపారవర్గాలు రోడ్లు ఆక్రమించి రోడ్లమీదకు రావడమే కాక తమ వాహనాలను కూడా రోడ్డు మీదనే పార్కింగ్ చేస్తుండటం వినియోగదారులు కూడా దుకాణాల వద్ద రోడ్డుపైనే పార్కింగ్ చేస్తుండటంతో ఈ పరిస్థితి నెలకొంది.

● పట్టించుకోని అధికారులు

పట్టణంలో వాహనాలు రోడ్డుమీద నిలుపుతున్నా, ట్రాఫిక్ సమస్య జఠిల మవుతున్నా, ఆక్రమణదారులు రోడ్డు మీదకు వస్తున్నా మున్సిపల్ అధికారులు, పోలీసులు పట్టించుకోవడం లేదు. దీంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రతరం అవుతోంది. బ్రిడ్జి కూడలితోపాటు ట్రంకు రోడ్డు వెంబడి, క్రిష్టియన్‌పేట మెయిన్‌లైన్, తుమ్మలపెంట రోడ్డు, దేవీ థియేటర్ రోడ్డు, సబ్ కోర్టువీధి, రైల్వే రోడ్డు, విష్ణాలయం రోడ్డులో తరచూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పోలీస్‌లు పట్టణంలో ఆక్రమణలు, ట్రాఫిక్ సమస్యపై దృష్టి పెట్టాల్సి ఉంది.

భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలి

● లక్ష్మీనృసింహుడి సేవలో ఎమ్మెల్యే ఇంటూరి కుటుంబం


మాలకొండకు లక్ష్మీనరసింహ స్వామి దర్శనానికి కుటుంబ సమేతంగా తరలివచ్చిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

వలేటివారిపాలెం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మాలకొండ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆలయ అధికారులకు సూచించారు. మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామిని శనివారం ఎమ్మెల్యే నాగేశ్వరరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గర్భగుడిలో ప్రధాన ఉప అర్చకులు గౌరీశంకర్ అష్టోత్తర ప్రత్యేక పూజలు చేశారు. శాలువా, పూలమాలతో సత్కరించారు. గోశాలలో గోమాతకు అరటిపండు ప్రసాదం పెట్టి పూజలు చేశారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతాలైన కేశఖండనశాల, లడ్డూప్రసాదం కౌంటర్, మహా అన్నదానం, కోనేరు, మరుఉదొడ్లు, తదితర పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయంలో జరిగే అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. భక్తులకు రుచి, శుచితో కూడిన నాణ్యమైన భోజనం, ప్రసాదాలు అందించాలన్నారు. ఆలయానికి పెరుగుతున్న భక్తులకు అనుగుణంగా వసతులు పెంచాలని తెలిపారు. భక్తులకు అసౌకర్యాలు కలిగితే సహించేది లేదని తెలిపారు. దాతలను ప్రోత్సహించి ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేయాలని తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులను స్వామి అని గౌరవంగా సంబోధించాలని సూచించారు. ఆలయ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఎమెల్యే వెంట ఆయన సతీమణి సౌజన్య, ఆలయ డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్, టీడీపీ మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, ఎస్ఐ మరిది నాయుడు, న్యాయవాది ప్రగడ శ్రీనివాసులు, కామినేని అశోక్, చుండి అక్కయ్య, కాకుమాను హర్షకుమార్, శనివారపు మాల్యాద్రి, మహంకాళి మల్లికార్జునరావు, తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు


కొండాపురం : గొట్టిగుండాలలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణుడి గ్రామోత్సవం

కందుకూరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని శనివారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రజలు కుటుంబ సమేతంగా ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దబజారులోని కృష్ణాలయం, వేణుగోపాలస్వామి ఆలయాలకు భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. పట్టణంలోని పలుప్రాంతాలలో యువతీయువకులు, మహిళలు ఉట్టికొట్టే ఉత్సవాలు కోలాహలంగా నిర్వహించారు. కాళిదాసువారివీధిలో కృష్ణాష్టమి సంబరాలు నిర్వహించారు.

● **కావలి రూరల్ :** మండలంలోని చలంచర్ల, నారాయణపురం, పెద్దారం, అన్నగారిపాలెం తదితర గ్రామాల్లోని శ్రీకృష్ణ మందిరాలు, రామాలయాలు, కృష్ణ మండపాల వద్ద శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాలు, మండపాలను విద్యుత్ దీపాలతో ముస్తా బు చేశారు. చలంచర్లలోని చెన్నకేశవస్వామి ఆలయంలో ఉంచిన శ్రీకృష్ణుని ప్రతిమను గ్రామస్థులు ఊరేగిపుగా మండపానికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాధాలు పంచిపెట్టారు. మండపం వద్ద కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, చిన్నారులకు, వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమం కోలాహలంగా జరిగింది. రాత్రికి అన్నసంతర్పణ కార్యక్రమంతో పాటు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

● **అల్లూరు :** శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక వైష్ణవాలయాల్లో కృష్ణాష్టమి వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. బ్రహ్మానంద గీతాశ్రమంలో మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, శేఖర్‌రెడ్డి, పప్పు సుధాకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

● **కొండాపురం :** శ్రీకృష్ణుడి పుట్టినరోజు సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో భక్తులు ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు. గొట్టిగుండాలలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి, హిందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో కృష్ణ భగవానుని ప్రతిమకు పూజలు చేసి గ్రామోత్సవం నిర్వహించారు. సత్యవోలు పంచాయతీలోని అగ్రహారంలో ఏర్పాటు చేసిన కృష్ణుని విగ్రహానికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

● **లింగసముద్రం :** మండలంలోని పలు గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. లింగసముద్రంలోని ఒకటవ వార్డులో గోకులం సం ఘంకు చెందిన యువకులు కిలారి యశ్వంత్, మహేష్ తదితరులు శ్రీకృష్ణ భగవానుడి విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే గోపాల్‌నగర్‌లో కూడా శ్రీకృష్ణుడు సమేత రుక్మిణీ, సత్యభామల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, మట్లి వేణుగోపాల్, కల్లగుంట ప్రసాద్ తదితరులు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

● **ఉలవపాడు :** మండలంలోని పలు గ్రామా ల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కరేడులోని శ్రీకృష్ణ మందిరంలో రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి కల్యాణం కమనీయంగా నిర్వహించారు. కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న వితరణ జరిగింది. సా యంత్రం ఉత్సాహంగా యువత ఉట్టి కొట్టారు. అనంతరం ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం నిర్వహించారు. అలాగే ఉలవపాడు శ్రీకృష్ణుడి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం గ్రామబంతి నిర్వహించి సాయంత్రం యువకులు ఉట్టికోట్టారు.


బిట్రగుంట : రుక్మిణీ, సత్యభామలను పరిణయ మాడుతున్న గోపాలకృష్ణుడు

● **కలిగిరి :** మండలంలో శ్రీకృష్ణాష్టమివేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తల్లిదండ్రులు తమ చిన్నారులకు కృష్ణుని వేషం, పెద్దలతో ఆశీర్వచనాలు అందజేశారు. ఇళ్లల్లో కృష్ణుని పాదాలు వేసి వేడుకలను జరుపుకున్నారు. పలు చోట్ల ఉట్టి మహోత్సవాలు ఏర్పాటు చేశారు.

● **బిట్రగుంట :** మండలంలో కృష్ణాష్టమి వేడు కలు ఘనంగా జరిగాయి. బోగోలు యాదవపాలెంలోని వేణు గోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిగాయి. రాత్రి రుక్మిణి సత్యభామలతో గోపాలకృష్ణుని కల్యాణం నిర్వహించారు. షిరిడీ సాయిబాబా, పాతబిట్రగుంట శేషసాయి మందిరాల్లో కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి.


అల్లూరు : గీతాశ్రమంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు


కావలి రూరల్ : చలంచర్లలో స్వామివారిని మండపానికి తీసుకువస్తున్న భక్తులు


లింగసముద్రం : శ్రీకృష్ణ భగవానుడికి పూజలు చేస్తున్న యువకులు


ఉలవపాడు : రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

సర్దార్ గౌతు లచ్చన్న జీవితం స్ఫూర్తిదాయకం

● ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి


గౌతు లచ్చన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దగుమాటి, గౌడ సంఘం, టీడీపీ నేతలు

కావలి, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): సాధారణ కుటుంబంలో జన్మించి అసాధారణ వ్యక్తిత్వాన్ని చూపించి సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన సర్దార్ గౌతు లచ్చన్న జీవితం ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. టీటీడీ కల్యాణ మండపం ఎదురుగా ట్రంకు రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి గౌడు సంఘ నేతలు, టీడీపీ నేతలతో కలిసి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్దార్ వల్లభబాయి పటేల్ తర్వాత సర్దార్ బిరుదు పొందిన ఏకైక తెలుగు వాడు గౌతులచ్చన్న అన్నారు. ఆయన బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. ఆయన కలల సాకారం కోసం రాజకీయరంగంలో, ప్రజాసేవలో తాను ఎల్లప్పుడు కృషి చేస్తానని తెలిపారు. జీ.భరత్‌కుమార్, బ్రహ్మానందం, జనిగర్ల మహేంద్ర, సన్నిబోయిన నారాయణ, రమణయ్య, కృష్ణయ్య, మనోహర్ పాల్గొన్నారు.

● కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే

శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని యాదవ ఎంప్లాయీస్ అండ్ ఫెడరేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక నారాయణ కల్యాణ మండపంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషదారణలతో అలరింప చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ అసోసియేషన్‌కు సంబంధించిన నాయకులు

గౌతు లచ్చన్న జయంతి వేడుకలు

కలిగిరి, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయగిరి నియోజకవర్గ జైగౌడ ఉద్యమం అధ్యక్షుడు పంది మాల్యాద్రి ఆధ్వర్యంలో గౌతు లచ్చన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి గౌతు లచ్చన్న చేసిన కృషిని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, జైకృష్ణ గౌస్‌పీర్, జిలాని తదితరులు పాల్గొన్నారు.


కలిగిరిలో నివాళులర్పిస్తున్న మాల్యాద్రి గౌడ్, తదితరులు

ప్రభుత్వాలు మారినా తీరని భూ సమస్యలు!

● నోషనల్ ఖాతాలను పరిష్కరించరా? ● ప్రభుత్వ భూములుగా పట్టా భూములు
● అధికారుల తప్పిదాలకు యజమానుల బలి ● తహసీల్దారు కార్యాలయాల్లో కదలని ఫైళ్లు
● పరిష్కారానికి నోచని రీ సర్వేలో తప్పులు ● ఆందోళనలో రైతులు

జలదంకి, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాలు మారినా భూ సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదు. గత వైసీపీ ప్రభుత్వంలో పెనం మీదున్న భూ యజమానులు ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఏకంగా పొయ్యిలో పడిపోయారు. అదెలాగంటే గత ప్రభుత్వంలో చుక్కల భూములను తొలగించి పట్టా భూములుగా మార్పు చేస్తూ జీవో ఇవ్వడమే కాక అమ్మకం, కొనుగోళ్ల లావాదేవీలు జరిగేలా చేశారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక వాటిని నిలిపివేస్తూ కనీసం ఈక్రాప్(పంటనమోదు) చేసుకునేందుకు కూడా లేకుండా అడంగల్, వన్‌బిలు నిలుపదల చేశారు. ఇలా చేసి ఒకటిన్నర సంవత్సరం కావస్తోంది. కానీ నేటికీ వాటి పరిష్కారం చూపలేదు. ఎవరో ఎక్కడో వైసీపీ నాయకులు తప్పు చేశారని సాకు చూపి మొత్తం అందరి రికార్డులు నిలుపదల చేయడం ఏమిటని సాక్షాత్తూ అధికార కూటమి పార్టీల నాయకులే రాష్ట్రప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తున్నారు. అతేవిధంగా తహసీల్దారు కార్యాలయాల్లో అవినీతి విషయంలో కూడా ప్రజలు పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డ సామెతే. ఏ చిన్న పనికైనా వేల రూపాయలు రెవెన్యూ సిబ్బందికి ముట్టజెప్పాల్సిన పరిస్థితి వస్తోందని ప్రజలు బహిరంగంగా చెప్పుకొస్తున్నారు. ఈ విషయంలో అధికార, ప్రతిపక్షం అనే తేడా ఏమీ లేదని, ఎవరైనా సరే నగదు ముట్టజెప్పితేనే ఫైళ్లు ముందుకు కదులుతాయన్న విమర్శలు ఉన్నాయి. చిన్న అడంగల్‌లో అక్షరం తప్పుబడినా, అడంగల్, వన్‌బీలు డిజిటల్ సంతకం ఆగినా సరే నగదు ముట్టజెప్పాల్సిందేనని విమర్శిస్తున్నారు. రెవెన్యూశాఖలో అవినీతిపై గత వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించిన అధికారపక్షం నేడు అదే తీరు వారిలో ఉండడంతో నేతలు తాము నోళ్లకు ప్లాస్టర్‌లు వేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని బహిరంగంగా వాపోతున్నారు. నోషనల్‌ఖాతాలు తీసేయాలంటే తహసీల్దారుకు అర్జీ పెట్టుకోవాలి. అలా అర్జీ పెట్టుకున్న తరువాత వీఆర్వో స్థాయి నుంచి తహసీల్దారు వరకు పరిశీలించి పాత రికార్డులు జతపరిచి జాయింట్‌కలెక్టర్ కార్యాలయం తయారు చేసిన చెక్‌లిస్ట్ ప్రకారం అన్ని రికార్డులు జతపరిచి పంపాల్సి ఉంది. ఈ పనంతా చేయాలంటే వారం, పదిరోజులు పడుతుంది. కానీ నెలల తరబడి తహసీల్దారు కార్యాలయం నుండి ఫైళ్లు ఆర్డీవో కార్యాలయంకు చేరడం లేదు. బాధిత భూయజమానులు ఈ పని కోసం విపరీతంగా తహసీల్దారు కార్యాలయాలకు తిరుగుతున్నారు. కానీ వారికి ఇవేమీ పట్టనట్టు రోజుల తరబడి కాలం వెళ్లదీస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంలో కూడా వేలాది రూపాయలు భూయజమానులు రెవెన్యూ సిబ్బందికి చేతులు తడుపుతున్నా పనులు మాత్రం కావడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఈ విషయాన్ని బాధితులు అధికారపార్టీ నేతల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యం. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన రీసర్వేపై ఎన్డీఏ కూటమి నేతలు తీవ్రమైన విమర్శలు గుప్పించి ప్రజల నుంచి ఓట్లు దండుకున్నారు. కూటమి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా ఒక్కటంటే ఒక్క సమస్య పరిష్కారం చూపలేదు. గత ప్రభుత్వం రీసర్వేలో అనేక తప్పులు చేయగా ఇందుకు రీసర్వే జరిగిన గ్రామాల్లో ప్రస్తుత ప్రభుత్వం గ్రామసభలు పెట్టి అర్జీలు తీసుకుంది. ఈ అర్జీలు తీసుకుని ఏడాది అవుతున్నా వీటికి నేటికీ పరిష్కారం చూపకపోవడం గమనార్హం. ఇంతటి అలసత్వం ఏంటని రీసర్వే జరిగిన గ్రామాల భూ యజమానులు ప్రశ్నిస్తున్నారు. ఇలా ఒకటేంటి ప్రతీ పనిలోనూ రెవెన్యూశాఖ తీవ్ర విమర్శలు ప్రజల నుంచి ఎదుర్కొంటోంది. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చిపెడుతోంది. ఇప్పటికైనా అధికారపక్షం మేల్కొని రెవెన్యూలో పేరుకుపోయిన సమస్యలు, జరుగుతున్న అవినీతిపై క్షేత్రస్థాయిలో విచారణ చేసి పాలనను గాడిలో పెట్టాలని ఇటు బాధిత భూ యజమానులు, కూటమి పార్టీలకు చెందిన గ్రామస్థాయి నాయకులు కోరుతున్నారు.

హాస్టల్ విద్యార్థినులకు రెడ్‌క్రాస్ అండగా ఉంటుంది

● ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ


వసతిగృహ విద్యార్థినిలతో మాట్లాడుతున్న ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ

కావలి, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి) : కావలి ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఉన్న వసతిగృహ విద్యార్థినులకు రెడ్‌క్రాస్ అండగా ఉంటుందని ఆర్డీవో, రెడ్‌క్రాస్ చైర్మన్ ఎం. సన్నీ వంశీ కృష్ణ తెలిపారు. శనివారం వసతి గృహ ప్రాంగణంలో ఏర్పాటు చేసినన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ వసతి గృహాన్ని రెడ్‌క్రాస్ దత్తత తీసుకుని విద్యార్థినులకు కనీస అవసరాలు కల్పించటం ప్రారంభించామన్నారు. కనమర్లపూడి కోటేశ్వరరావు సహకారంతో అన్ని సబ్జెక్ట్‌లకు ట్యూషన్ సౌకర్యం, తరచూ నిపుణులచే వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థినులు వసతిగృహం నుంచి బయటకు వెళ్లే సమయానికి ఆంగ్లభాషలో నిష్ణాతులుగా మలుస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం ఇలింద్ర మాధవరావు తన సతీమణి జయలక్ష్మి జ్ఞాపకార్థం 100 చాపలు, బొరెడ్డి రజనీ 10 ఎమరెజన్సీ ట్యూబ్ లైట్లు వసతిగృహంకు బహూకరించగా వారిని ఆర్డీవో సత్కరించారు. ఈ వైద్యశిబిరంలో 250 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాధిక, మాధురి, నళినీ పద్మ, టీ.పద్మ, టీ.రమ్య, రెడ్‌క్రాస్ హాస్టల్ సబ్‌కమిటీ కన్వీనర్ స్వర్ణలత, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ తిరుపతయ్య, రెడ్‌క్రాస్ వైస్‌చైర్మన్ కే.హరినారపరెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదన రావు, వసతి గృహ సంక్షేమాధికారులు, ట్యూటర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాల ఘర్షణపై కేసు నమోదు

లింగసముద్రం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): అంగట్లో తీసుకున్న సరుకులకు సంబంధించిన బాకీ చెల్లించాలని అడిగినందకు ఇరువర్గాల మధ్య జరిగి ఘర్షణపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం.నారాయణ తెలిపారు. ఆయన కథనం మేరకు.. మొగిలిచెర్ల బస్టాండ్ సెంటర్‌లో గోపిశెట్టి వెంకటరత్నం చిల్లర అంగడి నిర్వహిస్తున్నాడు. ఈనెల 14వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో గ్రామానికి చెందిన మన్నం శ్రీకాంత్ మద్యం తాగి దుకాణం వద్దకు వచ్చి సిగరెట్ ఇవ్వాలని కోరాడు. అయితే అప్పటికే ఆయన బాకీపడిన రూ.1000 ఇవ్వకుండా మళ్లీ అప్పుగా సిగరెట్ ఇవ్వడం కుదరదని వెంకటరత్నం చెప్పారు. దీంతో శ్రీకాంత్ నేను ఇవ్వాల్సింది రూ.500లేనని, దొంగ లెక్కలు రాస్తున్నావని వాగ్వివాదానికి దిగాడు. దీంతో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. అయితే అక్కడున్న కొందరు ఇద్దరికి సర్దిచెప్పి పంపించారు. ఈ క్రమంలో ఈనెల 15వ తేదీ ఉదయం వెంకటరత్నం, ఆయన బంధువు గోపిశెట్టి రామలింగయ్య మరికొందరు బంధువులు శ్రీకాంత్ వద్దకు వచ్చి రాత్రి ఎందుకు గొడవకు దిగావని నిలదీశారు. దీంతో వెంకటరత్నం బంధువులకు, శ్రీకాంత్‌కు ఆయన భార్య సంధ్యకు తీవ్ర వాగ్వివాదం జరిగి ఘర్షణ పడి కొట్టుకున్నారు. ఈ క్రమంలో శ్రీకాంత్, సంధ్యలు తమను కొట్టారని రామలింగయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే సంధ్య కందుకూరు ఏరియా వైద్యశాలలో చికిత్స కోసం చేరి తనను, తన భర్త శ్రీకాంత్‌ను వెంకటరత్నం, రామలింగయ్య మరో ముగ్గురు కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయని, అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అక్కడి నుంచి వచ్చిన ఫిర్యాదుతో పాటు రామలింగయ్య ఇచ్చిన ఫిర్యాదుపై శనివారం కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ చెప్పారు.

బద్దిపూడిలో వైద్యశిబిరం

ఉలవపాడు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి) : బద్దిపూడిలో ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు సుధీర్‌కుమార్, సయ్యద్ ముస్తాక్ తెలిపారు. టీడీపీ నాయకుడు కూనం బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో కంటి వైద్య నిపుణులు జాషువ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. 30 మందికి ఆపరేషన్, 28 మందికి అద్దాలు అవసరమని గుర్తించారు.

'కిల్కారి' సేవల్లో 9వ స్థానం

నెల్లూరు (వైద్యం) ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): గతంలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన కిల్కారి యాప్ మొబైల్ వైద్యసేవల్లో ప్రస్తుతం జిల్లా 9వ స్థానంలోకి దిగజారింది. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అందుబాటులోకి తీసుకువచ్చిన కిల్కారి మొబైల్ యాప్ ద్వారా గర్భిణులు, ఇతర వ్యాధులు, వ్యాధి నిరోధక టీకాలు అమలు వివరాలను ఈ యాప్‌లో ఆశా వలంటీర్లు నమోదు చేస్తారు. తద్వారా వైద్య సేవలు మరింత విస్తృత పరిచే అవకాశం ఉంది. 2016 ఆగస్టు 15న కిల్కారి యాప్ మొబైల్ సేవలు అందుబాటులోకి రాగా, ప్రస్తుతం గుంటూరు మొదటి స్థానంలోనూ కర్నూలు రెండో స్థానంలోనూ ఉంది. అయితే జిల్లా 9వ స్థానానికి చేరుకోవడం అధికారులు వైఖరిని తేటతెల్లం చేసింది. తాజాగా ప్రభుత్వ వెల్లడించిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ప్రస్తుతం కిల్కారి మొబైల్ అకాడమీ సేవలపై మరిన్ని వైద్యసేవలపై ఆశా నోడల్ అధికారులకు శిక్షణ ఇచ్చారు.



● యాప్ సేవలు ఇలా..

మహిళలు మూడోనెల గర్భం దాల్చినప్పటి నుంచి ఎలాంటి వైద్య చికిత్సలు చేయించుకోవాలి... ఎప్పుడప్పుడు ఆసుపత్రులకు వెళ్లాలి... అలాగే నవజాతా శిశువులకు వ్యాధినిరోధక టీకాలు ఎప్పుడు వేయించాలి..? తదతర హెచ్చరికలు వాయిస్ మెసేజ్ ద్వారా తెలియ చేసే యాపే కిల్కారీ యాప్. ఈ యాప్‌ను కేంద్రం అందుబాటులోకి తెచ్చింది. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఈ యాప్ బాధ్యతను ఆశా కార్యకర్తలకు అప్పగించారు. ఇప్పటికే ఆశాలకు వైద్యాధికారులు శిక్షణ కూడా ఇచ్చారు. వీరు నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న గర్భిణులను గుర్తించి, ఈ కిల్కారి యాప్‌ను వారి సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయించాల్సి ఉంది. గర్భిణులకు, చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా దీన్ని రూపొందించారు. జిల్లా వ్యాప్తంగా 52 పీహెచ్‌సీలు, 10 సీహెచ్‌సీలు, నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఆత్మకూరు జిల్లా ఆసుపత్రితో పాటు కావలి, కందుకూరు ఏరియా ఆసుపత్రులు ఉన్నాయి. ప్రతి ఏటా జిల్లా వ్యాప్తంగా 45 వేల ప్రసవాలు జరుగుతున్నాయి. ఈ నేపధ్యంలో గర్భిణులకు అవసరమైన వైద్య సేవలు ఎప్పటికప్పుడు ఈ యాప్‌ద్వారా తెలియ చేస్తారు.



గర్భిణీల వివరాలు నమోదు చేస్తున్న ఆశా వర్కర్లు

- మొబైల్ యాప్ వల్ల ఎన్నో ఉపయోగాలు
- ఆశాలతో గర్భిణుల సమాచారం నమోదు
- ఇతర వైద్య సేవలపై వాయిస్ మెసేజ్
- అమలుపై అధికారుల నిర్లక్ష్యం
- తాజాగా ప్రభుత్వం వివరాల వెల్లడి

క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉండేలా చర్యలు



ఈ పథకం అమలుపై క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యవేక్షణ చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ కిల్కారీ యాప్ వల్ల ఎంతో ఉపయోగం ఉంది. గర్భిణులు, చిన్నారులు ఎలాంటి వైద్య సేవలు పొందాలి...ఎప్పుడప్పుడు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలి... వంటి విషయాలను ఈ యాప్ వాయిస్ మెసేజ్ ద్వారా తెలియచేస్తుంది. తద్వారా గర్భిణులు, చిన్నారులు వెంటనే వైద్య సేవలు పొందే అవకాశం ఉంది. ఆశా కార్యకర్తలు గర్భిణులను గుర్తించి వారి సెల్‌ఫోన్‌లో కిల్కారి యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి సకాలంలో వైద్య చికిత్సలు పొందేలా కృషి చేస్తున్నాం.

- డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత

● సందేశాలు ఇలా..

గర్భం, జననం, చిన్నారుల సంరక్షణ గురించి సమయనికి తగిన విధంగా 72 ఆడియా సందేశాలు వినిపించనున్నాయి. ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే 012445880 నుంచి కాల్ వచ్చినప్పుడు ఏదైనా పనిలో ఉండి పూర్తిగా వైద్య చికిత్సల సందేశం వినలేకపోతే... 14423కి కాల్ చేసి మిగిలిన సమాచారం తెలుసుకోవచ్చు. తద్వారా ఆయా వైద్య సేవలు పొందవచ్చు. ఈ పద్ధతి ద్వారా గర్భిణుల, శిశువు ఆరోగ్యంపై అవగాహన పొందవచ్చు. నేను డాక్టర్‌ను.. అన్నయ్య, వదినమ్మా, చెల్లెమ్మ ఎలా ఉన్నారు.. మీ ఆరోగ్యం ఎలా ఉంది... పాపాయి ఎలా ఉంది.. అంటూ సందేశం మొదలు పెట్టి ఆరోగ్య సేవల గురించి ఎప్పుడప్పుడు వైద్య చికిత్సలు చేయించుకోవాలి వంటి విషయాలను తెలియ చేస్తుంది.



గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన జేసీ కార్తీక్

గౌతు లచ్చన్న జీవితం నేటితరానికి ఆచరణీయం

● జేసీ కార్తీక్

నెల్లూరు(హరనాథపురం), ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న జీవితం నేటి తరానికి ఆచరణీయమని జేసీ కే. కార్తీక్ అన్నారు. కలెక్టరేట్‌లోని తిక్కనభవన్‌లో శనివారం గౌతు లచ్చన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం లచ్చన్న ఎంతగానే పోరాడన్నారు. హరిజనుల కోసం రాత్రి పాఠశాలలు ప్రారంభించి, బలహీన వర్గాలవారి కోసం చురుకుగా పనిచేశారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవి, జిల్లా బీసీ సంక్షేమశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ, టూరిజం అధికారి ఉషశ్రీ, మత్స్యశాఖ జేడీ శాంతి, బీసీ నాయకులు జనార్దన్‌గౌడ్, ఉప్పు భాస్కర్, పద్మజాయాదవ్, శ్రీనివాసులు, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ఈవోకు చెక్కు అందజేస్తున్న విజయకిషోర్‌రెడ్డి దంపతులు



పెంచలోరి నిత్యాన్నదాన పథకానికి రూ. లక్షా 50వేల విరాళం

రాపూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): పెంచలకోన క్షేత్రంలోని నిత్యా న్నదాన పథకానికి కడప వాస్తవ్యులు డాక్టర్ విజయ్‌కిషోర్‌రెడ్డి దంప తులు రూ.1,50,000 చెక్ రూపంలో ఈవో పోరెడ్డి శ్రీనివాసులురెడ్డికి శనివారం అందజేశారు. అనంతరం దాతలకు మూడు ఆలయాల్లో ప్రత్యేక దర్శనం చేయించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఘనంగా ఏపీజీఈఏ గుర్తింపు దినోత్సవం

నెల్లూరు(హరనాథపురం), ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి) : ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుర్తింపు దినోత్సవాన్ని నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తమ సంఘానికి గుర్తింపు వచ్చి ఆరేళ్ల పూర్తయ్యాయని తెలిపారు. ఆనాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, కాంట్రాక్టు, ఆవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తమ సంఘం ఎంతగానో పాటు పడుతోం దని చెప్పారు. ప్రస్తుతం 'టీ తాగుతూ మాట్లాడుకుందాం'.. కార్య క్రమం ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు తెలుసుకుని రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మహిళా విభాగం చైర్‌పర్సన్ సుజాతాబాయి, కార్యదర్శి రాంప్రసాద్, కోశాదికారి రాఘవ విశ్వనాథం, ఏనుగ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

స్త్రీశక్తి.. సంబరం

ఆర్టీసీలో ఉచిత ప్రయాణంపై అతివల ఆనందం

గతంలో ఏ ప్రభుత్వమూ ప్రవేశపెట్టని ఓ కొత్త పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం ప్రారంభించడంతో జిల్లాలో ఎక్కడ చూసి నా 'స్త్రీశక్తి' పథకం గురించే చర్చ నడిచింది. ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్న మహిళలు ఓ కొత్త లోకంలో ఉన్నట్లు భావిస్తున్నారు. బస్సుల్లో ప్రయాణిస్తున్న సేపూ కుటుంబసభ్యులకు, స్నేహితులకు, బంధువులకు ఫోన్లు చేసి 'నేను ఉచితంగా బస్సులో ప్రయాణిస్తున్నా' చెప్పుకుని మురిసి పోతున్నారు. 'జీరో ఫేర్' టికెట్లతో సెల్ఫీలు తీసుకుని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసుకున్నారు. స్త్రీశక్తి ప్రారంభమైన శని, ఆదివారాలు సెలవులు కావడంతో బస్సుల్లో పెద్దగా ప్రజలు ప్రయాణించకపోయినా ఈ సీజన్‌లో ఆర్టీసీకి 11 శాతం ఓఆర్ పెరిగిందని అధికారులు తెలిపారు.

- నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట, ఆంధ్రజ్యోతి)

ఆనందంగా ఉంది



రాష్ట్ర ప్రభుత్వం బస్సుల్లో ఉచిత ప్రయాణ వసతి కల్పించడం ఆనందంగా ఉంది. అరకొర వేతనాలతో ఇతర ప్రాంతాల్లో పనిచేసే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, ఇతరత్రా పనులుచేసే మహిళలకు చార్జీలకే వచ్చిన డబ్బు సరిపోతోంది. ఉచిత ప్రయాణంతో అలాంటి వారికి ఆర్థికభారం తప్పింది. ముఖ్యమంత్రి చంద్రబాబుకు రుణపడి ఉంటారు.

- అల్లూరి జ్యోతి, ఉదయగిరి

మాలాంటి వారికి వరం



ఉచిత బస్సు ప్రయాణం మాలాంటి పేద మహిళలకు వరం. వారానికి రెండు, మూడు సార్లు నిత్యావసర వస్తువుల కొనుగోలు, ఇతరత్రా పనుల కోసం ఉదయగిరికి రావాల్సి ఉంటుంది. చార్జీలు ఎక్కువగా ఉండటంతో ఇబ్బంది పడేవాళ్లం. ఇప్పుడు అలాంటిదేమీ ఉండదు. సంతోసంగా వచ్చి వెళతాం.

- షేక్ రహమతున్నీసా, వెంకటంపేట, దుత్తలూరు

ఇక పాసుల కష్టాలుండవ్!



పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థినులు నెల పాసుల కోసం ఆర్టీసీ బస్టాండ్ల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా పోయింది. ఉచిత బస్ ప్రయాణం పేద, మధ్య తరగతి మహిళలకు, చదువుకునే విద్యార్థినులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబుకు మహిళలు రుణపడి ఉంటారు.

- అనుపు మమత, చోడవరం, జలదంకి మండలం

ఎంతో ప్రయోజనం



మాది బుచ్చిరెడ్డిపాళెం. ప్రతిరోజు ఉదయం నెల్లూరు వెళ్లి మల్లెపూలు (విడిపూలు) కొనుగోలు చేసి తెచ్చుకుని కట్టి, మధ్యాహ్నం నుంచి సంగం వెళ్లి ఇంటింటికి తిరిగి విక్రయిస్తా. ప్రతి రోజు రానుపోను చార్జీలకే రూ.150 ఖర్చు అయ్యేది. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో నాకు అదంతా మిగిలుతుంది. ఈ డబ్బులు ఇంటి కూరగాయల ఖర్చుకు సరిపోతుంది. మాలాంటి పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరం.

- కామాక్షి, పూల వ్యాపారి, సంగం

పుణ్యక్షేత్రాలకు వెళతా



మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. వయసు పెరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరు కుటుంబ బాధ్యతలు తగ్గించుకుని దైవదర్శనానికి వెళ్లడం సర్వసాధారణం. అలా గ్రూపులుగా వెళ్లే మహిళలకు ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్ ప్రయాణం ఒక వరం లాంటిది. ప్రతి శనివారం కావలి నుంచి లింగసముద్రం, మొగిలిచర్ల ఆలయాలకు వెళ్తుంటాము. ఉచిత బస్ పథకం మహిళల్లో ఉత్సాహాన్ని నింపుతుంది.

- దాచేపల్లి రత్నమ్మ, వైకుంఠపురం, కావలి

అవసరమైతేనే ప్రయాణించాలి



సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం ఆనందంగా ఉంది. పనిమీద నెల్లూరుకు వచ్చా. మళ్లీ తిరిగి వెళుతున్నా. ఉచితమని అవసరం లేకుండా ప్రయాణం చేయకూడదు. అవసరమైతేనే ప్రయాణం చేయాలి.

- తులసమ్మ, ముసునూరువారి పాళెం

చాలా ఆనందంగా ఉంది



మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందించడం చాలా ఆనందంగా ఉంది. ప్రధానంగా పల్లె ప్రాంతాల్లో మహిళలు ఎంతో లబ్ధి పొందుతారు. మా బంధువుల్లో ఎంతో మంది పల్లెల నుంచి నగరానికి వచ్చి కూరగాయలు, సామాన్ల కోసం వచ్చి వెళుతుంటారు. వీరందరికీ ఎంతో ఉపశమనంగా ఉంటుంది. నేను కూడా ప్రతి వారం మా అమ్మవాళ్ల ఇంటికి ఉదయం వెళ్లి సాయంత్రం వచ్చేస్తాను.

- మల్లేశ్వరి, నెల్లూరు

గౌరవం పెరిగింది!



ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన గౌరవంగా భావిస్తున్నా. ఈరోజు మా బంధువుల శుభ కార్యక్రమానికి సంగం నుంచి పొదలకూరు వెళ్లి అక్కడి నుంచి కలువాయి వెళ్లి తిరిగి వచ్చా. రానుపోను సుమారు రూ.160 మిగిలింది.

- ఆదిమూలకు విజయలక్ష్మి, గృహిణి

చార్జీ లేకుండా మా ఊరెళతా!



మా అమ్మవాళ్ల ఊరు చీరాల. ఊరు వెళ్లాలని ఇంట్లో కోరితే అక్కడికి వెళ్లాలంటే చార్జీలు ఎంత అవుతాయో తెలుసా అని ప్రశ్నిస్తారు. ఇకపై నేను రెండు బస్సులు మారైనా చార్జీ లేకుండా మా ఊరికి ఉచితంగా వెళతాను. ఉచిత ప్రయాణం వల్ల ఎంతో మంది మహిళలు లబ్ధి పొందుతారు.

- ఎస్కే షమీరా, నెల్లూరు

చార్జీలేని ప్రయాణం భలే ఉంది!



ఆర్టీసీలో చార్జీలేని ప్రయాణం ఎంతో సంతోషంగా వుంది. యలమంచిపాడు నుంచి బుచ్చికి ఆటోలో వచ్చాను. బుచ్చినుంచి నెల్లూరుకు ఆర్టీసీ బస్సులో వెళ్తున్నాను. ఆధార్ కార్డువుంటే చాలు బుచ్చినుంచి నెల్లూరుకు రానుపోను రూ.60 మిగులుతోంది. దీంతో ఇద్దరు పిల్లలు, భార్య, భర్త ఉన్న కుటుంబాలకు ఖర్చు కలిసిసొస్తుంది.

- శ్రావణి, యలమంచిపాడు, దగదర్తి మండలం

ఎంతో మంచిపని చేశారు



ముఖ్యంత్రి చంద్రబాబు ఆడోళ్లకు ఎంతో మంచిపని చేశారు. ఆర్టీసీ బస్సుల్లో డబ్బులు లేకుండా ఉచితంగా తీసుకెళతారంటే నమ్మలేక పోతున్నాను. ఇంతకముందు దూరంగా ఉండే బంధువుల ఇళ్లలో జరిగే పెళ్లిళ్లకు, ఇతర కార్యాలకు పోవాలన్నా చార్జీలకే చాలా డబ్బులు ఖర్చు అయ్యేవి. అయితే ఇప్పుడు ఉచితంగా వెళ్లొచ్చు. ఈ చార్జీల డబ్బులు ఇంట్లో ఇతర అవసరాల కోసం వాడుకోవచ్చు.

- ఉన్నం నాగమణి, లింగసముద్రం

చాలా ఆనందంగా ఉంది



నెల్లూరుకి పనిమీద వచ్చా ను. బస్సులో ఉచితంగా ఎక్కించుకున్నారు. సీఎం చంద్రబాబు ప్రకటించినట్లు ఉచిత బస్సు ప్రయాణం తమకు ఆర్థికభారం లేకుండా చేసింది. నెల్లూరుకు చార్జీ పెట్టుకుని రావాలంటే కొంత కష్టంగా ఉండేది. ఉచిత ప్రయాణం వల్ల కొంత ఖర్చు తగ్గింది. అవసరమైనప్పుడు నెల్లూరుకి వచ్చే అవకాశం కూడా ఉంది.

- శ్రీదేవి, నేలటూరు

చలో కరేడుకు అనుమతి లేదు

- 30 పోలీసు యాక్టు అమలులో ఉంది
- బయటి వ్యక్తులను గ్రామంలోకి రానివ్వం
- కందుకూరు డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం

కందుకూరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): కందుకూరు నియోజకవర్గంలోని ఉలవపాడు మండలం కరేడులో ఇండోసోల్ సోలార్ కంపెనీ కోసం జరుగుతున్న భూసేకరణను వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ కమిటీ ఈనెల 18న తలపెట్టిన చలో కరేడు కార్యక్రమానికి ఎలాంటి అనుమతులు లేవని కందుకూరు డీఎస్పీ సీహెచ్‌వీ బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక పోలీసు సబ్‌డివిజన్ కార్యాలయంలో ఆయన సీఐ అన్వర్‌బాషా, ఉలవపాడు ఎస్ఐ అంకమ్మతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కరేడుకు 30 పోలీసు యాక్టు అమలులో ఉండటమే గాక రెవెన్యూ అధికారులు 144 సెక్షన్ కూడా అమలు చేస్తున్నారని, దీంతో బయటి వ్యక్తులను కరేడుకు అనుమతించేది లేదన్నారు. చలో కరేడు కార్యక్రమం గురించి మీడియాలో చూస్తున్నామని, అయితే రైతు సంఘాల నేతలెవరూ పోలీసుల అనుమతి తీసుకోవటం కానీ కనీసం సమాచారం ఇవ్వటం కానీ చేయలేదని తెలిపారు. కరేడులో బయటి వ్యక్తులు వచ్చి అపోహలు సృష్టిస్తున్న పరిస్థితుల్లో ఎలాంటి ఆందోళనలకు అనుమతి ఇవ్వబోమన్నారు. కరేడుకు బయటి వ్యక్తులు వచ్చి అనవసరంగా మాలో భయాందోళనలు రేకెత్తిస్తున్నారని, అటువంటి వారు రాకుండా చర్యలు తీసుకోవాలని కరేడు గ్రామస్థులు కూడా కొందరు ఉలవపాడు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. భూసేకరణకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల్లో పాల్గొన్నవారు, జాతీయ రహదారిని దిగ్బంధనం చేసిన వారిపై ఇప్పటికే క్రిమినల్ కేసులు నమోదు చేయడమే గాక స్వచ్ఛందంగా భూములు ఇవ్వడానికి ముందుకొచ్చిన వారిపై భూములు ఇవ్వటం ఇష్టం లేనివారు దాడి చేసిన ఘటనపై కూడా కేసు నమోదు చేసి ఉన్నామని తెలిపారు. ఈ పరిస్థితుల్లో 18న కరేడుకు సంబంధం లేని వ్యక్తులు ఎవరైనా గ్రామంలోకి వచ్చి అక్కడి రైతులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా ఇతరత్రా చర్యలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, పక్కన సీఐ అన్వర్‌బాషా, ఉలవపాడు ఎస్ఐ అంకమ్మ



దృష్టి దోషానికి చీరలతో రక్ష...

మనుబోలు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): అక్కడ తోటలు సాగుచేసేది అంతా నిరుపేదలే. ప్రభుత్వం ఇచ్చిన అరకొర భూమిలో వంగతోటలు పండిస్తుం టారు. తోటలకు దృష్టి దోషం (దిష్టి) తగలకుండా, రాత్రి వేళలో పందులు ధ్వంసం చేయకుండా ఇదిగో.. ఇలా పాత చీరలతో కంచెలు ఏర్పాటు చేసి పంటలను రక్షించుకుంటున్నారు. మండలంలోని ముద్ద మూడి గ్రామంలో పలు కుటుంబాలు వంగ తోటలు సాగు చేస్తూ తోట లకు రక్షణగా చీర లనే కంచెలుగా ఏర్పాటు చేసుకున్నారు.